# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాల దైవ సంబంధ సంఘటనలు

ముద్రణ
నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్
జిల్లా: గుర్దాస్‌పూర్-పంజాబ్

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాల దైవ సంబంధ సంఘటనలు

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్
జిల్లా: గుర్దాస్‌పూర్–పంజాబ్

حضرت مسیح موعود علیہ السلام اور خلفائے کرام کے تعلق باللہ کے واقعات

# Hazrat Maseeh Moud Alaihissalam aur Khulafa-e-Karam ke Talluq Billah ke Waqiat


Urdu By
Mansoor Ahmad Masroor
Muhammad Abdul Rashid Zia


# Hazrat Maseeh Moud Alaihissalam, Gouravaniya Khaleefala diva Sambhandita Sanghatanalu

(Telugu)


Telugu Translation By
Hafiz Syed Rasool Niyaz



First Edition : 2020
Copies : 500

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

ఇతర వివరములకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-103-2131

# విషయ సూచిక


| క్ర.సం | విషయములు | పుట |
|---|---|---|
| 1. | తొలి పలుకులు | VII |
| 2. | దైవ సంబంధము (ఉర్దు పద్యము) | XI |
| 3. | పరిచయము | 01 |
| 4. | హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం | 5 |
| 5. | నమాజ్ పట్ల ప్రేమ | 7 |
| 6. | ఈ బాలుడు ప్రవక్త కాగలడు | 10 |
| 7. | నాకు ఉద్యోగము లభించినది | 11 |
| 8. | ఉక్కపోత ఎక్కువున్నదని వారన్నప్పుడు వర్షము కురిసేది | 12 |
| 9. | ఎవరైనా మమ్ములను అగ్నిలో వేసి చూడవచ్చును | 12 |
| 10. | అగ్ని వారిని దహనం చేయలేకపోయెను | 14 |
| 11. | తమ సత్యముపై సంపూర్ణ నమ్మకము | 15 |
| 12. | దైవ సంబంధము, దైవ రక్షణను తెలుపు విశ్వాసభరిత సంఘటన | 16 |
| 13. | అందరిని ఆశ్చర్యానికి గురి చేసిన సంఘటన | 17 |
| 14. | మా కర్తవ్యము అన్యారాధనను అంతమొందించుటయే | 18 |
| 15. | ఒకట్రెండు రాత్రులు దుఆ చేయవలసి వుండెను | 19 |
| 16. | దోపిడీదారులు పారిపోయిరి | 19 |
| 17. | హ్రజత్ మౌలానా హకీమ్ నూరుద్దీన్ భేర్వీ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు తఆలా అన్హు | 21 |

| క్ర.సం | విషయములు | పుట |
|---|---|---|
| 18. | దైవ స్వప్నము వలన కాశ్మీర్ పర్యటన | 24 |
| 19. | భయముతో నా రంగు మారిపోయెను | 24 |
| 20. | రెండు సజ్దాహ్‌ల మధ్యన ముఖత్తిఆత్ విశాల జ్ఞానము నొసంగబడెను | 25 |
| 21. | అల్లాహ్ తఆలా మీకు మరో కుమారుణ్ణి ప్రసాదించును | 26 |
| 22. | అల్లాహ్ తఆలా మెరుగైన ప్రతిఫలమిచ్చును | 27 |
| 23. | డిప్లోమా మీద నమ్మకము లేదు | 28 |
| 24. | దైవ పిలుపు | 28 |
| 25. | వర్షము ఆగుటకు దుఆ | 29 |
| 26. | దైవ సహాయపు రెండు విచిత్ర సంఘటనలు | 30 |
| 27. | రైలు బండి కిరాయ లభ్యత విచిత్ర మహిమ | 32 |
| 28. | మేమెన్నడు కష్టములకు తలొగ్గము | 34 |
| 29. | ఋణ చెల్లింపుల సంఘటన | 36 |
| 30. | వారితో అల్లాహ్ తఆలా వాగ్దానము | 38 |
| 31. | యజమాని ఆదేశమును పాటించుటకు ఎలాంటి సన్నాహాలు చేసుకోకుండానే ఢిల్లీకి బయలు దేరుట | 40 |
| 32. | ఖర్జూరము చూపిన అద్భుత మహిమ | 41 |
| 33. | హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హు | 43 |
| 34. | అప్పుడు నా వయసు 11 సంవత్సరములు | 44 |
| 35. | వారు నేల (ఫర్ష్) పై సజ్దాహ్‌లో యుండిరి | 46 |
| 36. | సజ్దాహ్‌లో చాలా రోధించుచుండిరి | 47 |
| 37. | వినయ, విధేయతల విచిత్ర పరిస్థితి | 47 |
| 38. | దైవ స్వప్నములు, దైవ వాణీలు | 49 |
| 39. | అల్లాహ్ తఆలా సహకారాల ఆసక్తికర సంఘటన | 52 |

| క్ర.సం | విషయములు | పుట |
|---|---|---|
| 40. | ఖ్వాజా ఖిజర్ మాకు విందు ఏర్పాటు చేయండి | 53 |
| 41. | అక్కడున్న దేవుడే ఇక్కడున్నాడు | 54 |
| 42. | ఓ దేవుడా! నాకు ఒక్క రూపాయి ప్రసాదించు | 55 |
| 43. | నేను చనిపోయేవాడినే | 56 |
| 44. | అల్లాహ్ తఆలా త్వరలోనే వారిని కరుణించును | 57 |
| 45. | హజ్రత్ హాఫిజ్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా | 59 |
| 46. | మేము తమరిని అపద్బాంధవునిగా స్వీకరింతుము | 60 |
| 47. | ప్రాపంచిక వ్యవహారాలలో నాకు ఆసక్తి లేదు | 62 |
| 48. | ఖలీఫా ఎవరవుతారో నాకు తెలుసు | 63 |
| 49. | జమాఅత్ సేవను అన్నిటికంటే గొప్పగా భావిస్తాను | 64 |
| 50. | షేర్వానీ తిరిగినట్లయింది | 66 |
| 51. | కారాగారములో ఒక మహిమ | 67 |
| 52. | ఇక్కడి నుండి వెళ్లిపో | 68 |
| 53. | అల్లాహ్ నా అనుమానమును తొలగించవలసి వుండెను | 69 |
| 54. | అల్లాహ్ పట్ల అభిమానము | 69 |
| 55. | దుఆ ఆమోద చమత్కారము | 71 |
| 56. | అల్లాహ్ తఆలాకు ఏదీ అసాధ్యము కాదు | 72 |
| 57. | స్వస్థత కలుగదని ఎవరంటున్నారు? | 73 |
| 58. | తప్పక మగ సంతానము కలుగును | 74 |
| 59. | హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా | 75 |
| 60. | ఎవరి దుఆ ఆమోదించబడునో అతనికి రెండు గేలన్ల పెట్రోలు, ఒక కారు బహుకరించబడును | 77 |
| 61. | దైవాన్వేషణ – దైవ సంబంధము | 78 |

| క్ర.సం | విషయములు | పుట |
|---|---|---|
| 62. | దైవ వాణి - దైవ సంబంధము | 80 |
| 63. | దుఆ ఆమోదము - దైవ సంబంధము | 80 |
| 64. | క్రమం తప్పకుండా నమాజ్ సలుపుట - దైవ సంబంధము | 83 |
| 65. | మహిమాన్వితంగా కంటి చూపు తిరిగి వచ్చింది | 85 |
| 66. | ఈ కాలపు ఫిర్ఔన్ జియావుల్ హఖ్ - హుజూర్ క్షేమంగా లండన్ చేరుకొనుట | 87 |
| 67. | ఈ కాలపు ఫిర్ఔన్ జియావుల్ హఖ్ దుర్మరణం - హుజూర్ దైవ సంబంధము | 91 |
| 68. | ధర్మ ఖైదీల విడుదలకు ప్రత్యేక దుఆ | 92 |
| 69. | దుఆ ఆమోద గొప్ప విశ్వాసపూరిత సంఘటన | 93 |
| 70. | హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ విశ్వాసభరిత సంఘటనలు | 95 |
| 71. | దుఆ ఆమోదపు విస్మరించలేని, సజీవ సంఘటన | 98 |
| 72. | వర్షము ఆగిన అద్భుత సంఘటన | 101 |
| 73. | ఇదెలా జరిగింది? ఎవరికి అంతు పట్ట లేదు | 103 |
| 74. | కుమారుడు జన్మించినచో అహ్మదియ్యత్‌లో చేరుతాను | 104 |
| 75. | ఘూనా దేశములో ఇంధనము వెలువడును | 105 |
| 76. | అల్లాహ్ తఆలాపై హుజూర్‌కున్న నమ్మకము | 106 |
| 77. | మహిమను మొదటి సారి ప్రత్యక్షంగా చూశాము | 107 |

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

# తొలి పలుకులు

అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుట, అతని ఆదేశములకనుగుణంగా మానవుడు తమ జీవితమును గడుపుతు దైవ జ్ఞానము పొందుటయే ప్రార్థనల ప్రాథమిక ఉద్దేశమని ఇస్లాం సూచించును. కావున తన జన్మ ఉద్ధేశమును అర్థము చేసుకొని, అల్లాహ్ తఆలాతో నిజమైన సంబంధము ఏర్పరచు కొనుటకు ఒక విశ్వాసి తప్పక కృషి చేయవలెను. అల్లాహ్ తఆలాతో నిజమైన సంబంధము ఏర్పరచుకొనుటయే మానవ జన్మ ముఖ్యోద్ధేశము. ప్రజలకు అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పాటు చెయ్యడం కొరకే ప్రపంచము లో సందేశహరులు అవతరిస్తారు. అల్లాహ్ తఆలా ఉనికి అతి సూక్ష్మమైనది. మానవుడు తన తెలివి తేటలతో అతని వరకు చేరుకోలేడు. ఈ విషయమును పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు బోధించెను.

لَا تُدۡرِکُہُ الۡاَبۡصَارُ ۫ وَہُوَ یُدۡرِکُ الۡاَبۡصَارَ ۚ وَہُوَ اللَّطِیۡفُ الۡخَبِیۡرُ

(అల్ అన్ఆమ్-6:104) అనగా కన్నులు అతనిని పొందలేవు. కాని అతడు స్వయముగా కనుల వరకు వచ్చును. అతడు సూక్ష్మదృష్టిగల వాడు. జాగరూకుడు. ఈ సూక్తిలో దైవ జ్ఞాన విషయము ఎంతో చక్కగా, సంక్షిప్తంగా ప్రస్తావించబడెను.

దైవ జ్ఞానము, అల్లాహ్ తఆలాతో సంబంధమునకు మొదటి

మార్గదర్శకము "నేనున్నానని" అల్లాహ్ తఆలా ప్రకటించుటయే. ఈ ప్రపంచ పుట్టుకకు కారకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అల్లాహ్ తఆలా ఇట్లనెను.

وَوَجَدَكَ ضَآلًّا فَهَدٰى

(జుహా-93:8)

అనగా ఓ ఆమోదిత ప్రవక్తా! నీవు మమ్ములను అన్వేషిస్తు ప్రపంచము నంతటిని విస్మరించినట్లు నిన్ను మేము గమనించి, మేము స్వయముగా ముందుకు వచ్చి నీకు సత్పథము చూపించితిమి.

కనపడని దానిని తెలుపు, ప్రకృతి పరిశీలన, పరిశోధన, అల్లాహ్ తఆలా ప్రత్యేక గుణములు, వైభవ కర్మల ప్రత్యక్షము, రోదసీపై ఆరాధ్య దైవ సంపూర్ణ పట్టు మొదలగు విషయములు అల్లాహ్ తఆలా జ్ఞానము పొందుటకు ఉపయోగపడును. అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పాటు చేసుకోవాడానికి ఉత్తమ, గొప్ప మార్గములు. దైవ జ్ఞానములో ప్రగతి చెందిన వారికి, తమ జన్మ ఉద్దేశము

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ

(అజ్జారియాత్-51:57)

ను పూర్తి చేసుకున్న వారికి అల్లాహ్ తఆలా స్వయముగా సంరక్షకుడిగా మారుతాడు. వారు ఆమోదించబడినట్లు అనేక సంకేతములు ప్రపంచములో బహిర్గతమగును. దుఆల ఆమోద మహిమ వారికి లభిస్తుంది. వారిని అల్లాహ్ తఆలా సదా రక్షిస్తాడు.

مَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى

(అల్ అన్ఫాల్-8:18)

ప్రకారము వారి హస్తమును తన హస్తమని పేర్కొనును.

مَنْ عَادَلِیْ وَلِیًّا فَقَدْ اٰذَنْتُهٗ بِالْحَرْبِ

అనగా నా మిత్రునికి శత్రువుగా మారిన వ్యక్తి నాతో యుద్ధము చేయుటకు సిద్ధపడాలని నేను ప్రకటింతును.

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ద్వారా ఆమోదించబడిన మజ్లిసె శూరా 2015 సం॥ ప్రతిపాదనల మేరకు 'హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాల దైవ సంబంధ సంఘటనలు' అను శీర్షికతో ఈ పుస్తకమును నజారత్ నశ్రో ఇషాఅత్ ఖాదియాన్ వ్రాయించెను. ఈ పుస్తకమును రచించుటలో గౌ॥ మౌల్వీ మన్సూర్ అహ్మద్ మస్రూర్ బదర్ వార పత్రిక సంపాదకులు, గౌ॥ మౌల్వీ అబ్దుర్రషీద్ జియా ముబల్లిఘ్ దావతె ఇలల్లాహ్ ఉత్తర భారత్ గారలు సహకరించిరి. అల్లాహ్ తఆలా వారికి మంచి ప్రతి ఫలము నొసంగుగాక!

అహ్మదియ్య జమాఅత్ సభ్యుల విశ్వాసమును పెంపొందించుటకు ఈ పుస్తకములో సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో పాటు వారి ఖలీఫాల (ఉత్తరాధికారు) ల కొన్ని విశ్వాసభరిత సంఘటనలు ప్రస్తావించబడినవి. ఈ సంఘటనలను చదివి, స్ఫూర్తి పొందుతు దైవ సామీప్యమును పొందుటకు మన మందరము నిర్విరామంగా కృషి చేయుటకు సంకల్పించ వలెను. ఇందుకు క్రమం తప్పకుండా నమాజులు సలుపుచు దైవ స్మరణలో నిమగ్నము కావలెను. అల్లాహ్ తఆలా ఆదేశించిన సూత్రములను పాటించవలెను. తద్వారా అతను చూపించిన మార్గములో పయణిస్తు మనము మన జీవిత లక్ష్యమును చేరుకోవచ్చును. అతని ఆస్థానములో తిష్ట వేసి అతని ప్రీతిని పొందవచ్చును. మనము

అల్లాహ్ తఆలా ప్రియులుగా మారినప్పుడు మన ప్రగతిని ఏ శక్తి అడ్డుకోలేదు. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

ఈ పుస్తకమును తెలుగు భాషలో గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ ఖాదియాన్ గారు అనువదించగా గౌ॥ ముహమ్మద్ ఇస్మాయిల్ కాట్రపల్లి, గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ కొండూరు గారలు పునఃపరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేసిరి. అల్లాహ్ తఆలా వారందరికి సత్ఫలితములు నొసంగు గాక! ఆమీన్.

ఇట్లు

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*

నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

# تعلق باللہ

(منقول از ضمیمہ تریاق القلوب صفحہ ۱ مطبوعہ ۱۹۰۲ء)

کبھی نصرت نہیں ملتی در مولیٰ سے گندوں کو
کبھی ضائع نہیں کرتا وہ اپنے نیک بندوں کو

وہی اُس کے مقرب ہیں جو اپنا آپ کھوتے ہیں
نہیں راہ اُس کی عالی بارگہ تک خود پسندوں کو

یہی تدبیر ہے پیارو کہ مانگو اس سے قُربت کو
اُسی کے ہاتھ کو ڈھونڈو جلاؤ سب کمندوں کو

(دُرِّثمین)

(ఉర్దు పద్యము తెలుగు భాషలో)

## దైవ సంబంధము

1. కభీ నుస్రత్ నహీ మిల్తీ దరె మౌలాసె గందోం కో
కభీ జాయె నహీ కర్తా వో అప్నే నేక్ బందోం కో

2. వహీ ఉస్కే ముఖర్రబ్ హైం జో అప్నా ఆప్ ఖోతే హైం
నహీ రాహ్ ఉస్కి ఆలీ బార్గహ్ తక్ ఖుద్ పసందోం కో

3. యహీ తద్బీర్ హై ప్యారో కె మాన్గో ఉస్ సె ఖుర్బత్ కో
ఉసీ కే హాథ్ కో ఢూన్ఢో జలావో సబ్ కమన్దోం కో

## దైవ సంబంధము

(ఉర్దు పద్యము : అనువాదము)

1. అల్లాహ్ తఆలా సహాయము దుష్టులకు ఎన్నడు లభించదు.
అతడు (అల్లాహ్) తన సత్పురుషులను ఎన్నడు వృథా చేయడు.
2. తమను తాము కోల్పోయిన వారే అతని సమీపులు.
అహంకారులకు అతని గొప్ప సామీప్యము లభించదు.
3. ప్రియులారా! ఈ పద్ధతిలోనే అతని సామీప్యమును యాచించండి.
కుష్టు రోగులందరిని వీడి అతని హస్తమున శరణము అన్వేషించండి.

# పరిచయము

గౌరవనీయులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 13 ఫిబ్రవరి 1935వ తేదీన శుక్రవారము రోజున ఫజ్ర్ నమాజ్ తర్వాత ఖాదియాన్ దారుల్ అమాన్ (శాంతి నిలయము)లో జన్మించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారిని అల్లాహ్ తఆలా ఈ కాలపు ఇమామ్, మసీహ్, మహ్దీగా అవతరింప జేశాడు.

మన అహ్మదియేతర సోదరులు మసీహ్, మహ్దీని వేర్వేరు వ్యక్తులని నమ్ముతారు. అహ్మదియ్య జమాఅత్ విశ్వాసము ప్రకారము మసీహ్, మహ్దీ ఇద్దరు వేర్వేరు వ్యక్తులు కాదనే విషయమును ఇచట ప్రస్తావించుట అనివార్యము. ఎందుకనగా రెండు పనుల వలన, రెండు స్థాయిల వలన ఒకే వ్యక్తికి రెండు పేర్లు పెట్టబడెను. ఈ విషయమునే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి.

لَا الْمَهْدِيُّ اِلَّا عِيْسٰى

*(ఇబ్నె మాజ బాబ్ షిద్ధతుజ్జమాన్ పుట 257 మిస్రి, కన్జుజల్ ఉమ్మాల్ సంపుటి 7 పుట 156)*

అనగా ఈసా, మహ్దీ ఒక్కరే. క్రైస్తవుల తప్పుడు విశ్వాసాలను నిరూపించి వారితో ప్రత్యేక పోరాటం చేయవలసినందున వారికి మసీహ్ అని పేరు పెట్టబడెను. మహ్దీ అనగా అల్లాహ్ తఆలాచే మార్గదర్శనము పొందిన వ్యక్తి. అల్లాహ్ తఆలాచే మార్గదర్శనము పొంది మానవజాతికి మార్గదర్శనము ఇవ్వవలసి వున్నందున వారికి మహ్దీ అనే నామము సూచించబడెను.

వారు అలైహిస్సలాం దైవ ప్రవక్తగా యుండిరి. అల్లాహ్ తఆలా వారిని ప్రవక్త అనే బిరుదుతో సత్కరించాడు. వారికి ప్రవక్త అనే గొప్ప

ఆధ్యాత్మిక స్థానము ప్రసాదించడమే గాక కొందరు ప్రవక్తల పేర్లు సైతం వారికి అందించెను. ఎందుకనగా వారి గుణములు వీరిలో వుండెను. అల్లాహ్ తఆలా దైవవాణి ద్వారా వారికిట్లు తెలిపెను.

جَرِیُّ اللّٰہِ فِیْ حُلَلِ الْاَنْبِیَآءِ

*(ఏక్ ఘలతీ కా ఇజాలా,*
*రూహానీ ఖజాయిన్ సంపుటి 18 పుట 207)*

అనగా ప్రవక్త దుస్తులలో వున్న ఈ వ్యక్తి అల్లాహ్ తఆలా వీరుడు. వారిట్లనిరి.

مَیں کبھی آدم کبھی موسیٰ کبھی یعقوب ہوں
نیز ابراہیم ہوں نسلیں ہیں میری بے شمار

*(బరాహీనె అహ్మదియ్య హిస్స పంజుమ్,*
*రూహానీ ఖజాయిన్ సంపుటి 21 పుట 133)*

అనగా నేను ఒక్కో సారి ఆదమ్‌ను, ఒక్కో సారి మూసాను, ఒక్కో సారి యాకూబ్‌ను. నేను ఇబ్రాహీమ్‌ను కూడ, ఇంకా నేను అనేక వంశములకు చెందినవాడను.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ బానిసత్వము, పరిపూర్ణ అనుకరణ ఫలితముగా అల్లాహ్ తఆలా వారికి ప్రవక్తృత్వ స్థానము ప్రసాదించాడు. వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విధేయులైన ప్రవక్త. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వమునే వారు గర్వము, సత్కారముగా భావించేవారు. చివరి కాలములో క్షీణించి పోతున్న ఇస్లాంను మరల జీవింపజేయుటకు అల్లాహ్ తఆలా వారిని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విధేయుడైన ప్రవక్తగా పంపెను. కావున గత 14 వందల సంవత్సరములలో కనిపించని రీతిలో వారు ఇస్లాంనకు సేవలందించిరి.

వారు అవతరించినప్పుడు దుష్టత్వము, అంధకారము శిఖర స్థాయికి చేరి యుండెను. వారొక గొప్ప పుణ్య, పవిత్ర జమాఅత్‌ను ప్రారంభించిరి.

ఈ పుణ్య, పవిత్ర జమాఅత్ క్రమేణ వ్యాపిస్తు ఇప్పుడు ప్రపంచములోని 213 దేశములలో ఏర్పడినది. ఇది తన పుణ్యము, నిష్టాపరత, త్యాగములు, ఇస్లాం ప్రచార కార్యక్రమాల వలన ముస్లిముల ఇతర వర్గముల కంటే ఒక భిన్నమైన అద్భుత స్థానము సంపాదించు కొన్నది.

26 మే 1908వ తేదీన వారు అలైహిస్సలాం పరమపదించిరి. వారు అస్తమించిన తరువాత అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ పరంపర మొదలైనది. ఈ ఖిలాఫత్ వ్యవస్థ కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము ఏర్పడినది. వారి ఖలీఫాల పేర్లు ఇట్లు గలవు.

1) హజ్రత్ మౌలానా హకీమ్ నూరుద్దీన్
ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు తఆలా అన్‌హు

2) హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హు

3) హజ్రత్ హాఫిజ్ మిర్జా నాసిర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా

4) హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా

5) హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 2003వ సం॥లో మసీహ్ 5వ ఖలీఫాగా ఎన్నికైరి. ఇప్పుడు వారే ఖలీఫాగా కొనసాగుతున్నారు.

ఖిలాఫత్ అల్లాహ్ తఆలా ఒక గొప్ప వరము. అహ్మదియ్య జమాఅత్‌లో పుణ్యము, నిష్టాపరత, ఐక్యత, సమిష్టితత్వము, సాటి లేని త్యాగము, ప్రణాళికబద్ధంగా ప్రపంచవ్యాప్తముగా ఇస్లాం ప్రచారము, ప్రజా సేవా కార్యక్రమాలు ఖిలాఫత్ వల్లనే కొనసాగుచున్నవి. ఇవి ఇతర ముస్లిములలో కనిపించవు.

ఈ పుస్తకము పేరు “హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం,

గౌరవనీయ ఖలీఫాల దైవ సంబంధ సంఘటనలు' అని సూచించబడెను. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి గౌరవనీయ ఖలీఫాల దైవ సంబంధ సంఘటనలు ఇచట ప్రస్తావించబడుతున్నవి.

*(నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్)*

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

ప్రజా సంస్కరణ కొరకు అల్లాహ్ తఆలా ఎవరిని ప్రవక్తలుగా చేసి పంపుతాడో వారు ప్రపంచములో అందరికంటే ఎక్కువ తమ సృష్టికర్త, యజమాని, తమను పంపినవానిని ప్రేమింతురు. ఇదే విధంగా సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ సృష్టికర్త, యజమాని, ఏకైక దేవుణ్ణి అమితంగా ప్రేమించేవారు. మనము వారి రచనలు, వివిధ సంఘటనలను చదివి వారికి అల్లాహ్ తఆలా పట్ల అంతులేని ప్రేమ వున్నట్లు ఒక అంచనా మాత్రమే వేయగలము. వాస్తవానికి వారి హృదయములో అల్లాహ్ తఆలా పట్ల ఎంత ప్రేమ వుండెను? ఎంతెంతటి ప్రేమపూర్వక భావాలు వారి హృదయములో ఉప్పొంగుతుండెనో? ఎవరు పూర్తిగా అంచనా వేయలేరు. వారు జీవితాంతం అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించిరి. ఏ ఏ విషయముల నుండి దూరముండాలని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఆదేశించెనో ఆయా విషయముల నుండి వారు దూరముండిరి. ఏ ఏ విషయములను పాటించాలని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఆదేశించెనో ఆయా విషయములను వారు పాటించిరి. తమ అల్లాహ్ తఆలాపై సంపూర్ణ విశ్వాసము, పూర్తి

నమ్మకముండెను. ఒక్క క్షణం కూడ ఒక మానవునిపై, ప్రాపంచిక వస్తువుపై నమ్మకము పెట్టుకోలేదు. అల్లాహ్ తఆలా తప్ప మరెవరిని తన సహాయకులుగా, ఆపద్బాంధవునిగా భావించలేదు. ఆప్పుడైన వారి తండ్రి హజ్రత్ మిర్జా గులాం ముర్తజా గారు మృతి చెందినప్పుడు నాకు ఆసరా అయిన తండ్రి అస్తమించారని వారికి ఆలోచన తట్టెను. ఇదొక సహజ కలత. ఈ సందర్భమున శుభములు నొసంగు అల్లాహ్ తఆలా వారికి గుర్తుకు లేకుండెనని దీని భావము కాదు. ఎందుకనగా వారు బాల్యము నుండే దైవాభిమానములో లీనమై, అతనికి మాత్రమే అంకితమై యుండిరి. ఈ ఆలోచన కలిగిన వెంటనే అల్లాహ్ తఆలా దైవవాణి ద్వారా ఇట్లు తెలిపెను. اَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهٗ అనగా అల్లాహ్ తన దాసునికి సరిపోడా? ఈ దైవవాణి ద్వారా అల్లాహ్ తఆలా ప్రేమలో వారు మరింత లీనమైపోయిరి. ఈ ప్రేమానురాగ బంధము మరింత బలపడెను. అల్లాహ్ తఆలాను వారెంతగా ప్రేమించే వారనగా అల్లాహ్ తఆలా వారికి సొంతము కాగా వారు అల్లాహ్ తఆలాకు అంకితమై పోయిరి. అల్లాహ్ తఆలా వారిని

جَرِیُّ اللّٰهِ فِیْ حُلَلِ الْاَنْبِیَآءِ

అనగా “ప్రవక్తల దుస్తులలో వున్న ఈ వ్యక్తి అల్లాహ్ తఆలా వీరుడు.” అనే బిరుదుతో సత్కరించెను. వారు తమను తాము అల్లాహ్ సింహమని ప్రకటించుకొనిరి. తమ ఒక పద్యములో వారు తమను సంబోధించుకంటూ ఇట్లనిరి.

దేవుని సింహమును బెదిరించుట సముచితము కాదు
ఓ బలహీనుడా! అల్లాహ్ సింహములపై దాడి చేయకుము

వారికి అల్లాహ్ తఆలాతో యున్న ప్రేమను ఈ క్రింది పంక్తులతో అంచనా వేయవచ్చును. నాకు లభించిన దేవుణ్ణి ప్రపంచవాసులు కూడ గుర్తించాలని, అతణ్ణి ప్రేమించాలని, అతని పట్ల నమ్మకమును పెంచుకోవాలని వారి మనసులో చింతన వుండేది. కునక వారిట్లనిరి.

“ఓ దురదృష్టవంతులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము,

ఇదియే మీ దాహము తీర్చును. ఇది జీవనమిచ్చు చెలిమ, ఇదియే మిమ్ము రక్షించును. నేనేమి చేయవలయును? ఈ శుభవార్తను ప్రజల హృదయాలలో నాటుటకు నేను ఏ విధానమును ఎంచుకోవలెను? ఇతడే మీ అల్లాహ్ అని ప్రజలు ఆలకించుటకు, తెలుసుకొనుటకు నేను ఏ విధముగా చాటించవలెను? ప్రజలు ఆసక్తితో వినుటకు నేను వారి చెవులకు ఏ విధమైన చికిత్స చేయవలెను?

ఒక వేళ మీరు అల్లాహ్‌కు అంకితమైనచో నిశ్చయముగా అల్లాహ్ కూడ మీవాడగునని భావించుము. మీరు నిద్రించినను అతడు మీ కొరకు జాగరణ చేయును. శత్రువులను మీరెరుగరు, కాని అతడెరుగును. వారి యుక్తులను భంగ పరుచును. మీ అల్లాహ్ యందు ఏ ఏ మహిమలు గలవో మీరింత వరకు ఎరుగరు. ఒకవేళ మీరు తెలుసు కున్నచో ప్రపంచము కొరకు మీరు ఏ రోజు దుఃఖించరు. ఒక నిధి గల సంపన్నుడు ఒక పైసా పోయినచో ఏడ్చునా? విలపించునా? వినాశనమగునా? అవసరములన్నింటిని అల్లాహ్‌యే తీర్చునని, అతడే ఒక గొప్ప నిధియని మీరెరిగినచో ప్రపంచ సంపదల కొరకు మీరిట్లు పరుగిడుదురా? అల్లాహ్ ఒక ప్రియమైన నిధి. అడుగడున మీకతడు సహాయపడును. అతడు లేనిది మీరు లేరు, మీ ఆస్తి పాస్తులు, మీ ఉపాయములు అన్ని వ్యర్థములే."

*(కష్తి నూహ్-రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 21,22)*

అల్లాహ్ తఆలాతో వారికున్న సంబంధము గురించి కొన్ని విశ్వాసభరిత సంఘటనలను ఇచట ప్రస్తావిస్తున్నాము.

### నమాజ్ పట్ల ప్రేమ:

బాల్యము నుండే వారికి నమాజ్ పట్ల ప్రేమ యుండెను. అల్లాహ్ తఆలాతో ప్రేమ వున్నందు వల్లనే నమాజ్ పట్ల ప్రేమ కలుగును. వారు పగలంతా మస్‌జిద్‌లోనే వుండేవారు. ఇస్లామీ పుస్తకముల పఠనములో నిమగ్నమై యుండేవారు. అధిక సమయము మస్‌జిద్‌లో గడుపు

చున్నందున వారిని ప్రజలు ‘మసీతడ్’ అని పిలిచేవారు. నమాజ్ పట్ల ప్రేమ, అభిమానము వారికి అల్లాహ్ పట్ల యున్న ప్రేమ, అభిమానమును సూచించును. వారి బాల్యపు ఒక సంఘటన ఇక్కడ ప్రస్తావించబడుతుంది.

హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాంనకు ఆరంభము నుండే నమాజ్ పట్ల గాఢమైన, సహజమైన ఆసక్తి యుండెను. అది ఒక మత్తు వలె వారి చివరి శ్వాస వరకు వారి హృదయము, మెదడును ఆవహించి యుండెను. అహ్మదియ్య జమాఅత్ మొదటి చరిత్ర కారులైన హజ్రత్ షేఖ్ యాకూబ్ అలి ఇర్ఫాని రజియల్లాహు తఆలా అన్‌హు వారి (అ) బాల్య చరిత్రలో ఒక విచిత్ర సంఘటన ఇట్లు వ్రాశారు. వారి వయసు చాలా తక్కువ వున్నప్పుడు వయసులో వారి వలె చిన్నదైన అమ్మాయి (తర్వాత వారితో వివాహమమైన అమ్మాయి) తో ఇట్లనేవారు. “నేను నమాజ్ చదివేలా అల్లాహ్ కరుణించాలని దుఆ చేయుము”. ఈ వాక్యము బాహ్య రూపములో చాలా సంక్షిప్తముగా నున్నది. మహిమాన్విత రూపంలో ఆరంభము నుండే వారిపై అవతరిస్తున్న దైవాభిమాన అలలను తెలుపును. ఈ సహజ ఆకర్షణలనే తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లు వ్రాసిరి.

اَلْمَسْجِدُ مَكَانِیْ وَالصَّالِحُوْنَ اِخْوَانِیْ

وَذِكْرُ اللهِ مَالِیْ وَ خَلْقُ اللهِ عَيَالِیْ

అనగా ఆరంభము నుండే మస్జిద్ నా గృహము, సదాచారులు నా మిత్రులు, దైవ స్మరణ నా ఆస్తి, ప్రజలు నా కుటుంబీకులుగా యుండిరి.

*(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 1 పుట 53)*

అతి కఠినమైన పరిస్థితులలో కూడ వారెన్నడు నమాజ్‌ను విస్మరించక నమాజ్‌ను నిర్ణీత సమయములో సలుపేవారు. నమాజ్ అనగా అల్లాహ్‌ను గుర్తించుట అందుకే అల్లాహ్ తఆలా ఇట్లనెను. اَقِمِ الصَّلٰوةَ لِذِكْرِىْ అనగా నన్ను గుర్తు చేసుకొనుటకు నమాజ్ చదువుము. కావున ఎట్టి పరిస్థితి ఎదురైనా నమాజ్‌కు ప్రాధాన్యత ఇవ్వవలెను. ఇది వారికున్న

దైవ సంబంధమునకు నిదర్శనము. ఈ అంశమును తెలుపు రెండు సంఘటనలు ఇట్లు గలవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితములో వివిధ సందర్భములలో వాజ్యముల కొరకు న్యాయస్థానములో హజరయ్యేవారు. ఇటువంటి సందర్భములకు చెందిన రెండు సంఘటనలను ఇచట ప్రస్తావిస్తున్నాము. కీ॥ శే॥ అహ్మదియ్యా చరిత్రకారులు మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారిట్లు వ్రాసిరి.

వాజ్యములు ఎంత క్లిష్టమైనవి, ముఖ్యమైనా, వారి కొరకు లేదా వారి కుటుంబము కొరకు దీర్ఘకాల ఫలితములిచ్చునవైనా వారు నమాజ్‌కు తప్పక ప్రాధాన్యతనిచ్చేవారు. ఈ వాజ్యముల సందర్భమున వారెన్నడు ఒక్క నమాజ్‌ను కూడ సమయము దాటి పోయిన తర్వాత సలుపలేదనే చరిత్ర గలదు. న్యాయస్థానములో వుండగా నమాజ్ సమయము అయినచో అతి శ్రద్ధ, ఉత్సాహముతో వారు నమాజ్‌లో లీనమయ్యేవారు. వారు కేవలం నమాజ్ సలుపుటకే ఇక్కడికి వచ్చారని మరో పని వారికి లేనట్లు అనిపించేది. కొన్ని సందర్భములలో వారు అల్లాహ్ తఆలా ఆస్థానములో నిలబడి నమాజ్ చదువుతుండగా న్యాయస్థానములో పిలుపు వచ్చేది. కాని వారెంతగా లీనమై, అల్లాహ్ తఆలా పై నమ్మకము, దైవస్మరణలో మనసు పెట్టేవారనగా మనసు నిండా అల్లాహ్ తఆలాను గుర్తు చేసు కోకుండా తిరిగి వచ్చేవారు కాదు. వారు స్వయముగా ఇట్లు తెలిపిరి.

"ఒక వాజ్యము విషయములో నేను బటాలాకు వెళ్ళియుంటిని. నమాజ్ సమయమైనందున నేను నమాజ్ చదవడం మొదలు పెట్టితిని. బంట్రోతు పిలిచెను. కాని నేను నమాజ్‌లో వుంటిని. ఎందుకనగా అప్పుడు నేను నమాజ్ మొదలు పెట్టితిని. రెండవ వ్యక్తి ఏక పక్ష చర్యలతో లబ్ది పొందుటకు ప్రయత్నించెను. కాని న్యాయమూర్తి అతని మాటను పట్టించుకోలేదు. న్యాయస్థానము నా పక్షమున తీర్మానము చేసెను. నేను లేని విషయమును హాజరు కానట్లుగా అధికారి భావించవచ్చునని

భావించితిని. నేను నమాజ్ ముగించుకొని వెళ్లగా నేను నమాజ్ చదువు చుంటినని అధికారికి తెలిపితిని. నేను మీ పక్షమున తీర్మానము చేసినానని అధికారి నాకు తెలిపెను."

న్యాయస్థానములో హాజరు కాకున్నా వారి (అ) పక్షమున తీర్పు వెలువడుట ఒక మహత్తరమైన దైవ మహిమ. అది వారి (అ) అద్భుత దైవ సంబంధము వలన సంభవించినది.

*(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 1 పుట77)*

**ఈ బాలుడు ప్రవక్త కాగలడు:**

ఇంతకు ముందు ప్రస్తావించబడినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బాల్యము నుండే ఎంతో పవిత్ర, నిష్ఠాపరమైన స్వభావికులై యుండిరి. దైవ స్వరూపమైన వారి అలవాట్లను ప్రతి సజ్జనుడు అంగీకరించేది. వారు బాల్యము నుండే సత్యవంతులు, నిష్ఠాపరులని ఈ క్రింది సంఘటన చాలా చక్కగా నిరూపించును. బులూచిస్తాన్ నివాసి మియాఁ ముహమ్మద్ యాసీన్ అహ్మదీ ఉపాధ్యాయులు ఇట్లు తెలిపిరి.

"నాతో మౌల్వీ బుర్హానుద్దీన్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు చెప్పిరి. మౌల్వీ గులాం రసూల్ మియాఁ సింగ్ కోట గారి వద్దకు ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెళ్ళారు. అప్పుడు హుజూర్ బాల్య వయసులోనే వుండిరి. మాట్లాడుచుండగా ఈ కాలములో ప్రవక్త అవతరించే ఆస్కారమున్నచో ఈ బాలుడు ప్రవక్త అర్హత కలిగి వున్నాడని దైవమిత్రులు, మహిమాన్వితులైన మౌల్వీ గులాం రసూల్ గారన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై అనురాగముతో చెయ్యి రుద్దుతూ వారీ విషయము తెలిపారు. నేను స్వయంగా ఆ సమావేశములో యుంటినని మౌల్వీ బుర్హానుద్దీన్ గారు తెలిపారు. నేను నా తండ్రి ముహమ్మద్ ఖాసిమ్ గారితో ఇలాగే విన్నానని గౌ॥ మౌల్వీ గులాం ముహమ్మద్ సక్న బేగూవాలా జిల్లా సియాల్కోట్ గారు తెలిపారు."

*(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 1 పుట 53)*

## నాకు ఉద్యోగము లభించినది

నా చిన్న కుమారుడు ఎల్లప్పుడు మస్‌జిద్‌లో వుంటాడు, నమాజ్, ఖుర్‌ఆన్ మాత్రమే చదువుతాడు, తర్వాత తన భార్యాపిల్లలను ఎలా పోషించుకుంటాడు? తన కుటుంబము, ఇంటి ఖర్చులు ఎలా సంపాదిస్తాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తండ్రి గారికి వీరి గురించి చాలా చింతన యుండెడిది. ఇదే వ్యాకులత వలన ఒకమారు వారి తండ్రి వారికి ప్రభుత్వ ఉద్యోగము ఇప్పించదలచిరి. సమాధానముగా నేనిప్పటికే ఎక్కడ ఉద్యోగము పొందాలో అక్కడ ఉద్యోగము పొందానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన తండ్రి గారితో వేడుకొనిరి. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

కాల్వాం నివాసి జండా సింగ్ నాకు ఇట్లు చెప్పెను. నేను పెద్ద మిర్జా గారి వద్దకు వస్తుండేవాడిని. ఒక సారి గులాం అహ్మద్‌ను పిలుచుకొని రా! అని నాకు చెప్పిరి. ఎందుకనగా నాకు పరిచయమున్న ఆంగ్ల అధికారి మన జిల్లాకు వచ్చాడు. కావున గులాం అహ్మద్‌కు ఇష్టమున్నచో ఏదో ఒక పదవిపై అతనికి ఉద్యోగము ఇప్పిస్తానని కూడ వారనిరి. జండా సింగ్ ఇంకా ఇట్లు తెలిపెను. నేను మిర్జా గారి వద్దకు వెళ్ళగా చుట్టు పుస్తకముల కుప్ప పెట్టుకొని వాటి మధ్య కూర్చొని చదువుచుండిరి. పెద్ద మిర్జా గారి సందేశము నేను వారికందించగా మిర్జా గారు వచ్చి ఇట్లు సమాధానమిచ్చారు. “నాకు ఉద్యోగము లభించినది”. నిజంగానే నీకు ఉద్యోగము లభించినదా? అని పెద్ద మిర్జాగారు అడిగిరి. అవునని మిర్జా గారు సమాధానమిచ్చిరి. ఉద్యోగము లభించినచో మంచిదే అని పెద్ద మిర్జా గారనిరి.

నేను వేడుకొనునదేమనగా కాల్వాం అనే గ్రామము ఖాదియాన్‌కు దక్షిణాన రెండు మైళ్ళ దూరాన వున్నది. ఉద్యోగము లభించినదనగా అల్లాహ్ ఉద్యోగము. ఇంకా నేను చెప్పదలచినదేమనగా జండా సింగ్

అనేక సార్లు ఈ విషయము చెప్పాడు. ఇప్పటి ఖాదియాన్ అభివృద్ధిని చూచి అతడు తరచుగా హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గుర్తు చేసుకుంటాడు, వారిని అమితంగా (పేమిస్తాడు.

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 రచన హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి. పుట 43 కథనము నం:52)*

## ఉక్కపోత ఎక్కువున్నదని వారన్నప్పడు వర్షము కురిసేది

హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి. ఇట్లు తెలిపిరి.

ఖాజీ అమీర్ హుసేన్ గారు నాకిట్లు చెప్పిరి. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హయాం విచిత్రముగా యుండెడిది. ఖాదియాన్ లో రెండు రోజులు ఉక్కపోత వున్నచో మూడవ రోజు వర్షము కురిసేది. వేసవి కాలములో ఉక్కపోత ఎక్కువైనదని మేము హ(జత్ గారితో అన్నప్పుడు మరుసటి రోజు వర్షము కురిసేది. ఇంకా మౌల్వీ సయ్యద్ సర్వర్ షాహ్ గారిట్లు తెలిపిరి. ఆ కాలములో పంటల గురించి కూడ ఎన్నడు ఇబ్బంది కలుగలేదు. ఇంటికి వచ్చి నేను మా తల్లి గారితో ఈ విషయమును చర్చించగా వారిట్లు తెలిపిరి. నేడు ఉక్కపోత ఎక్కువున్నదని హ(జత్ గారు అన్నచో అదే రోజు లేక మరుసటి రోజు వర్షము కురిసేది. వారి తర్వాత నెలల కొద్ది అగ్ని కురిసనా వర్షము పడడం లేదు.

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 రచన హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి. పుట 51,52 కథనము నం:70)*

## ఎవరైనా మమ్ములను అగ్నిలో వేసి చూడవచ్చును

హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి. ఇట్లు తెలిపిరి.

చౌ(ధి హాకిమ్ అలీ గారు నాకిట్లు చెప్పిరి. హ(జత్ ఇ(బాహీమ్ గారి కొరకు అగ్ని ఎలా చల్లారినదని హిందువు ఒక సారి విమర్శించెను. ఈ విమర్శకు సమాధానము అగ్ని అనగా వ్యతిరేకత, శ(తుత్వ అగ్ని

హజ్రత్ మౌల్వీ గారు అనగా ఖలీఫా అవ్వల్ ఇట్లు వ్రాసిరి. అదే రోజులలో ఒక రోజు మేము చిన్న మస్‌జిద్‌లో కూర్చొని వుండగా మేము వారి పాదములు నొక్కుచుంటిమి. అప్పుడు హజ్రత్ మౌల్వీ గారు కూడ అక్కడే కూర్చొని వుండిరి. ఎవరో ఒకరు ఈ విమర్శ మరియు మౌల్వీ గారు వ్రాసిన సమాధానము హజ్రత్ గారికి వినిపించిరి. అప్పుడు హజ్రత్ గారిట్లనిరి. ఈ రకమైన సమాధానమవసరమేమున్నది. ఇప్పుడు మేమున్నాము. మమ్ములను అగ్నిలో వేసి అగ్ని చల్లారుతుందా లేదా అని చూడవచ్చును. నేను వేడుకొనునదేమనగా ఇస్లాంను వీడిన ధరమ్ పాల్ ఈ విమర్శ చేసెను. అతని పుస్తకము "తర్కె ఇస్లాం' (ఇస్లాంకు వీడ్కోలు) నకు సమాధానంగా హజ్రత్ మౌల్వీ గారు 'నూరుద్దీన్' అనే పుస్తకము రచించిరి. అందులో అగ్ని అనగా వ్యతిరేకుల వ్యతిరేకత అగ్ని అని సమాధానమిచ్చారు. . కాని హజ్రత్ గారికి ఈ విషయము తెలియగా వారు ఈ సమాధానమును ఇష్ట పడక ఇట్లనిరి. ఇటువంటి తాత్పర్యము అసవరము లేదు. ఈ కాలములో మేమున్నాము. వ్యతిరేకతతో మమ్ములను ఎవరైనా శత్రువులు అగ్నిలో వేసినప్పుడు అల్లాహ్ తఆలా ఆ అగ్నిని చల్లార్చుతాడా లేదా అని చూడవచ్చును. కనుక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ భావనను తమ ఉర్దు పద్యములో ఒక చోట ఇట్లనిరి.

ترے مکروں سے اے جاہل مرا نقصاں نہیں ہرگز
کہ یہ جاں آگ میں پڑکر سلامت آنے والی ہے

అనగా ఓ మూర్ఖుడా! నీ కుట్రలతో నాకెలాంటి నష్టము అస్సలు వాటిల్లదు. ఈ ప్రాణము అగ్నిలో వేసినను సురక్షితంగా బయటికి వచ్చును.

వారి ఒక దైవవాణి కూడ ఈ విషయమును వ్యక్తపరచును. అందులో ప్రజలకు నీవిట్లు చెప్పమని అల్లాహ్ తఆలా వారిని ఆదేశించెను. "అగ్నితో మమ్ములను బెదిరించకుము. అగ్ని బా బానిస మాత్రమే కాదు మా బానిసలకు బానిస". ఈ విషయములో భాగంగా చౌధ్రి హాకిమ్ అలీ గారు ఈ సంఘటన కూడ ప్రస్తావించారు. ఒక సారి ఒక వ్యక్తి ప్రదర్శన

చూపిస్తూ అతడు అగ్నిలోకి ప్రవేశించేవాడు. కాని అగ్ని అతనికి నష్టము కలిగించేది కాదు. హజ్రత్ గారి పేరు ప్రస్తావించి, వారు మసీహ్‌గా ప్రకటన చేశారు, వారు సత్యులైనచో ఇక్కడికి వచ్చి నాతో పాటు అగ్నిలో ప్రవేశించవలెనని ఆ వ్యక్తి వ్యతిరేకత భావముతో అన్నాడు. ఎవరో ఒకరు బయటి నుండి ఈ విషయము ఉత్తరము ద్వారా నాకు తెలిపెను. నేను ఆ ఉత్తరమును హజ్రత్ గారికి అందించితిని. వారిట్లనిరి. ఇదొక ఇంద్రజాలం లేదా మాయ. మేము అక్కడికి వెళ్ళలేము. అతడే ఇక్కడికి రావలెనని మీరు వ్రాయండి. నా సమక్షములో అతడు అగ్నిలోకి ప్రవేశించినచో ప్రాణాలతో బయటికి రాలేదు.

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 పుట 136-138 కథనము నం.147.రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)*

## అగ్ని వారిని దహనం చేయలేకపోయెను

మమ్ములను అగ్నిలో వేసినప్పుడు అగ్ని చల్లారుతుందా లేదా అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిరి. ఈ ప్రకటన ను మరో సంఘటన కూడ నిరూపించును. అనగా వాస్తవముగానే అగ్ని వారిని దహనము చేయలేక పోయెను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

"నేను తెలుపునదేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నేను సియాల్కోట్‌లో ఉన్నప్పుడు ఒక రోజు వర్షము పడుచుండెను. నేను కూర్చున్న గదిలో ఒక సారి పిడుగు పడెను. గది మొత్తం పొగతో నిండిపోయెను. గంధకము వలె వాసన వస్తుండెను. కాని మాకు మాత్రం ఎలాంటి హాని జరగలేదు. అదే సమయములో ఈ పిడుగు తేజా సింగ్ మందిరముపై కూడ పడెను. ఆ మందిరములో హిందువుల ఆచారము ప్రకారము ప్రదక్షణము కొరకు గుండ్రముగా సందుల రూపంలో గొడ నిర్మించబడెను. లోపల ఒక వ్యక్తి కూర్చొని వుండెను. పిడుగు అన్ని సంధులను దాటి లోపలికి ప్రవేశించి అతనిపై

పడెను. అతడు దహనమై నల్లగా బొగ్గు వలె అయ్యెను. అదే పిడుగు అగ్ని రూపంలో అతణ్ణి దహనము చేసెను. కాని మాకు ఎలాంటి నష్టము కలిగించలేక పోయెను. ఎందుకనగా అల్లాహ్ తఆలా మమ్ములను రక్షించెను."

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 పుట 216 కథనము నం.236.*
*రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)*

**తమ సత్యముపై సంపూర్ణ నమ్మకము**

అల్లాహ్ తఆలాతో అనుబంధము ఏర్పడినందున తమ యజమాని, విధేయతార్హులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వలె తమ సత్యముపై సంపూర్ణ నమ్మకముండెను. ఈ విషయమును ఈ క్రింది సంఘటన చాలా స్పష్టముగా ఋజువు చేస్తున్నది.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహి స్సాని అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో అహ్మదియ్యా జమాఅత్ కపూర్థల మరియు అక్కడి అహ్మదియేతరుల మధ్య మస్జిద్ విషయములో వాజ్యము వేయబడెను. ఈ వాజ్యమునకు నియమితుడైన న్యాయమూర్తి స్వయంగా అహ్మదియేతరుడు, వ్యతిరేకి కూడ. అతడు ఈ వాజ్యమునకు విరుద్ధముగా వ్యవహరించడం మొదలు పెట్టెను. ఈ పరిస్థితిలో అహ్మదియ్య జమాఅత్ కపూర్థల సభ్యులు ఆందోళనకు గురై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఉత్తరములు వ్రాసి దుఆ కొరకు వేడుకొనిరి. నేను సత్యవంతుణ్ణి అయినచో మస్జిద్ మీకు లభించి తీరునని హజ్రత్ గారు వారికి సమాధానము పంపిరి. కాని న్యాయమూర్తి వరుసగా వ్యతిరేక ధోరణి అవలంభిస్తుండెను.

చివరికి అతడు అహ్మదీయులకు విరుద్ధముగా తీర్పు వ్రాసెను. తీర్పు వెలువడించే రోజున ఉదయం దుస్తులు ధరించి అతడు తన బంగ్లా

వరండాకు వచ్చెను. తను ఒక కుర్చీలో కూర్చొని బూట్లు తొడిగించుమని తన పని మనిషికి చెప్పెను. పని మనిషి బూట్లు తొడిగించి ఫీతా కట్టడం మొదలు పెట్టెను. కాని ఒక్కసారిగా కట్ అని చప్పుడు వచ్చెను. అతడు తల పైకి లేపి చూడగా అతని యజమాని అపస్మారక స్థితిలో తల క్రిందికి వేలాడదీసి పడి వుండెను. అతడు ముట్టుకొని చూడగా గుండె ఆగిపోయి వెంటనే మృతి చెందినట్లు అతడు గమనించెను. అతనికి బదులు ఒక హిందువు న్యాయమూర్తిగా నియమించబడెను. ఇతను అతడు వ్రాసిన తీర్పును కొట్టి వేసి అహ్మదీయుల పక్షమున తీర్పు ఇచ్చాడు.

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 పుట 57 కథనము నం. 79.*
*రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)*

## దైవ సంబంధము, దైవ రక్షణను తెలుపు
## విశ్వాసభరిత సంఘటన

సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1884వ కాలములో కొన్ని సంవత్సరములు సియాల్కోట్‌లో ఉద్యోగము చేయవలసి వచ్చెను. ఆ ఉద్యోగము వలన నాలుగు సంవత్సరములు వారు సియాల్కోట్‌లో నివాసముండిరి.

ఆరంభములో వారు జండానివాలా అనే వీధిలోని ఒక గదిలో వుండవలసి వచ్చెను. ఆ గది పడిపోయెను. కాని మహిమాన్వితముగా వారి (అ) వలన అందులో వున్న వారందరు సురక్షితముగా బయట పడిరి. వారికి అల్లాహ్ తఆలాతో వున్న సంబంధమును ఈ సంఘటన నిరూపించును. వారిట్లనిరి.

“ఒక సారి రాత్రి నేను ఒక గృహములోని రెండవ అంతస్తులో నిద్రిస్తుంటిని. ఇదే గదిలో నాతో పాటు ఇంకా సుమారు 15 లేదా 16 మంది వుండిరి. రాత్రి పూట దూలములో టక్, టక్ అనే చప్పుడు వచ్చెను. నేను అందరిని నిద్ర లేపి దూలము పడిపోయే అవకాశమున్నది, కావున గది నుండి బయటికి వెళ్ళవలెనని చెప్పితిని. ఏదో ఎలుక వుండవచ్చును,

భయపడవలసిన అవసరం లేదు, నిద్ర పోండని చెప్పి వారు నిద్రించిరి. కొంత సమయము మరల అలాగే చప్పుడు వచ్చెను. అప్పుడు నేను అందరిని నిద్రి లేపితిని. కాని వారు పట్టించుకోలేదు. అనంతరం మూడవ సారి అలాగే చప్పుడు వచ్చినది. అప్పుడు నేను అందరిని బలవంతముగా ఆ గది గృహము నుండి బయటికి తీసుకొచ్చితిని. అందరు బయటికి వెళ్ళిన తర్వాత నేను చివరగా బయటకు వచ్చితిని. నేనింకా రెండవ మెట్టుపైనే వుండగా ఆ కప్పు ఒక్కసారిగా పడిపోయినది. అది రెండవ కప్పుతో సహా క్రింద పడిపోయినది. కాని అందరు ప్రాణాలతో బయట పడిరి."

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 పుట 216,217 కథనము నం. 216-రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)*

## అందరిని ఆశ్చర్యానికి గురి చేసిన సంఘటన

అల్లాహ్ తఆలా ఎల్లప్పుడు తన సత్య దాసుల మాటను నిలబెట్టును. అవమానము, అవహేళన, శత్రువుల ముందు నవ్వుల పాలు కాకుండా అల్లాహ్ తఆలా వారిని రక్షించును. అల్లాహ్ తఆలాతో వారికున్న సంబంధమును ఈ క్రింది ఆసక్తికరమైన సంఘటన తెలుపును.

హజ్రత్ మౌల్వీ ఖలీఫా నూరుద్దీన్ గారు ఖలీఫా అవ్వల్ రజియల్లాహు తఆలా ఇట్లు తెలిపిరి. ఒక సారి చర్చిస్తుండగా ఒక విరోధి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఒక సూచన అడిగెను. అప్పుడు ఆ సూచన హజ్రత్ గారికి గుర్తు రాకుండెను. వారి సేవకులలో కూడ ఎవరికి జ్ఞాపకము లేకుండెను. కావున అవమానము ఎదురయ్యే అవకాశముండెను. కాని హజ్రత్ గారు బుఖారి అనే పుస్తకము తెప్పించి, దాని పుటలను అటు ఇటు త్రిప్పివేయసాగిరి. త్వర త్వరగా ఒక్కొక్క పుట త్రిప్పడం మొదలు పెట్టిరి. తుదకు ఒక చోటకు చేరుకొని ఆగి పోయి, దీనిని చూడమని అనిరి. ఇదెలా జరిగినదని ప్రేక్షకులందరు ఆశ్చర్యానికి

లోనైరి. ఎవరో ఒకరు హ|జ్రత్ గారిని సందేహమడిగిరి కూడ. బదులుగా హ|జ్రత్ గారిట్లనిరి. నేను పుస్తకము చేతిలో పెట్టుకొని పుటలను త్రిప్పి చూడడం మొదలు పెట్టినప్పుడు నాకు పుటలు ఖాళీగా కనిపించేవి. ఏమియును వ్రాసి లేనందున నేను వాటిని వేగంగా త్రిప్పి వేసేవాడిని. తుదకు వ్రాసి వున్న ఒక కమ్మ నాకు కనిపించెను. నాకు అవసరమున్న కమ్మ ఇదేనని నాకు నమ్మకము కలిగెను. అనగా సూచన వున్న పుట తప్ప మిగతా పుటలన్ని తెల్లగా కనిపించేటట్లు అల్లాహ్ తఆలాయే తగిన ఏర్పాట్లు చేసెను.

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 పుట 282 కథనము నం.306. రచన హ|జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)*

**మా కర్తవ్యము కూడ అన్యారాధనను అంతమొందించుటయే**

అల్లాహ్ తఆలా తన ఏకత్వము, ప్రత్యేకతను ఇష్టపడినట్లు సందేశహరులకు కూడ అల్లాహ్ తఆలా ఏకత్వమును అతిగా ప్రేమింతురు. దైవ ఏకత్వమును స్థాపించుటకే దైవ సందేశహరులు అవతరిస్తారు. అన్యారాధనను అంతమొందించుట, దైవ ఏతక్వమును ఏర్పాటు చేయుట వారి ప్రథమ కర్తవ్యమై యుండును. ఈ అంశమును తెలుపు ఒక ఆసక్తికరమైన సంఘటన ప్రస్తావిస్తున్నాము.

హ|జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి.

ఖాజీ ముహమ్మద్ యూసుఫ్ పెశావరి గారు నాకు ఒక ఉత్తరము ద్వారా ఇట్లు తెల్పినారు. నేను మొదట్లో ఖాదియాన్‌కు వెళ్లినప్పుడు ఒక వ్యక్తి తన కుమారుణ్ణి హ|జ్రత్ గారితో భేటి అగుటకు తీసుకొచ్చెను. ఆ బాలుడు హ|జ్రత్ గారితో కరచాలనం చేయుటకు ముందుకు వచ్చినప్పుడు మర్యాదకు సూచికగా పాదాభివందనం చేయబోయెను. అప్పుడు హ|జ్రత్ గారు తమ పవిత్ర హస్తములతో ఇలా చేయకుండా అతణ్ణి నివారించిరి.

వారి ముఖము ఎర్రగా మారినట్లు నేను చూచితిని. వారు ఎంతో ఉద్రేకము తో ఇట్లనిరి. అన్యారాధనను అంతమొందించుటకే సందేశ హరులు ప్రపంచములో అవతరిస్తారు. మా కర్తవ్యము కూడ అన్యారాధను స్థాపించడము కాదు, అన్యారాధనను అంతమొందించుటయే.

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 1 పుట 295 కథనము నం.319. రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)*

## ఒకట్రెండు రాత్రులు దుఆ చేసినచో సరిపోయేది

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి.

మౌల్వీ షేర్ అలీ గారు నాకిట్లు తెలిపిరి. ప్రచారము కొరకు ఆంగ్లము నేర్చుకోవాలనే ఆలోచన మాకొకసారి కలిగెను. అల్లాహ్ తఆలా తన ప్రత్యేక శుభముతో ఈ విద్య మాకు నొసంగెననే ఆశ కూడ మాకుండెనని ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. కేవలం ఒకట్రెండు రాత్రులు దుఆ చేసినచో సరిపోయేది. కాని మౌల్వీ ముహమ్మద్ అలీ గారు ఈ పనిలో నిమగ్నమై వున్నారనే ఆలోచన కలిగినది. వారి ఆంగ్లము ప్రశంసలు కూడ పొందుతుంది. కావున మా శ్రద్ధ ఇటు వైపు మరల కలుగలేదు.

(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 2 పుట 357 కథనము నం.395. రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)

## దోపిడీ దారులు పారిపోయిరి

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి.

ఖాజీ ముహమ్మద్ యూసుఫ్ పెశావరి గారు నాకు ఒక ఉత్తరము ద్వారా ఇట్లు తెలిపిరి. నేను ఖ్వాజా కమాలుద్దీన్ గారితో విన్నాను. మౌల్వీ కరమ్ దీన్ భీంవాలె వారి వాజ్యము సందర్భమున ఒకసారి హజ్రత్ గారు బటాలా మార్గమున గుర్దాస్‌పూర్‌నకు బయలు దేరిరి. వారి వెంట

రథములో స్వయముగా ఖ్వాజా గారు, కీ॥ శే॥ మౌల్వీ అహ్సన్ గారు కూర్చొనిరి. మిగతా వ్యక్తులు టాంగాలో వారి వెనుక వస్తుండిరి. యాదృచ్ఛికంగా టాంగాలు చాలా వెనుకబడగా రథము ఒంటరిగా మిగిలిపోయెను. అది రాత్రి సమయము, మేఘాలు కమ్ముకొనెను. నలు వైపులా చిమ్మ చీకటి అలుముకొనెను. వడాలా నుండి బటాలా వైపు రథము ముందుకెళ్ళగా కొందరు దోపిడీదారులు కత్తులు కటార్లు వంటి ఆయుధములు ధరించి దారికి అడ్డుగా నిలిచి, హజ్రత్ గారి రథమును చట్టుముట్టిరి. నువ్వు ముందుకెళ్ళి దాడి చేయుమని ఒకరు మరొకరితో వాదులాడుచుండిరి. కాని దాడి చేయుటకు ఒక్కరు కూడ ముందుకు రాలేదు. ఈ వాదులాటలో కొంత సమయము గడిచిపోయినది. ఇంతలోనే వెనుకబడిన టాంగాలు కూడ అక్కడికి చేరుకొనగా దోపిడిదారులు పారిపోయిరి. ఖాజి గారిట్లు వ్రాసిరి. ఖ్వాజా గారిట్లు చెప్పేవారు. దోపిడీదారులు దాడి చేయుటకు వచ్చినప్పుడు హజ్రత్ గారి నుదుటి నుండి ఒక ప్రత్యేకమైన కిరణము వెలువడుచుండెను. దాని వలన వారి ముఖము ప్రకాశిస్తున్నట్లు నేను తిలకించితిని. నేను విన్నవించుకొను నదేమనగా ఖాదియాన్ నుండి బటాలా వరకు గల రహదారిలో తరచుగా దోపిడి, దొంగలు దోచుకొను సంఘటనలు సంభవించేవి. కాని అప్పుడు అల్లాహ్ తఆలా ప్రత్యేక శక్తి వెలువడినందున దోపిడిదారులు స్వయంగా ఆందోళనకు లోనైరి. తద్వారా ముందుకు వచ్చుటకు ఎవరు సాహసించ లేదు. నేను ఈ సంఘటన వివరములు ఖ్వాజా గారితో అదే రోజులలో పిశావర్‌లో విని వుంటినని ఖాజి గారు తెలిపారు.

*(సీరతుల్ మహ్దీ సంపుటి 1 భాగము 2 పుట 357 కథనము నం.395.*
*రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ. రజి)*

# హజ్రత్ మౌలానా హకీమ్ నూరుద్దీన్ భేర్వీ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు తఆలా అన్హు

26 మే 1908 తేదీన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత 27 మే తేదీన వారి స్థానములో మొదటి ఖలీఫా (ఉత్తరాధికారి)గా వీరు ఎన్నికైరి. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అందరికంటే మంచి మిత్రులు, అందరికంటే ఇష్టమైన, అందరికంటే గొప్ప అభిమానులు. అందరికంటే ఎక్కువ విధేయులు, అందరికంటే ఎక్కువ ధన త్యాగము చేయువారు, అందరికంటే ఎక్కువ సహాయము చేయువారు.

అహ్మదియ్య సంస్థ వ్యవస్థాపకులు అవతార ప్రకటన చేసినప్పుడు వారు సదా ఇట్లు దుఆ చేసేవారు. يَارَبِّ مَنْ اَنْصَارِیْ يَارَبِّ مَنْ اَنْصَارِیْ అనగా ఓ అల్లాహ్! నాకప్పగించిన ఈ గొప్ప కార్యములో నాకు ఎవరు సహాయము చేయుదురు. అప్పుడు అల్లాహ్ తఆలా కశ్మీర్ నుండి హజ్రత్ హకీమ్ మౌలానా నూరుద్దీన్ రజియల్లాహు అన్హు వంటి మహా గొప్ప వ్యక్తిని పంపించెను.

ఈ విషయమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఆస్థానము నుండి నేను అవతరించబడి నప్పటి నుండి, సంపూర్ణ జీవనుడు, స్వయంభువుడైన అల్లాహ్ తఆలా తరపున నేను బ్రతికించబడి నప్పటి నుండి ధర్మము కొరకు ప్రత్యేక సహాయకుల

పట్ల ఆసక్తి కలిగి వున్నాను. దాహము కలిగిన వ్యక్తికి నీటి పట్ల వున్న ఆసక్తి కంటే ఎక్కువ ఈ ఆసక్తి నాకుంది. రాత్రింబవళ్ళు నేను అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించుచు ఇట్లు వేడుకునే వాడిని. ఓ అల్లాహ్! నా సహాయకులెవరు. నేను ఒంటరి వాడను, శక్తి హీనుడను. దుఆ కొరకు పదే పదే చేతులు లేపగా ఆకాశమంతా నా దుఆతో నిండిపోయినప్పుడు అల్లాహ్ తఆలా నా విన్నపమును, దుఆను ఆమోదించెను. సకల లోకాల సంరక్షకుని కరుణ ఉప్పొంగింది. కనుక అల్లాహ్ తఆలా నాకు ఒక వినమ్రుడైన, సత్యమైన వ్యక్తిని ప్రసాదించెను. అతడు నా సహాయకులలో ఉత్తముడు. నా వినమ్రులైన మిత్రులలో విశిష్టుడు. ధర్మము విషయములో నాకు మిత్రునిగా వున్నాడు. అతని కాంతివంతమైన లక్షణముల వలె అతని పేరు నూరుద్దీన్. అతడు భేర గ్రామములో జన్మించగా ఖురైషీ హాష్మి వంశమునకు చెందినవాడు. ఇస్లాం నాయకులు, సత్యస్వభావికులైన తల్లిదండ్రుల సంతానము. అతడు నాకు లభించడంతో తెగిపోయిన నా శరీర అవయవము తిరిగి లభించినట్లు అనిపించినది. హజ్రత్ ఫారూఖ్ రజియల్లాహు అన్హు లభించినందుకు మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు లభించిన ఆనందమే నాకు లభించినది.

అతడు నా వద్దకు వచ్చి, నాతో భేటి అయినప్పుడు నా చూపు అతనిపై పడ్డప్పుడు నా అల్లాహ్ తఆలా సంకేతములలో అతడొక సంకేతమని నాకు అర్థమైనది. నేను వరుసగా చేసిన దుఆల ఫలితమే ఇదని నాకు నమ్మకము కలిగెను. అల్లాహ్ తఆలా ఎన్నుకొనిన దాసులలో అతడొకడని నాకు నా వివేకము తెలిపెను."

*(ఆయినా కమాలాతె ఇస్లాం-రూహానీ ఖజాయిన్*
*సంపుటి 5 పుట 581, 582 అరబీ అనువాదము,*
*హయాతె నూర్ అధ్యాయము:3 పుట:113)*

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ధన త్యాగములు, వారి విధేయతను ఎంతో ప్రసంశించారు. నా సంఘములోని ప్రతి వ్యక్తి

నూరుద్దీన్ అయినచో ఎంత బాగుండునని వారు తమ కోరికను వెల్లడించిరి. వారి పుణ్యము, నిష్టాపరత, మంచితనమును చూచి జమాఅత్ విశ్వాసులందరు ఏకగ్రీవంగా వారిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు మొదటి ఖలీఫాగా ఎన్నుకొనిరి.

పవిత్ర ఖుర్ఆన్, హదీస్, ఇస్లామీ విద్యలలో వారొక గొప్ప విద్వాంసులు, మంచి వాదకులు. వీటికి తోడు వారొక నిపుణులైన వైద్యులు కూడ. భారత దేశమంతటా వారి వైద్యము ప్రాచుర్యం పొందెను. అందుకే మహారాజా జమ్ము వారిని తమ ప్రత్యేక వైద్యులుగా నియమించుకొనిరి. ఆ కాలములో వారికి వేలాది రూపాయల ఆదాయము లభించేది. మౌల్వీ గారు! మీరు ప్రపంచమును చాలా చూశారు. ఇక ఇక్కడే వుండండని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్నప్పుడు ఈ ఆదేశము మేరకు వారు ఖాదియాన్‌లోనే వుండి పోయిరి. అనంతరం తమ స్వగ్రామమును కన్నెత్తి చూడలేదు.

వారికి అల్లాహ్ తఆలాపై వున్న నమ్మకము, అల్లాహ్ తఆలాతో వున్న సంబంధమును సామెతలుగా చెప్పుకుంటారు. వారు అల్లాహ్ తఆలాపై అమితంగా నమ్మకము కలిగి వుండిరి. నాతో అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా వ్యవహరిస్తాడని వారు స్వయంగా చెప్పుకునేవారు.

వారు చేపట్టిన పెద్ద పెద్ద కార్యములలో ఒకటి ఖిలాఫత్‌ను స్థిరపచడం. వారు ఖలీఫా అయిన తర్వాత అనతి కాలములోనే మనో కోరికలలో నిమగ్నమైన ఒక పక్షము ఖిలాఫత్‌ను పునాదులతో సహా పెకిలి వేయడానికి, దాని కోటను నేల మట్టం చేయడానికి సర్వ శక్తులతో కుట్రలు పన్నెను. కాని వారు అటువంటి వ్యక్తులపై గర్జించి ఖిలాఫత్‌నకు సుస్థిరత ప్రసాదించిరి. ఇందుకు వారు ప్రపంచ చివరి కాలము వరకు స్మరించ బడుదురు. వారికి అల్లాహ్ తఆలాపై వున్న నమ్మకము, అల్లాహ్ తఆలాతో వారికి వున్న సంబంధమును సూచిస్తున్న పలు సంఘటనలు ఇక్కడ పొందుపర్చబడినవి.

## దైవ స్వప్నము వలన కశ్మీర్ పర్యటన

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఒక దైవ స్వప్నము వలన కశ్మీర్ పర్యటనకు బయలు దేరిరి. ఈ విషయమును తెలుపుచు వారిట్లనిరి.

"హుజూర్ (అనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం) హాస్యించిరి. నువ్వు కశ్మీర్ చూడాలనుకుంటున్నావా? అని నన్ను ప్రశ్నించిరి. ఓ రసూలుల్లాహ్! అవునని నేను బదులిచ్చితిని. ఇలా చెప్పి హుజూర్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వెళ్ళిపోయిరి. వారిని నేను వెంబడించాను. బాన్హాల్ మార్గమున వారు కశ్మీర్ వెళ్ళారు."

*(హయాతె నూర్ అధ్యాయము:2 పుట:97)*

## భయముతో నా రంగు మారిపోయెను

పవిత్ర నగరము మదీనాలో వున్నప్పటి ఒక సంఘటనను తెలుపుచు హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"షాహ్ అబ్దుల్ ఘనీ గారి వద్ద నేను చదువుకుంటున్నప్పుడు ఒక రోజు ఏదో ఒక కారణము వలన జుహర్ నమాజ్ జమాఅత్‌తో నాకు లభించ లేదు. జమాఅత్ ముగిసెను. ఏదో ఒక కారణముతో నేను చేరు కోలేక పోయాను. ఇదొక పెద్ద క్షమించరాని పాపమని నేను భావించితిని. భయముతో నా రంగు మారిపోయెను. అక్కడొక కరుణామయ ద్వారముండెను. దానిపై ఈ సూక్తి వ్రాసి యున్నది.

قُلْ يٰعِبَادِيَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰٓى اَنْفُسِهِمْ لَا تَقْنَطُوْا مِنْ رَّحْمَةِ اللّٰهِ ؕ
اِنَّ اللّٰهَ يَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا ؕ اِنَّهٗ هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ۔

(అజ్జుమర్–39:54) అనగా నీవు ఇట్లనుము. ఓ నా దాసులారా! తన ప్రాణాలకు అన్యాయము చేసిన వారు అల్లాహ్ అనుగ్రహముతో నిరాశపడరాదు. సర్వ పపాములను అల్లాహ్ నిశ్చయముగా క్షమించగలడు. నిశ్చయముగా అతడే క్షమాగుణ ప్రపూర్ణుడు. పరమ కారుణ్యమూర్తి.

నేను దీనిని చదివినను చాలా భయపడుతు, ఆందోళనకు గురగుచు మస్‌జిద్‌లోకి ప్రవేశించాను. చాలా భయపడితిని. నేను మెంబర్, పవిత్ర గది మధ్యకు చేరి నమాజ్ చదవడం మొదలు పెట్టగా రుకులో నాకొక ఆలోచన గట్టిగా వచ్చినది. అదేమనగా సరియైన హదీసులో مَابَيْنَ بَيْتِيْ وَمِنْبَرِيْ رَوْضَةٌ مِنْ رِيَاضِ الْجَنَّةِ వచ్చినది. (అనగా నా గృహము మరియు నా మెంబరుకు మధ్యలో స్వర్గపు తోటలలోని ఒక తోట వున్నది.) స్వర్గములో కోరిన ప్రతిది లభించును. కావున ఓ అల్లాహ్! ఈ నా తప్పిదమును క్షమించమని నేను దుఆ చేసితిని."

*(మిర్ఖాతుల్ యఖీన్ ఫీ హయాతి నూరుద్దీన్ రచన: అక్బర్ శాహ్ ఖాన్ నజీబ్ ఆబాది పుట:125,126)*

## రెండు సజ్దాల మధ్యన ముఖత్తిఆత్‌ల విశాల జ్ఞానము నొసంగబడెను

హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మీసహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు స్వయముగా ఇట్లనిరి.

కశ్మీర్‌లో మౌల్వీ అబ్దుల్ ఖుద్దూస్ గారొకరుండేవారు. వారు చాలా మంచి ఆధ్యాత్మిక వ్యక్తి. నేను వారిని ఆధ్యాత్మిక సోదరునిగా భావించేవానిని. ఎందుకనగా వారు షాహ్‌జీ అబ్దుల్ ఘనీ గారి అభిమానిగా వుండిరి. నేను సైతం షాహ్ గారి అభిమానిగా వుండేవాడిని. వారికి నా పట్ల ప్రత్యేక అనురాగముండెను. వృద్ధాప్య బలహీనతను లెక్క చేయకుండా తిర్మిజి పాఠము చదువుకొనుటకు నా ఇంటికి వచ్చేవారు. నేను సత్య స్వప్నములో

ఇట్లు చూచితిని. వారు చాలా మంది చిన్న పిల్లలను ఎత్తుకొని వున్నారు. నేను ఒక్క సారిగా ఆ పిల్లలను నా చేతిలో తీసుకొని అక్కడి నుండి వెళ్ళిపోయాను. మీరెవరని ఆ పిల్లలను నేను మార్గమధ్యములో అడిగితిని. మా పేరు కాఫ్,హా,యా,ఐన్,సీన్ అని వారు బదులిచ్చిరి. నేను నా ఈ స్వప్నమును చాలా ఆశ్చర్యముతో చూచేవాడిని. నేను హజ్రత్ మిర్జా గారి శిష్యునిగా మారినప్పుడు ఈ స్వప్నమును వారికి తెలిపితిని. మీకు దీని విద్య నేర్పబడును, ఆ పిల్లలు దేవదూతలని వారు సమాధానము చెప్పిరి. ధరమ్ పాల్ "తర్కె ఇస్లాం" అనే పుస్తకము రచించినప్పుడు అంతకు ముందే నాకొక స్వప్నము వచ్చెను. అందులో అల్లాహ్ తఆలా నాతో ఇట్లనెను. "ఎవరైనా పవిత్ర ఖుర్ఆన్ సూక్తి గురించి నిన్ను అడిగినచో అప్పుడు అది నీకు తెలియనిచో, ప్రశ్నించేవాడు పవిత్ర ఖుర్ఆన్‌ను తిరస్కరించువాడైనచో మేము స్వయముగా ఆ సూక్తి గురించి నీకు తెలిపెదము." ధరమ్ పాల్ పుస్తకము వచ్చినప్పుడు దానికి సమాధానము వ్రాయు అనుగ్రహము అల్లాహ్ తఆలా నాకు ప్రసాదించెను. ముఖత్తిఆత్ అక్షరములపై విమర్శ వరకు చేరుకొన్నప్పుడు ఒక రోజు మగ్రిబ్ నమాజులో రెండు సజ్దాహ్‌ల మధ్యలో నేను ఓ అల్లాహ్! ఇతడు పవిత్ర ఖుర్ఆన్‌ను తిరస్కరించు వాడే. ఇతడు నా సమక్షములో లేకున్నను ముఖత్తిఆత్ గురించి ప్రశ్నిస్తున్నాడు. అని మాత్రమే నేను ఆలోచించితిని. తక్షణమే అనగా రెండు సజ్దాహ్‌ల మధ్యనే అతి కొద్ది సమయములోనే ముఖత్తిఆత్‌ల గురించి నాకు విశాల జ్ఞానం నొసంగబడెను. అందులోని కొంచెం మాత్రమే నేను రిసాల నూరుద్దీన్‌లో ముఖత్తిఆత్ సమాధానములో వ్రాసినాను. దానిని వ్రాసి నేను స్వయంగా ఆశ్యర్యానికి గురైనాను."

*(మిర్ఖాతుల్ యఖీన్ ఫీ హయాతి నూరుద్దీన్ పుట:172,173)*

**అల్లాహ్ తఆలా మీకు మరో కుమారుణ్ణి ప్రసాదించును**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

నాకొక సోదరి వుండిరి. వారి ఒక కుమారుడు విరోచనాల వ్యాధికి గురై మృతి చెందెను. అనంతరం కొన్ని రోజులకు నేను వారింటికి వెళ్ళితిని. నేనిచ్చిన ఔషధముతో విరోచనాలున్న రోగికి స్వస్థత కలగడం వారు చూశారు. అప్పుడు వారు నాతో ఇట్లనిరి. నా సోదరుడా! మీరు వచ్చినచో నా కుమారుడు బ్రతికుండేవాడు. బదులుగా నేను వారికిట్లు చెప్పితిని. నీకొక కుమారుడు జన్మించును. విరోచనాల వ్యధితో నా సమక్షమున మరణించును. కావున వారు గర్భము దాల్చిరి. అనతంరం మంచి అందమైన బాలుడు జన్మించెను. అతడు విరోచనాల వ్యాధికి గురైనప్పుడు వారికి నా మాట గుర్తుకు వచ్చెను. సరే దుఆ అయినా చెయ్యండని ఆమె నాకు చెప్పెను. ఆమెకు నేనిట్లు సందేశము పంపితిని. అల్లాహ్ తఆలా ఇతనికి బదులు మీకు మరొక కుమారుడు ప్రసాదించును. కాని ఇతనిని ఇప్పుడు పోనివ్వు. కావున ఆ బాలుడు మృతి చెందెను. అతని తర్వాత మరో కుమారుడు వారికి జన్మించెను. అతడు ఇప్పటి వరకు బ్రతికి వున్నాడు. సంపాదిస్తున్నాడు. ఇది దైవ ప్రకోపము.

*(మిర్ఖాతుల్ యఖీన్ ఫీ హయాతి నూరుద్దీన్ పుట:199)*

## అల్లాహ్ తఆలా మెరుగైన ప్రతిఫలమిచ్చును

హజ్రత్ ఖలీఫతుల్ మీసహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

నా కుమారులు అనేకులు మృతి చెందారు. ఒక కుమారుడు మరణించినప్పుడు అతనిలో ఏదో లోపము వుండవచ్చును, అల్లాహ్ తఆలా అతని కంటే మెరుగైన ప్రతిఫలమిచ్చునని నేను భావించేవాడిని. అల్లాహ్ తఆలా కరుణ పట్ల నిరాశ చెందుట అవిశ్వాసుల పని. అల్లాహ్ తఆలా వరములను గౌరవించనప్పుడు అవి దూరమగును. కృతఘ్నత వల్లనే అల్లాహ్ తఆలా వరములు దూరమగును. కావున ఒక వరము దూరమైనప్పుడు మానవుడు నిరాశ చెందకూడదు.

*(మిర్ఖాతుల్ యఖీన్ ఫీ హయాతి నూరుద్దీన్ పుట:207)*

## డిప్లొమా మీద నమ్మకము లేదు

హజ్రత్ ఖలీఫతుల్ మీసహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

డిప్లోమా లేదా పట్టాపై నమ్మకము పెంచుకొనుట కూడ ఒక రకమైన అన్యారాధనే. పిండ్దాద్నఖాన్ గ్రామములో నేను ఉపాధ్యాయుని గా వున్నప్పుడు పాఠశాలల అధికారి అయిన ఒక వ్యక్తి ఒక సారి నీకు డిప్లోమా వలన గర్వమున్నదని నాతో అన్నాడు. డిప్లోమా తీసుకొని రా అని నేను నా మనిషికి చెప్పాను. ఎందుకనగా ఇతడు దేవునిగా భావిస్తున్న ఒక డిప్లోమా మా వద్ద కూడ వున్నది. అతడు తీసుకొచ్చిన తర్వాత దానిని నేను ముక్కలు ముక్కలు చేసి వేసితిని. ఆ వ్యక్తి అత్యంత ఆశ్చర్యానికి గురయ్యెను. మీరు ఉద్వేగానికి లోనైతిరా? అని అతడు నన్ను అడిగెను. లేదని నేను తెలిపితిని. ఏదైనా ఆపదలో వున్నారా? అని అతడు మరల నన్ను ప్రశ్నించెను. లేదని నేను చెప్పిన అనంతరం ఇట్లు బదులిచ్చితిని. మీరు దీనిని గర్వ కారణము, ఆదాయ మార్గముగా భావించితిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ వస్తువులపై నాకు నమ్మకము లేదని దీనిని నేను ముక్కలు ముక్కలు చేశాను.

*(మిర్ఖాతుల్ యఖీన్ ఫీ హయాతి నూరుద్దీన్ పుట:209)*

## దైవ పిలుపు

హయాతె నూర్ పుస్తక రచయిత గౌ॥ అబ్దుల్ ఖాదిర్ గారు ఇట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా తరపున భోజనము తినిపించు ఒక సంఘటన గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనే వారని నా సోదరులు గౌ॥ హకీమ్ ముహమ్మద్ సిద్దీఖ్ గారు మియాని, జిల్లా సర్గోధా నివాసులు తెలిపేవారు.

ఒక సారి ఉపాధ్యాయున్ని అన్వేషిస్తు స్వదేశము నుండి నేను

చాలా దూరము చేరుకుంటిని. మూడు రోజులు ఆకలితో వున్నను ఎవరిని యాచించలేదు. మగ్రిబ్ సమయమున నేనొక మస్‌జిద్‌లోకి ప్రవేశించాను. కాని అక్కడు నన్ను ఎవరు అడగలేదు. నమాజ్ చేసుకొని అందరు వెళ్లిపోయిరి. నేను ఒంటరిగా వున్నప్పుడు బయట నుండి నూరుద్దీన్! నూరుద్దీన్! నూరుద్దీన్! త్వరగా వచ్చి ఈ భోజనము తీసుకో అని నన్ను పిలిచినట్లు పిలుపు వచ్చినది. నేను వెళ్లగా ఒక పాత్రలో అతి రుచికరమైన భోజనము వుండెను. నేను తీసుకొంటిని. అల్లాహ్ తఆలా పంపినట్లు నాకు నమ్మకమున్నందున ఈ భోజనము ఎవరు పంపినారని నేను అడగ లేదు. నేను పుష్టిగా భుజించి పాత్రలను మస్‌జిద్‌లోని ఒక గోడకున్న కొయ్యకు వేలాడదీసితిని. ఎనిమది, పది రోజుల తర్వాత నేను తిరిగి రాగా ఆ పాత్రలు అక్కడ అలాగే వేలాడబడుచుండెను. తద్వారా గ్రామములోని ఎవరు భోజనము పంపించలేదని, అల్లాహ్ తఆలాయే స్వయముగా పంపించాడని నాకు నమ్మకము కలిగెను.

*(హయాతె నూర్ ప్రథమ అధ్యాయము రచన*
*అబ్దుల్ ఖాదిర్ సౌదాగర్‌మల్ పుట:24,25)*

## వర్షం ఆగుట కొరకు దుఆ

గౌ॥ చౌద్రి గులాం ముహమ్మద్ గారు బి.ఏ. ఇట్లనిరి.

"1909 సం॥లో వర్షా కాలములో ఒక సారి వరుసగా ఎనిమిది రోజులు వర్షము కురిసెను. తద్వారా ఖాదియాన్‌లోని చాలా గృహములు పడిపోయెను. కీ॥ శే॥ హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు ఖాదియాన్ శివారులో ఒక భవనము నిర్మించగా అది కూడ కూలిపోయెను. ఎనిమిదవ లేక తొమ్మిదవ రోజు జుహ్ర్ ప్రార్థన తర్వాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. పవిత్ర ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో ఒక్క సారి మాత్రమే

చేసిన దుఆ నేడు నేను చేశాను. దుఆ సమయమున కుండ పోత వర్షము కురుస్తుండెను. అనంతరం వర్షము ఆగి పోయెను. అసర్ నమాజ్ సమయమున మేఘాలు పూర్తిగా మాయమై ఎండ కొడుతుండెను."

*(హయాతె నూర్ అధ్యాయము:6 పుట:440-441)*

## దైవ సహాయపు రెండు విచిత్ర సంఘటనలు

హయాతె నూర్ పుస్తక రచయిత గౌ॥ అబ్దుల్ ఖాదిర్ గారు సాబిఖ్ సౌదాగర్‌మల్ ఇట్లు వ్రాశారు.

"భూపాల్‌లో వారికి అనేక విచిత్ర సంఘటనలు ఎదురైనవి. వాటిలోని వైద్యమునకు సంబంధించిన రెండు సంఘటనలు ఎంతో చెప్పుకోదగ్గవి. మొదటి సంఘటన ఇట్లు గలదు. ఒక సారి తమకు ఎల్లప్పుడు ధరించే అలవాటు వున్న రెండు మంచి విలువైన సద్రీలు కుట్టించుకొనిరి. వాటిలోని ఒకటి దొంగలించబడెను. ఈ సంఘటనను జల్సా సాలానా ఖాదియాన్ 1913 సం॥లో ప్రసంగిస్తుండగా వారిట్లు తెలిపిరి.

"విద్యార్థి కాలములో నేను ఒక సారి మంచి నాణ్యతగల వస్త్రము తీసుకొని రెండు సద్రీలు కుట్టించుకొని, వాటిని దండెము వేసితిని. కాని ఒక దానిని ఎవరో దొంగలించెను. అది దొంగలించబడినందున అల్లాహ్ తఆలా కృపానుసారము నా హృదయములో నాకు ఎలాంటి బాధ కలుగ లేదు. దీని కంటే ఉత్తమమైనది అల్లాహ్ తఆలా ప్రసాదించదలచెనని నేను భావించితిని. అప్పుడు నేను మనస్ఫూర్తిగా ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్ చదివితిని. సహనము పాటించినందుకు కృతజ్ఞతగా రెండవ దానిని అవసరమున్న వ్యక్తికి దానము చేశాను. ఈ సంఘటన గడిచిన కొన్ని రోజుల తర్వాత నగరములోని ఒక ధనవంతునికి సోజాక్ అనే వ్యాధి సోకెను. (ఈ వ్యాధిలో మండుచున్న చీముతో కూడిన మూత్రము

వచ్చును.) నాకు తెలిసిన ఒకరితో అతడిట్లనెను. ఎక్కువ ప్రసిద్ధి చెందని వైద్యుణ్ణి నా వద్దకు తీసుకొని రా! తద్వారా అతడు చెప్పిన ఔషధమును నేను స్వయముగా సిద్ధము చేసుకుందును. అతడు నా వద్దకు వచ్చి నన్ను తీసుకొని పోయెను. నేను విని ఇదేమి బాధ కాదు. ఇది సద్రి (హాఫ్ కోట్) అని తెలిపితిని. నేను అక్కడికి చేరుకున్నప్పుడు అతడు తన తోటలో కూర్చొని వుండెను. నేను అతని వద్ద కుర్చిపై కూర్చొంటిని. అతడు తన పరిస్థితి వివరించి నేను స్వయంగా సిద్ధము చేసుకోగలిగే ఔషదము సూచించమని చెప్పెను. మేము కూర్చున్న చోట ఒక అరటి పండు చెట్టు వుండెను. ఐదు తులాల అరటి పండు నీటిలో ఒక మాష రసము కల్మీ (ఔషధం) కలిపి సేవించండని నేను సూచించాను. అతడు వెంటనే అలా చేసెను. ఎందుకనగా షూర కూడ వుండెను. తను స్వహస్తముతో మందు చేసుకొని త్రాగెను. నేను వెళ్లిపోతిని. రెండవ రోజు నేను వెళ్లగా అతడు నాతో ఇట్లనెను. నేను ఒక్కసారి చేసుకొని త్రాగగానే వ్యాధి నయమైనది. ఇప్పుడు అవసరం లేదు. ఈ అవకాశము అల్లాహ్ తఆలా స్వయముగా కరుణించి కల్పించెనని, తాను స్వయముగా ఈ చికిత్స వైపు నా శ్రద్ధ మళ్లించెనని నాకు తెలుసు. కావున నేను మరల వెళ్లిపోతిని. కాని అతడు నా మిత్రుణ్ణి పిలిపించుకొని ఎంతో విలువైన ప్రత్యేక దుస్తులతో పాటు చాలా నగదు నా కొరకు పంపించెను. అతడు నా వద్దకు తీసుకొని రాగా ఇది అదే సద్రి అని నేను అతనికి తెలిపితిని. ఈ సద్రి సమస్య ఏమిటని అతడు ఆశ్చర్యానికి లోనయ్యెను. చివరికి జరిగిన సంఘటన మొత్తం అతనికి తెలిపి ఇట్లంటిని. ఇంత విలువైన ఇటువంటి ప్రత్యేక దుస్తులు మేము ధరించము, వీటిని దుకాణములో విక్రయించుము, కనుక అతడు చాలా మంచి ధరలో విక్రయించెను. ఎంత నగదు లభించెననగా ఇప్పుడు హజ్ తప్పనిసరి అయ్యెను. ఇప్పుడు హజ్ అనివార్యమైనందున మేము హజ్‌కు వెళుతున్నామని నేను అతడికి చెప్పితిని. సారాంశమేమనగా అల్లాహ్ మార్గములో వినియోగించిన వానికి ఎన్నడు నష్టము కలుగదు.

కాని ఇందులో దురుద్దేశముండకూడదు. అల్లాహ్ తఆలా మాత్రమే దృష్టియందుండవలెను. అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశించవలెను, అతని సృష్టి పట్ల ఔదార్యముండవలెను.”

రెండవ సంఘటన ఇట్లు గలదు. తీవ్రమైన జ్వరము వలన ప్రమాదకరంగా నోటి నుండి ఉమ్ము కారడం మొదలయ్యెను. అందులో దుర్వాసనతో కూడిన నల్లటి నీరు కూడ ప్రవహిస్తుండెను. మీ మాతృ దేశము సమీపములో వున్నచో మీరు సత్వరమే వెళ్ళిపోండని ఒక వైద్యుడు ఫర్జంద్ అలీ నాకు సూచించెను. కారుతున్న ఈ నీటితో తప్పించుకొనుటకు మరో మార్గము లేదు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

“విద్యార్థుల అధికారి మంచి స్వభావికులైన ఒక సజ్జనుడు సాయంత్రము నా వద్దకు వచ్చి ఇట్లనెను. నేను వృద్ధుడను. నా నోటి నుండి ఉమ్ము వస్తుంటుంది. ఇఫ్తార్ సమయమున తినుటకు ఏదేని వస్తువు చెప్పండి. మురబ్బ, బనారసి ఉసిరి, యాలకుల గింజ, దాల్ చీనీ చక్కతో ఇఫ్తార్ (భోజనం) చేయండి. వారీ మందు తెలుసుకొని వెళ్ళిపోయిరి. వెంటనే తిరిగి వచ్చి ఒక పల్లెములో మురబ్బ, చాలా యాలకులు, దాల్ చీనీ చక్క తీసుకొని వచ్చి నా ముందు పెట్టి మీ నోటి నుండి కూడ ఉమ్ము కారుతుంది. కావున మీరు కూడ తినండి అని చెప్పిరి. ఒకట్రెండు తినగా కొన్ని నిమిషముల కొరకు కారడం ఆగిపోయెను. మరల నీరు కారినప్పుడు మరొకటి తిన్నాను. ఎన్ని తిన్నానో నాకు గుర్తు లేదు. ఇషా తర్వాత చాలా వరకు ఆగి పోయెను. కావున నేను మాతృ దేశానికి వెళ్లే బదులు మక్కా మదీనాకు ప్రయాణించా లని సంకల్పించితిని.”

*(హయాతె నూర్ అధ్యాయము:1 పుట:46-48)*

## రైలు బండి కిరాయి లభ్యత విచిత్ర మహిమ

ఒక తక్షణ అవసరము నిమిత్తం వారు ప్రయాణము కొరకు ఎలాంటి సన్నాహాలు చేసుకోకుండానే ప్రయాణించే వారు. అలాంటి

సమయమున వారి వద్ద డబ్బులు కూడ వుండేవి కావు. కాని తన అవసరములన్నిటిని అల్లాహ్ తఆలా స్వయముగా తీర్చునని వారికి తమ పోషకుడైన అల్లాహ్ తఆలాపై పూర్తి నమ్మకముండేది. అనేక సార్లు ఇలా జరిగినది. ఇటువంటి ఒక సంఘటనను వారు తెలుపుతు ఇట్లనిరి.

"నాకు మిత్రులైన ఒకరు మలిక్ ఫతహ్ ఖాన్ గారు అశ్వముపై స్వారి చేస్తూ నా వద్దకు వచ్చి, ఇట్లనిరి. లార్డ్ లిటన్ ఢిల్లీలో సమావేశము ఏర్పాటు చేస్తున్నందున నేను రావల్పిండి వెళ్తున్నాను. పెద్ద పెద్ద నాయకులు ఢిల్లీ ఆహ్వానించబడగా చిన్న చిన్న నాయకులను రావల్పిండి ఆహ్వానించారు. అదే తేదీలలో రావల్పిండిలో సమావేశము జరుగును. కావున మమ్ములను రావల్పిండి రమ్మన్నారు. నేను కూడ సమావేశములో పాల్గొనదలచినానని నేను వారి చెవులో నెమ్మదిగా చెప్పాను. ఈ అశ్వముపై మీరు స్వారి కాగలరని వారు నాకు చెప్పిరి. అప్పుడు నా వద్ద వున్నటువంటి రోగులు అలాగే కూర్చొని వుండిరి. నేను కుటుంబ సభ్యులకు కూడ తెలుపకుండా వెంటనే స్వారి ఎక్కి బయలు దేరితిని. ఫతహ్ ఖాన్, నేను ఇద్దరము జిహ్‌లుమ్ చేరుకోగా అక్కడ రైలు బండి వుండెను. స్వర్గీయ మలిక్ ఫతహ్ ఖాన్ గారు రావల్పిండి వెళ్లిపోగా నేను ఢిల్లీ వెళ్తానని చెప్పితిని. నా దుస్తులు చాలా మాసిపోయెను. కావున నేను నా దుస్తులు విడిచి మలిక్ హాకిమ్ ఖాన్ జిహ్‌లుమ్ తహ్‌సీల్దార్ గారి పైజామా, తలపాగా, కోట్ ధరించితిని. కాని లోపల చొక్కా లేకుండెను. నేను విహారానికి బయలు దేరి జిహ్‌లుమ్ స్టేషన్ చేరుకొంటిని.

లాహోర్ వెళ్లుటకు మూడవ తరగతి కిరాయ ఎంత అగునని నేను ఒకరిని అడిగితిని. పదిహేను అణాలు అని తెలిసెను. ఆ కోట్‌లో చూడగా సరిగ్గా పదిహేను అణాలుండెను. కనుక నేను టికెట్ తీసుకొని లాహోర్ చేరుకొంటిని. ప్రజలు ఢిల్లీ సమావేశానికి వెల్తున్నందున ఇక్కడ చాలా మంది వుండిరి. టికెట్ లభించడం కష్టముగా కనిపిస్తుండెను. నా కీసలో డబ్బులు సైతం లేకుండెను. ఒక వ్యాధి చికిత్స గురించి వైద్య

సలహా ఇచ్చినందున స్టేషన్‌లో నాకు పరిచయమున్న ఒక పాస్టర్ కలిసెను. వారి పేరు గోలక్ నాథ్. టికెట్ లభించడం చాలా కష్టమే అంటూ మీరెక్కడికి వెళ్తున్నారని వారు నన్ను అడిగిరి. నేను ఢిల్లీ వెళ్తున్నానని వారికి చెప్పితిని. నేను వెళ్లి టికెట్ తీసుకొస్తానని చెప్పి వారు వెళ్లిపోయిరి. కావున వారు త్వరలోనే ఢిల్లీకి ఒక టికెట్ తీసుకొచ్చి నాకిచ్చిరి. నేను వారితో టికెట్ తీసుకొని డబ్బులు ఇవ్వడానికి కీసలో చెయ్యి పెట్టగా మీరు నన్ను అవమానించకండి, నన్ను క్షమించండి, నేను దీని డబ్బులు తీసుకోను, నేను కూడ ఢిల్లీకే వెళ్లున్నాను, మార్గమధ్యలో చూసుకొందామని వారనిరి. నేను ప్రయాణములో వారిని వెతుకుటకు ప్రయత్నించాను. కాని వారు నాకు కనిపించలేదు. ఢిల్లీ స్టేషన్‌లో కూడ అన్వేషించినను వారు నాకు తారస పడలేదు."

*(హయాతె నూర్ అధ్యాయము:2 పుట 86-87)*

## మేమెన్నడు కష్టములకు తలొగ్గము

హయాతె నూర్ రచయిత మాజీ వ్యాపారస్తులు అయిన గౌ॥ అబ్దుల్ ఖాదిర్ గారు ఇట్లు తెలిపిరి.

జమ్మూ పరిపాలనలో వారు ఒక మంచి వేతనము పొందడంతో పాటు సంవత్సరములో అనేక సార్లు విలువైన బహుమతులు, కానుకలు సైతం పొందేవారని ఇంతకు ముందు కూడ తెలుపనైనది. కాని వారు నగదును మొత్తం విద్యార్థులు, వితంతువులు, అనాథలు, అవసరమున్న ఇతరుల మేలు, ప్రగతి కొరకు వినియోగించేవారు. తాము మాత్రము అల్లాహ్ తఆలాపై నమ్మకముతో జీవితము గడిపేవారు. జమ్మూలో హాకిమ్ నామము గల ఒక హిందూ దుకాణాదారుడుండెను. అతడిట్లనెను. మీరు ప్రతి నెల కనీసం ఒక వంద రూపాయలు మిగిలించుకొని కూడబెట్టుకోండి. ఎందుకనగా ఇక్కడ కొన్ని సార్లు అకస్మాత్తుగా కష్టములు వచ్చును. ఇటువంటి

ఆలోచనలకు ఆస్కారమిచ్చుట అల్లాహ్ తఆలా పట్ల అపనమ్మకమని, ఇన్ షా అల్లాహ్ మేము ఎన్నడు కష్టములకు తలొగ్గమని వారు ఎల్లప్పుడు అతనికి సమాధానమిచ్చేవారు. ఉద్యోగము నుండి వారిని తొలగించబడిన ఉత్తర్వు అందిన రోజు అదే దుకాణాదారుడు వారి వద్దకు వచ్చి బహుశః నేడు మీకు నా ఉపదేశము గుర్తుకు రావచ్చునని అనెను. నేనింతకు ముందు మీ ఉపదేశమును లెక్క చేయనట్లే నేడు కూడ లెక్క చేయడం లేదని వారు బదులిచ్చిరి. అతడు వారితో ఇంకా మాట్లాడుతుండగానే ఈ నెలలో మీరు పని చేసిన రోజుల వేతనమని 480/- రూ॥ ఉత్తుర్వుతో పాటు తీసుకొచ్చి ఇవ్వబడెను. "నూరుద్దీన్ మీపై ఏదైనా వాజ్యము వేస్తుండెనా" అని ఆ దుకాణాదారుడు వచ్చిన అధికారులను దూషించెను. అతని కోపము ఇంకా చల్లారక ముందే ఒక రాణి గారు తమ స్వంత ఖర్చుల డబ్బులను అధిక మొత్తంలో పంపించిరి. మా దగ్గర ఇప్పుడు ఇన్ని రూపాయలు మాత్రమే వున్నాయి లేనిచో ఇంకా ఎక్కువ పంపే వారమని క్షమాపణ కోరిరి. ఆ నగదును చూసి ఆ దుకాణాదారుడికి మరింత కోపము వచ్చెను. అప్పుడు ఒక లక్ష 95 వేల రూ॥ల అప్పు వారిపై వుండెను. ఈ అప్పు గురించి అతనికి తెలిసి వుండెను. ఈ అప్పు వైపు సంజ్ఞ చేస్తూ మీరు సుమారు పావు తక్కువ రెండు లక్షల రూ॥ల అప్పు చెల్లించవలసి వుంది. వారికి సంతృప్తి కలగనిదే మిమ్ములను ఎలా వెళ్లనిస్తారు ? అని అడిగెను. అతడింకా తన మాట ముగించుకోకముందే ఋణమిచ్చిన వారికి సంబంధించిన ఒక వ్యక్తి వచ్చి చాలా వినయముగా చేతులు కట్టుకొని నిలబడి ఇట్లనెను. నాకిప్పుడే టెలిగ్రామ్ అందినది. నా యజమాని నన్ను ఇట్లు ఆదేశించారు. "మౌల్వీ గారు వెళ్తున్నారు. వారి వద్ద డబ్బులు లేక పోవచ్చును. ఇంటికి వెళ్లుటకు తగిన ఏర్పాట్లు నువ్వు చేసి, వారికి అవసరమున్నంత నగదు వారికి అందించు. సామాగ్రిని వారు వెంట తీసుకెళ్ల లేనిచో నువ్వు తర్వాత సురక్షితముగా చేర్చు." బదులుగా వారిట్లనిరి.

"నాకు డబ్బుల అవసరము లేదు. కోశాగరము నుండి కూడ డబ్బులు వచ్చినవి, మరొక రాణి గారు సైతం డబ్బులు పంపినారు. నా దగ్గర అవసరమునకు మించిన డబ్బులున్నవి. సామాగ్రి కూడ నేను నాతో పాటు తీసుకెళ్తున్నాను."

ఇంకా వారిట్లనిరి.

"అప్పుడు నేనిట్లు తెలిపితిని. హృదయముల స్థితి అల్లాహ్ తఆలాకు తెలుసు. మేము వారి డబ్బులు తొందరగానే చెల్లించెదము. ఇన్ షా అల్లాహ్. మీరు ఈ రహస్యములను అర్థము చేసుకోలేరు."

## ఋణ చెల్లింపుల సంఘటన

ఇదే క్రమములో ఆ ఋణము చెల్లింపుల సంఘటన కూడ ప్రస్తావించడం ఉత్తమమని భావించనైనది. గౌ॥ గులాం ఫరీద్ ఎమ్.ఏ. గారు ఇట్లు తెలిపేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) సత్సంగములో గడిపిన సమయము కంటే ఎక్కువ సమయము మరెవరికి లభించలేదు. వారు అనేక సార్లు ఆ ఋణము చెల్లించిన విషయమును ప్రస్తావించారు. కాని హుజూర్ ఆ ఋణమును ఎలా చెల్లించారో ఎన్నడు చెప్పలేదు. హుజూర్ హయాం ముగిసిపోయినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని అయ్యదహుల్లాహు బినస్రిహిల్ అజీజ్ కాలము వచ్చినది. ఇందులోని చాలా కాలము గడిచినది. పవిత్ర ఖుర్ఆన్ ఆంగ్ల విశ్లేషణ ముద్రణ కొరకు లాహోర్‌నకు రాక పోకలు మొదలు పెట్టినప్పుడు ఒక సారి మలిక్ గులాం ముహమ్మద్ ఖసూరీ వారి వద్ద కూర్చొని వుండగా ఋణము చెల్లింపుల ప్రస్తావన వచ్చెను. గౌ॥ స్వర్గీయ మలిక్ గారిట్లు చెప్పిరి. జమ్మూ కశ్మీర్ రాజకీయ పరిస్థితుల వలన హజ్రత్ మౌల్వీ గారు ఉద్యోగము నుండి తొలగించబడిరి. తర్వాత పరిస్థితులు చక్కబడ్డ తర్వాత మౌల్వీ గారు చాలా మంచి నిష్ణాతులైన వైద్యులు, వారిని ఉద్యోగము

నుండి తొలగించడంలో మేము దౌర్జన్యము, అన్యాయానికి పాల్పడ్డాము, వారిని తిరిగి నియమించుకోవాలని రాజా గారికి ఆలోచన వచ్చెను. వారికి ఈ విషయము తెలుపబడగా మేమిప్పుడు ఎటువంటి ప్రదేశానికి చేరుకున్నామనగా మొత్తం ప్రపంచ ప్రభుత్వము లభించినా మేము ఈ ప్రదేశమును వీడలేమని సమాధానమిచ్చిరి. ఈ అన్యాయము గురించి రాజా గారికి చాలా బాధ కలిగినందున హజ్రత్ మౌల్వీ గారికి లాభములో అర్థ భాగము ఇచ్చే వ్యక్తికి మాత్రమే ఈ సారి అడవుల గుత్తె ఇవ్వబడునని రాజా గారు ప్రకటించిరి. ఇదే నియమముతో టెండర్లు పిలువబడెను. టెండరు లభించిన వ్యక్తి సంవత్సరం తర్వాత లాభమును లెక్క చేయగా అతనికి దైవ వివేకముతో సరిగ్గా మూడు లక్షల 90 వేల రూ॥ల లాభము వచ్చెను. దాని అర్థ భాగము ఒక లక్ష 95 వేలు అగును. ఇంత మొత్తములోనే హుజూర్ ఋణముండెను. ఈ డబ్బులు హుజూర్‌కు అందించబడగా మేము ఒక సేఠ్ గారికి ఋణము చెల్లించవలసి వున్నందున ఈ డబ్బులను ఆ రాష్ట్రములోని ఫలానా సేఠ్ గారికి చెల్లించమని చెప్పిరి. రెండవ సంవత్సరం మరల ఆ మహారాజా ఇదే నియమముతో టెండర్ ఇచ్చెను. ఈ సంవత్సరం కూడ లాభము వచ్చిన తర్వాత దాని అర్థ భాగము హుజూర్ గారికి ఇవ్వబడెను. కాని దానిని తీసుకొనుటకు హుజూర్ గారు నిరాకరించి, ఇట్లనిరి. ఈ పనిలో నా ధనము పెట్టబడిగా పెట్టలేదు, నేను ఇందుకు కష్ట పడలేదు. కావున నేను ఈ లాభమును ఎలా తీసుకోను? గుత్తెదారుడు ఇట్లనెను. ఈ నిబంధనతోనే నాకు ఈ గుత్త లభించినది. మీరు తప్పక మీ భాగము తీసుకోండి. లేనిచో రాబోవు సంవత్సరం నాకు గుత్త లభించదు. ఇప్పుడు ఏమైనా సరే నేను ఈ నగదు తీసుకోనని హుజూర్ స్పష్టము చేసిరి. అలాంటప్పుడు గత సంవత్సరం ఎందుకు తీసుకున్నారు? అని అతడు ప్రశ్నించెను. వారిట్లు బదులిచ్చిరి. నా పోషకుడైన అల్లాహ్ తన వాగ్దానము మేరకు నా ఋణము చెల్లించవలసి వుండెను. అది ముగిసిన తర్వాత నేనెందుకు తీసుకుంటాను. అప్పుడు

విధిలేక ఆ గుత్తేదారుడు తిరిగి వెళ్లిపోయెను.

*(హయాతె నూర్ అధ్యాయము:3 పుట:180-182)*

## వారితో అల్లాహ్ తఆలా వాగ్దానము

హయాతె నూర్ రచయిత మాజీ వ్యాపారస్తులు అయిన గౌ॥ అబ్దుల్ ఖాదిర్ గారు తమ పుస్తకములో ఇట్లు వ్రాసిరి.

హజ్రత్ హకీమ్ మౌల్వీ నూరుద్దీన్ గారు (రజి) 1903-04 సం॥లో మౌల్వీ కరమ్ దీన్ గారి వాజ్యము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో కలిసి గుర్దాస్‌పూర్ వెళ్లేవారు. ఆ రోజులలోని ఒక సంఘటనను గౌ॥ మలిక్ బషీర్ అలీ గారు కుంజామి ప్రస్తుతం రబ్వా నివాసులు ఇట్లు తెలిపిరి.

"నేను హైద్రాబాద్ దక్కన్‌లో సుమారు 13 సంవత్సరములు నివాసమున్నాను. అక్కడ గుత్తేదారునిగా పని చేసేవాడిని. నాకు హజ్రత్ షేఖ్ యాఖూబ్ అలీ ఇర్ఫానీ రజియల్లాహు అన్‌హుతో చాలా సమీప సబంధములుండెను. మేమిద్దరం చాలా కాలము వరకు కలిసే వున్నాము. ఒక సారి హజ్రత్ ఇర్ఫానీ (రజి) గారిట్లు తెలిపిరి. హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారు, షేఖ్ యాఖూబ్ అలీ ఇర్ఫానీ గారు వెంటనే బయలు దేరి అక్కడికి రావలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశము పంపిరి. కావున నేను, హజ్రత్ మౌల్వీ గారు మధ్యాహ్నము రెండు గం॥లకు టాంగాపై కూర్చొని బటాలాకు బయలు దేరాము. షేఖ్ నాతో ఇట్లనిరి. హజ్రత్ మౌల్వీ గారు ఇట్లంటుంటారు. 'నేను కారడవిలో ఉన్నను అల్లాహ్ తఆలా నాకు భోజనము తినిపించును. నేను ఆకలితో ఉండను.' నేడు మేము సమయము దాటిన తర్వాత బయలు దేరాము. రాత్రి పూట ఎలా భోజనము ఏర్పాటు అగునో తెలిసిపోవుననే ఆలోచన అప్పుడు నాకు వచ్చెను.

బటాలాలో స్థానిక జమాఅత్ ఆధ్వర్యములో ఒక అతిథి గృహము వుండేది. అక్కడికి మేమిద్దరం చేరుకున్నాము. హజ్రత్ మౌల్వీ గారు ఒక మంచముపై పడుకొని పుస్తకము చదవడం మొదలు పెట్టిరి. అప్పుడు సమయము సాయంత్రం సుమారు ఆరు అగుతుండెను. అనుకోకుండా ఒక అపరిచితుడు వచ్చి నేడు ఇక్కడికి మౌల్వీ నూరుద్దీన్ గారు వచ్చారని నేను విన్నాను, వారెక్కడున్నారు? అని అడిగెను. ఈ పడుకున్న వారేనని నేను తెలిపాను. అతడిట్లు వేడుకొనెను. హుజూర్! నేటి రాత్రి భోజనము నా గృహములో చేయండి, నేను రేల్వేలో గుత్తేదారునిగా పని చేస్తాను, నా కొరకు రైలు బండి ఆగి వున్నది. నేను అమృత్సర్ వెళ్తున్నాను. నా జీతగాడు హుజూర్ కొరకు భోజనము తీసుకొచ్చును. చాలా మంచిదని హజ్రత్ మౌల్వీ గారు సమాధానమిచ్చిరి. కావున రాత్రి అతని జీతగాడు ఎంతో రుచికరమైన భోజనము తీసుకొచ్చెను. మేమిద్దరం పుష్టిగా భోజనము చేశాము. హజ్రత్ మౌల్వీ గారి మాట నిజమైనది, వీరి అల్లాహ్ వీరికి నిజముగనే భోజనము తినిపించెనని నేను భావించుకున్నానని షేఖ్ గారు తెలిపిరి.

రాత్రి పది గంటలకు రైలు బండి బయలు దేరేది. చీకటి పడుతుంది, తర్వాత కూలీ మనిషి దొరకడు, కావున ఒక కూలీని పిలిపించుకొని స్టేషన్‌కు చేరుకుందాము, అక్కడ నిరీక్షణ గదిలో మనము విశ్రాంతి తీసుకోవచ్చునని నేను మనవి చేసితిని. చాలా మంచిదని హజ్రత్ మౌల్వీ గారు బదులిచ్చిరి. నేను ఒక కూలీని పిలువగా అతడు మా ఇద్దరి సామాగ్రి తీసుకొని స్టేషన్ చేరుకొనెను. రైటుబండి రాత్రి పది గం॥లకు వచ్చును. అందుకే నేను హజ్రత్ మౌల్వీ గారు విశ్రాంతి తీసుకోవలెనని వారి పరుపు తెరిచినాను. అల్లాహ్ తఆలా సాక్షిగా నేను వారి సమాగ్రి తెరువగా కాగితములో చుట్టి రెండు పరోఠాలు, ఖీమ అందులో లభించెను. అప్పుడు నేను అత్యంత ఆశ్చర్యానికి గురై మనసులో ఇట్లనుకున్నాను. ఆ భోజనము కూడ మేము సేవించాము అల్లాహ్ తఆలా తరపున ఈ

ఆహారము కూడ లభించినది. వాస్తవానికి ఈ ఆహారము గురించి మాకు తెలియనే తెలియదు.

నేను హజ్రత్ మౌల్వీ గారితో ఇట్లు వేడుకున్నాను. హుజూర్ మనము ఖాదియాన్ నుండి సమయము కాని సమయములో బయలు దేరాము. నేడు మౌల్వీ గారికి భోజనము ఎక్కడి నుండి వస్తుందో చూడవలెనని నేను మనసులో ఊహించుకొంటిని. కాని మొదట మీకు విందు లభించినది. ఇప్పుడు సామాగ్రి నుండి పరోఠాలు లభించినవి. హజ్రత్ మౌల్వీ గారిట్లనిరి.

షేఖ్ గారు! అల్లాహ్ తఆలాను పరీక్షించకండి. అల్లాహ్ తఆలాతో భయపడుము. అతడు నాతో ప్రత్యేకముగా వ్యవహరించును."

(హయాతె నూర్ అధ్యాయము: 4 పుట: 273-275
రచన గౌ॥ అబ్దుల్ ఖాదిర్ గారు సౌదాగర్‌మల్)

## యజమాని ఆదేశమును పాటించుటకు ఎలాంటి సన్నాహాలు చేసుకోకుండానే ఢిల్లీకి బయలు దేరుట

హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ రజియల్లాహు అన్‌హాను వారి బంధు మిత్రులతో కలిసేందుకు 22 అక్టోబర్ 1905 తేదీన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఢిల్లీ తీసుకెళ్లిరి. ఢిల్లీ చేరుకొని కొన్ని రోజులు గడవక ముందే హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ (రజి) అనారోగ్యానికి గురైరి. కావున హజ్రత్ మౌల్వీ గారికి తంతివార్త (టెలిగ్రామ్) పంపించారు. అందులో టెలిగ్రామ్ వ్రాసే వ్యక్తి తక్షణమే (Immediate) అనే పదములు వ్రాసెను. ఈ టెలిగ్రామ్ ఖాదియాన్ చేరుకున్నప్పుడు హజ్రత్ మౌల్వీ గారు తమ చికిత్సాలయములో కూర్చొని వుండిరి. ఆదేశమును పాటించుటలో ఆలస్యము కాకూడదనే ఆలోచనతో అదే స్థితిలో బయలు దేరిరి. ఇంటికి వెళ్లి దుస్తులు మార్చుకోలేదు, పరుపు తీసుకోలేదు. ఇంకా

విచిత్రమేమనగా రైలు బండి కిరాయ కూడ లేకుండెను. కుటుంబ సభ్యులకు తెలిసినందున వారు ఒక వ్యక్తితో కంబలు పంపించిరి, కాని కిరాయ డబ్బుల ఆలోచన వారికి కూడ రాలేదు. లేదా అప్పుడు ఇంట్లో వారి వద్ద డబ్బులు లేకుండెను కావచ్చు. వారు బటాలా చేరుకోగానే ఒక ధనికుడైన హిందువు వారి కొరకు ఎదురు చూస్తున్నట్లే నిలబడి వుండెను. మీరు నా భార్యను పరీక్షించి ఆమెకు తగిన మందులు వ్రాయండని అతడు వేడుకొనెను. నేను ఇప్పుడొచ్చే రైలుతో ఢిల్లీ వెళ్లాలని వారు బదులిచ్చిరి. నేను నా భార్యను ఇక్కడికే తీసుకొస్తాను. ఆమెను చూసి మందులు వ్రాయండని ఆ ధనికుడు వేడుకొనెను. కావున అతడు తన భార్యను తీసుకొనిరాగా వారు ఆమెను చూచి మందులు వ్రాసిచ్చిరి. ఆ హిందు చెప్పకుండానే వెళ్లి ఢిల్లీకి టికెట్ తీసుకొని వచ్చి ఇచ్చెను. ఇంకా అధిక మొత్తములో నగదు కూడ సమర్పించుకొనెను. ఈ విధముగా వారు ఢిల్లీ చేరుకొని హజ్రత్ మసీహ్ మౌఊవూద్ అలైహిస్సలాం సేవలో హాజరైరి.

(హయాతె నూర్ అధ్యాయము:4 పుట:285
రచన గౌ॥ అబ్దుల్ ఖాదిర్ గారు సౌదాగర్‌మల్)

## ఖర్జూరము చూపిన అద్భుత మహిమ

గౌ॥ అబ్దుల్ మాజిద్ తాహిర్ గారు అడీష్నల్ వకీలుత్తబ్షీర్ లండన్ గారిట్లు ప్రస్తావించారు.

హజ్రత్ చౌధ్రి హాకిమ్ దీన్ గారు (రజి) తెలిపిన ఒక సంఘటన ప్రవేశపెడ్తున్నాను. హజ్రత్ చౌధ్రి హాకిమ్ దీన్ గారు (రజి) ఖాదియాన్‌లోని బోర్డింగ్ హౌస్‌లో ఒక సాధారణ ఉద్యోగిగా వుండిరి. వారికి మొదటి కుమార్తె జన్మించినప్పుడు వారి సతీమణికి తీవ్రమైన ఇబ్బంది ఎదురయ్యెను. వారిట్లు తెలిపిరి. ఇటువంటి పరిస్థితిలో మరో దారి లేక నేను రాత్రి 11 గం॥లకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు

గారి ఇంటికి వెళ్లాను. నేనిప్పుడు హుజూర్‌తో భేటి కాగలనా? అని పహారా కాస్తున్న వ్యక్తిని అడిగినాను. అతడు కుదరదని చెప్పెను. కాని హుజూర్ నా పిలుపు విని నన్ను లోపలకిలి పిలిచిరి. నేను నా భార్య బాధను తెలిపితిని. వారొక ఖర్జూర పండు తీసుకొని దానిపై దుఆ చేసి నాకిచ్చి దీనిని మీ భార్యకు తినిపించి, ప్రసవము తర్వాత నాకు కూడ సమాచారము పంపమని అనిరి.

హజ్రత్ చౌధ్రి హాకిమ్ దీన్ గారు (రజి) ఇట్లనిరి. నేను ఆ ఖర్జూర పండును నా భార్యకు తినిపించాను. ఆ ఖర్జూరము చాలా అద్భుతంగా పని చేసెను. కొద్ది సమయము తర్వాతనే అమ్మాయి జన్మించెను.

హజ్రత్ చౌధ్రి హాకిమ్ దీన్ గారు (రజి) ఇంకా ఇట్లు తెలిపిరి. ఇంత రాత్రి హుజూర్ గారు నిద్రిస్తున్నారు కావచ్చును. కావున వారిని నిద్ర లేపడం సమంజసము కాదని నేను భావించితిని. ఉదయం అజాన్ సమయమున హాజరై జరగిని విషయముంతా తెలుపగా హుజూర్ ఇట్లనిరి. 'అమ్మాయి పుట్టిన తర్వాత మీరు భార్యాభర్తలిద్దరు మాత్రము సుఖంగా నిద్రించారు. నాకు కూడ సమాచారము పంపినచో నేను కూడ న్నిదించే వాడిని. నేను రాత్రంతా నీ భార్య కొరకు దుఆ చేశాను.'

ఈ సంఘటన తెలుపుతూ హజ్రత్ చౌధ్రి హాకిమ్ దీన్ గారు (రజి) అచేతనంగా రోధిస్తూ ఇట్లనిరి. 'చెప్డాసి హాకిమ్ దీన్ ఎక్కడ గొప్ప స్థాయి కలిగిన నూరుద్దీన్ ఎక్కడ.'

*(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015–
1 అక్టోబర్ 2015 పుట:14)*

## హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్
## ఖలీఫతుల్ మసీహిస్సాని
## రజియల్లాహు అన్హు

వీరి పూర్తి పేరు బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రథమ కుమారులు. 12 జనవరి 1889 తేదీన జన్మించారు. 13 మార్చి 1914 తేదీన హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) పరమపదించిన తర్వాత మరుసటి రోజు 14 మార్చి 1914 తేదీన అహ్మదియ్యా జమాఅత్‌నకు ద్వితీయ ఖలీఫాగా వీరు ఎన్నికైనారు. అప్పుడు వీరి వయస్సు 25 సం॥లు మాత్రమే వుండెను.

7,8 నవంబర్ 1965 తేదీన మధ్య రాత్రి వీరు మరణించారు. 52 సం॥లు ఖిలాఫత్ వంటి మహా గొప్ప పదవి బాధ్యతలను వీరు నిర్వర్తించి, అహ్మదియ్యా జమాఅత్‌ను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప జేసిరి.

వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సుపుత్రులు. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంతానము మొత్తం అల్లాహ్ తఆలా శుభవార్తల ప్రకారమే జన్మించెను. కాని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గురించి అల్లాహ్ తఆలా వారిని ప్రత్యేక శుభవార్తలతో అనుగ్రహించెను. ఆయా శుభవార్తలు అహ్మదియ్యా జమాఅత్‌లో “ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి” నామముతో ప్రసిద్ధి, ప్రఖ్యాతి చెందినవి. ఈ భవిష్యవాణిలో అల్లాహ్ తఆలా వారి అద్భుత లక్షణాలను ప్రస్తావించెను. అల్లాహ్ తఆలా ఇందులో వీరి రాకను తన రాకగా సైతం పేర్కొనెను. అతడిట్లు తెలిపెను.

“مَظْهَرُ الْحَقِّ وَالْعَلَاءِ كَاَنَّ اللهَ نَزَلَ مِنَ السَّمَاءِ”

వారొక దైవ సంకేతముగా నిలిచిరి. ఎందుకనగా అల్లాహ్ తఆలా

వారిని ప్రపంచములోని సర్వ మతాల కొరకు నిదర్శనముగా చేసి అవతరింపజేసెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) వారి గురించి ఇట్లు తెలిపిరి.

"శతాబ్దములలో కాదు వేలాది సంవత్సరములలో ఒక్క సారి మానవ జాతిలో జన్మించే ప్రత్యేక, విశిష్ట వ్యక్తులలో వారొకరు. ఇటువంటి వారి ప్రకాశము ఒక తరమును మాత్రమే కాక పాతిక తరాలను తమ కాంతితో ప్రకాశింప జేయును."

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి:1 పుట దాల్)*

బాల్యము నుండే వారు అతి సత్కార్యులు, పవిత్రులు, నిష్పాపరులు, సత్యస్వప్నములను దర్శించేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతి పవిత్రమైన సత్సంగము వారి (రజి) పై ప్రత్యేక ప్రభావము చూపెను. నమాజుల పట్ల ఎంత ప్రేమ వుండెననగా సుదీర్ఘ నమాజులు చదివేవారు, సాష్టాంగములలో అతిగా రోధించేవారు.

అల్లాహ్ తఆలాతో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి)కు వున్న సంబంధమును సూచిస్తున్న పలు విశ్వాసభరిత సంఘటనలు ఇక్కడ పొందుపర్చబడినవి.

## అప్పుడు నా వయసు 11 సంవత్సరములు

దైవ ఉనికి గురించి వారికి బాల్యములోనే నమ్మకము కలిగెను. ఈ సంఘటన నిజంగానే ఎంతో అద్భుతమైనది. ఏ వయసులో పిల్లలు ఆడుకుంటారో ఆ వయసులో వారు అల్లాహ్ తఆలా, దైవ ఉనికి అన్వేషణ, నిదర్శనము గురించి గ్రహించసాగిరి. కేవలం గ్రహించడమే కాక చివరికి సానుకూల ఫలితము పొంది అత్యంత ఆనందపడుతా వారిట్లనిరి.

"నా వయసు 11 సం॥లకు చేరుకున్నప్పుడు నేనెందుకు అల్లాహ్ తఆలాను నమ్ముతున్నాను, అతని ఉనికికి గల నిదర్శనమేమిటి? అనే ఆలోచన నా హృదయములో తలెత్తెను. రాత్రి పూట చాలా సమయము

వరకు నేనీ అంశము గురించి ఆలోచించాను. తుదకు రాత్రి 11 గం॥లకు అవును దేవుడున్నాడని నా హృదయము తీర్పునిచ్చెను. ఆ ఘడియ నాకెటువంటి సంతోషాన్నిచ్చినదనగా ఒక పిల్లవానికి తన తల్లి లభించి నప్పుడు ఎంత సంతోషము కలుగునో అదే విధముగా నా సృష్టికర్త నాకు లభించెనని నాకు సంతోషము కలిగినది. శ్రవణ విశ్వాసము జ్ఞానవంతమైన విశ్వాసముగా మారినది. ఆనందము కట్టలు తెంచుకుంటుండెను. నేను అప్పుడే అల్లాహ్ తఆలాతో దుఆ చేశాను. చాలా కాలము వరకు నేను ఆ దుఆ చేసే వాడిని. దేవుడా! నీ ఉనికి గురించి నాకు ఎన్నడు అనుమానము కలుగకూడదు. అప్పుడు నా వయసు 11 సం॥లు వుండెను.....కాని నేడు కూడ నేను ఆ దుఆను ఎంతో గౌరవిస్తాను. నేడు కూడ నేను అలాగే ప్రార్థిస్తాను. దేవుడా! నీ ఉనికి గురించి నాకు ఎన్నడు అనుమానము కలుగకూడదు. నిస్సందేహముగా అప్పుడు నేను బాలునిగా వుంటిని. ఇప్పుడు నాకు అధిక అనుభవము కలిగినది. కావున నేనీ దుఆలో ఈ పదాలను పెంచుతున్నాను. దేవుడా! నీ ఉనికి గురించి నాకు సత్యమైన జ్ఞానము కలుగు గాక!

నేను ప్రస్తావించిన పై ఆలోచన అలలు నా హృదయములో ఎగిరిపడడం మొదలైనప్పుడు ఒక రోజు ఉదయం పది లేదా పదకొండు గం॥లకు నేను వజూ చేసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చొక్కా ధరించితిని. ఆ జుబ్బ అందమైనందుకు కాక అది పవిత్రమైనదనే భావనతో దానిని ధరించితిని. దైవ సందేశహరులు పవిత్రులని అప్పుడు మొదటి సారి నాకు భావన కలిగినది. అనంతరం ఒక వస్త్రము పరచుకొని నమాజ్ చదవడం మొదలు పెట్టితిని. అందులో నేను చాలా ఏడ్చితిని, చాలా ఏడ్చితిని, చాలా ఏడ్చితిని. ఇక ముందు ఎన్నడు నమాజ్‌ను వీడనని అంగీకరించాను. ఆ 11 సం॥ల వయసులో నాలో ఎంతటి సంకల్ప ముండెను! ఈ అంగీకారము తర్వాత నేనెన్నడు నమాజ్ వీడ లేదు. ఆ నమాజ్ సమయమున బాల్యములోని కొన్ని సంవత్సరములు ఇంకా మిగిలి

యుండెను. వాస్తవానికి నాటి నా ఆ సంకల్పము నేటి నా సంకల్పము కంటే ఎంతో చిన్నది.

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి 1 పుట 96-97)*

## వారు నేల (ఫర్ష్) పై సజ్దహ్‌లో యుండిరి

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) ఇట్లనిరి.

"మేము వారి (రజి) గురించి వారిద్దరి సత్పురుషులైన ఉపాధ్యాయుల అభిప్రాయములను తెలుపుతున్నాము. ఉపాధ్యాయుని దృష్టితో శిష్యున్ని చూడడం కూడ ఒకరి జీవిత పఠనములో భాగము. హజ్రత్ మౌల్వీ షేర్ అలీ (రజి) వారికి ఆంగ్ల ఉపాధ్యాయులుగా వుండిరి. పాఠశాల తర్వాత ఇంటి వద్ద కూడ వారికి పఠాలు చెప్పేవారు. వారు తమ అభిప్రాయములను వెల్లడిస్తు ఇట్లు వ్రాసిరి.

"హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా విద్యార్థి దశలోని మరో సంఘటన కూడ వ్రాస్తున్నాను. దాని ద్వారా వారి హృదయ స్థితి తెలియును. ఒక రోజు వర్షము అనగా చినుకులు మాత్రమే పడుతుండెను. నేను నిర్ణీత సమయములో హుజూర్ సేవకు చేరుకొంటిని. మెట్ల తలుపు కొట్టగా హుజూర్ తెలుపు తెరిచిరి. నేను లోపలికి వెళ్లి వరండాలో ఒక కుర్చిపై కూర్చొన్నాను. వారు గదిలోనికి వెళ్ళిపోయారు. పుస్తకము తీసుకొని వరండాకు తిరిగి వస్తారని నేను భావించితిని. కాని బయటికి రావడంలో కొంత ఆలస్యమైనందున నేను లోపలి వైపు చూడగా వారు నేల (ఫర్ష్)పై సజ్దహ్ (సాష్టాంగము)లో పడి వున్నారు. అప్పుడు నేనిట్లు భావించితిని. నేడు వర్షము వలన నేను రానని వారు ఊహించుకొన్నారు కావచ్చును. కాని వచ్చిన తర్వాత నా కొరకు వారి హృదయములో దుఆ చేయాలనే ఆలోచన కలిగి నా కొరకు దుఆ చేస్తున్నారు కావచ్చును. వారు చాలా సమయము వరకు సష్టాంగములో వుండి దుఆ చేస్తూనే వుండిరి."

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి 1 పుట 116)*

## సజ్దహ్‌లో చాలా రోధింస్తుండిరి

అల్లాహ్ తఆలాతో ప్రత్యేక సంబంధము లేనిదే నమాజ్‌లో రోధించుట, విలపించుట సాధ్యము కాదు. ఇది కొందరికి యవ్వనములో, మరికొందరికి వృద్ధాప్యములో లభించును, ఇంకొందరికి జీవితాంతం లభించనిది అల్లాహ్ తఆలా విశిష్ట శుభము వలన వారికి బాల్యములోనే లభించెను. వారి బాల్య ఉపాధ్యాయులలో ఒకరైన హ(జత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ (రజి) తమ అభిప్రాయములను తెలుపుచు ఈ విధముగా పేర్కొనిరి.

"1890 సం।। చివర్లో నేను హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేశాను. అప్పటి నుండి నిరంతరం ఖాదియాన్‌కు రాకపోకలు కొనసాగుతుండెను. దృఢ సంకల్పితుడైన హ(జత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ అయ్యదహుల్లాహ్‌ను వారి చిన్నతనము నుండే నేను చూస్తున్నాను. లజ్జ, మంచితనము, సత్యము, ధర్మము వైపు వారికి ఎల్లప్పుడు శ్రద్ధ ఒక అలవాటుగా వుండేది. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధార్మిక పనులలో వారు ఉత్సాహము కలిగి వుండేవారు. నమాజుల కొరకు అధికముగా హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి కేంద్ర మస్‌జిద్‌నకు వెళ్లేవారు. ఖుత్బా వినేవారు. వారి వయసు సుమారు 10 సం।।లు వున్నప్పటి ఒక సంఘటన నాకు గుర్తున్నది. మస్‌జిద్ అఖ్సాలో వారు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రక్కన నిలబడి వుండిరి. అప్పుడు సజ్దహ్‌లో అతిగా విలపిస్తుండిరి. సహజంగానే అల్లాహ్ తఆలాతో అతని ప్రవక్తలతో వారికి బాల్యము నుండే ప్రత్యేక ప్రేమ వుండెను."

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి 1 పుట 117)*

## వినయ, విధేయతల విచిత్ర పరిస్థితి

ప్రార్థన పట్ల వారి ఆసక్తి, తహజ్జుద్ అలవాటు, మస్‌జిదులలో విలపించు దృశ్యమను చిత్రీకరిస్తు హ(జత్ ఖలీఫతుల్ మసీహ్(రాబె (రహ్మ)

ఒక విశ్వాసభరితమైన సంఘటన తమ పుస్తకము సవానిహ్ ఫజ్లె ఉమర్ లో పొందుపరచినారు. వారిట్లు వ్రాసిరి.

"బాల్యములోనే వారికి దైవ ప్రార్థన వైపు ఆసక్తి, ఉత్సాహము కలిగినది. చిన్నతనములోనే రాత్రి ప్రార్థన చేయుటకు వారు అలవాటు పడిపోయిరి. ఐదు పూటల నమాజ్‌తో పాటు తహజ్జుద్ నమాజ్ కూడ వారు క్రమం తప్పకుండా సలుపేవారని అనేక కథనముల ద్వారా తెలుస్తుంది. నమాజ్‌ను కేవలం ఆచారముగా, బాహ్యముగా చదవక ఎంతో దుఃఖము, విలపిస్తు, రోధిస్తు చదివేవారు.

ఒక బాలుడు లేదా నవయువకుడు నమాజులలో విలపించుట, సజ్దాహ్‌లలో చాలా సమయం వరకు పడి వుండుట నిశ్చయముగా పెద్దలను ఆశ్చర్యానికి గురి చేయును. ఇంకా చెప్పాలంటే ఇటువంటి బాలునికి ఎలాంటి బాహ్య బాధ లేనప్పుడు లేక చింతించవలసిన మరో కారణము కనిపించనప్పుడు ఈ ఆశ్చర్యము మరింత పెరుగును. రాత్రి పూట రహస్యముగా లేవడం, అతిగా రోధిస్తూ తన పోషకుని ఆస్థానములో దుఃఖముతో తన అమాయక కన్నీళ్లతో సజ్దాహ్ స్థలమును ఎందుకు తడుపుచున్నాడనే ప్రశ్న తుదకు ఉత్పన్నమగును.

ఇటువంటి ఆశ్చర్యమే షేఖ్ గులాం అహ్మద్ వాయిజ్ రజియల్లాహు అన్హు గారి హృదయములో కూడ తలెత్తెను. వారొక నూతన ముస్లిములు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తమున బైఅత్ ప్రతిజ్ఞ చేసి ఇస్లాంలో ప్రవేశించిరి. విశ్వాసములో వారెంతగా అభివృద్ధి చెందారనగా అతి ఆరాధకులు, సత్య స్వభావికులు, దైవ స్వప్నములు పొందు సజ్జనులలో వారు పరిగణింపబడుతారు. వారిట్లు తెలిపే వారు.

నేటి రాత్రి నేను మస్‌జిద్ ముబారక్‌లో గడపాలని, ఒంటరిగా నా దేవునితో కోరిన దానిని యాచించాలని ఒక సారి నేను సంకల్పించితిని. కాని నేను మస్‌జద్‌నకు చేరుకోగా ఒక వ్యక్తి సజ్దహ్‌లో పడి వున్నట్లు నేను చూశాను. అతడెంత విలపిస్తు దుఆ చేయుచుండెననగా అతని ఏడ్పు

వలన నేను నమాజ్ కూడ చదవలేక పోయాను. అతని దుఆల ప్రభావము నాపై కూడ పడసాగెను. తద్వారా నేను కూడ దుఆలో లీనమై ఇట్లు దుఆ చేశాను. ఓ అల్లాహ్! నీ ఆస్థానము నుండి ఇతడు అడుగుచున్నదేదో ఇతనికి అనుగ్రహించుము. వీరు తల లేపినచో ఏవరో చూడాలని నేను నిలబడి అలసిపోయాను. నా కంటే ముందు వారెప్పుడు వచ్చారో నేను చెప్పలేను. కాని వారు తల లేపినప్పుడు చూడగా హజ్రత్ మియాఁ మహ్మూద్ అని తెలిసినది. నేను అస్సలాము అలైకుమ్ అని కరచాలనం చేసి అయ్యా! నేడు అల్లాహ్ తఆలాతో ఏమి అడుక్కున్నావు. బదులుగా వారు నేనిట్లు కోరుకున్నానని సమాధానమిచ్చిరి. ఓ అల్లాహ్! ఇస్లాం సజీవమైనట్లు నేను కండ్లారా చూచే ఏర్పాట్లు చూపుము. అనంతరం వారు ఇంట్లోకి వెళ్లిపోయిరి."

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి 1 పుట 150-151)*

## దివ్య స్వప్నములు, దైవ వాణీలు

బాల్యము నుండే వారికి అల్లాహ్ తఆలాతో ప్రత్యేక సంబంధ ముండెను. అందుకే చిన్నప్పటి నుండే వారికి తరచుగా సత్యస్వప్నములు వచ్చేవి. బాల్యములో వారికి దివ్యవాణి కూడ అందెను. బాల్యములోనే దైవ దర్శన గొప్ప భాగ్యము వారికి లభించెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) ఇట్లు తెలిపిరి.

హజ్రత్ సయ్యద్ సర్వర్ షాహ్ (రజి) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గొప్ప స్థాయి గల అనుచరులు. వారొక మంచి ఉన్నత విద్యావంతులు. వారి విద్య, ప్రతిభ ఖ్యాతి సుదూర ప్రాంతముల వరకు వ్యాపించెను. వారు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఉపాధ్యాయులలో ఒకరిగా యుండిరి. వారిట్లు తెలిపిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) నా దగ్గర చదువుకునేవారు. అయ్యా! మీ తండ్రికి తరచుగా దివ్యవాణీలు అందుతుంటాయి. మీకు కూడ ఏదైనా దివ్యవాణి అందినదా, స్వప్నములు మొదలగునవి వస్తాయా?

అని అడిగితిని. బదులుగా మియాఁ గారిట్లు తెలిపిరి. స్వప్నములు చాలా వస్తాయి. కాని ఒక స్వప్నము మాత్రము నేను ప్రతి రోజు చూస్తాను. దిండుపై తల పెట్టినప్పటి నుండి ఉదయం వరకు ఈ దృశ్యమును చూస్తూనే వుంటాను. అందులో ఒక సైన్యమునకు నేను నాయకత్వము వహిస్తాను. కొన్ని సార్లు సముద్రములు దాటి అవతలి తీరములో ప్రతిపక్షములను ఎదురిస్తున్నట్లు సైతం చూస్తాను. సముద్రములు దాటుకు నాకు ఏదేని వస్తువు లభించనిచో కట్టెలను ప్రోగు చేసి పడవ తయారు చేసుకొని తీరం దాటినట్లు కూడ అనేక సార్లు చేశాను. వారితో నేనీ స్వప్నము విన్నప్పటి నుండి వీరు తప్పక ఒకప్పుడు జమాఅత్‌నకు నాయకత్వము వహిస్తారనే నమ్మకము నాకు కలిగినది. అందుకే తరగతి గదిలో కూర్చొని వారికి పాఠం చెప్పడం మానేసి, వారిని నా కుర్చిపై కూర్చోబెట్టి వారి స్థానములో నేను కూర్చొని వారికి పాఠం చెప్పేవాడిని. స్వప్నము విని వారితో నేనిట్లు వేడుకొంటిని. అయ్యా! మీరు పెద్దగైన తర్వాత నన్ను విస్మరించకండి. నా పట్ల దయాగుణముతో వ్యవహరించండి.

బాల్యములో వారికి అందిన దైవవాణి గురించి చిన్నప్పుడు వారితో అడుకునే ఒక మిత్రుడు ఇట్లు తెలిపెను.

బహుశః ఈ సంఘటన మరో చోట ప్రచురించబడినది కావచ్చును. కాని ఈ విషయమును ప్రస్తావించుట నేను అనివార్యముగా భావిస్తున్నాను. వారు చిన్నప్పుడు తాలీముల్ ఇస్లాం పాఠశాలలో నాతో చదువుకుంటు న్నప్పుడు ఈ సూక్తి వారికి దివ్యవాణిగా అందినదని వారు (రజి) తెలిపిరి.

جَاعِلُ الَّذِيْنَ اتَّبَعُوْكَ فَوْقَ الَّذِيْنَ كَفَرُوْا اِلٰى يَوْمِ الْقِيَامَةِ۔

అనగా నిన్ను అనుసరించు విశ్వాసులకు ధర్మ నిర్ణయ దినము వచ్చునంత వరకు అవిశ్వాసుల కంటే ఉత్తమమైన స్థానమును ప్రసాదింతును.

ఇంకా వారిట్లు తెలిపిరి. నేనీ దైవవాణిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు కూడ తెలిపి యుంటిని.

చిన్నతనములో అల్లాహ్ తఆలాను దర్శించు భాగ్యము వారికి లభించినది. అహ్మదియ్య మస్జిద్ లండన్ నిర్మాణము కొరకు చందా పిలుపునిస్తు ఒక ఖుత్బా జుమాలో ఈ దైవ దర్శన విషయమును వారిట్లు తెలిపిరి.

'ఇప్పటి వరకు మూడు ముఖ్య విషయములలో అల్లాహ్ దర్శనము నాకు లభించెను. మొదటి సారి నా బాల్య దశలోనే నా శ్రద్ధను ధర్మమును నేర్చుకొనుటకు, ధర్మ సేవ కొరకు నా దృష్టి మరల్చబడెను. అప్పుడు దేవుడు కనిపించెను. పునరుత్థాన దిన దృశ్యము మొత్తం నాకు చూపబడెను. నా జీవితములో ఇదొక గొప్ప విప్లవముగా మారెను."

ఈ బాలునితో చిన్నతనములోనే అల్లాహ్ తఆలా ప్రత్యేక వ్యవహారము మొదలైనదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు కూడ తెలిసి వుండెనని తెలుస్తుంది. స్వయముగా హజ్రత్ మిర్జా మహ్మూద్ గారిట్లు తెలిపిరి.

"క్లార్క్ వాజ్యము నడుస్తున్నప్పుడు దుఆ చేయాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇతరులకు చెప్పినట్లే దుఆ, ఇస్తిఖారహ్ చేయమని నాకు కూడ చెప్పిరి. అప్పుడు నేను స్వప్నములో ఇలా తిలకించితిని. మా ఇంటి చుట్టు రక్షకులు పహారా కాస్తున్నారు. నేను లోపలికి వెళ్లాను. అక్కడ క్రింద వున్నటువంటి ఒక గదికి మెట్లు వుండెను. హజ్రత్ గారిని అక్కడ నిలబెట్టి వారి ముందట కొందరు పిడికలు పెట్టినారు. వాటిపై కిరోసిన్ పోసి కాల్చుటకు ప్రయత్నము చేస్తున్నారు. కాని దీపము వెలిగించి కాల్చుటకు ప్రయత్నించగా నిప్పు అంటుకోవడం లేదు. వారు పదే పదే కాల్చుటకు ప్రయత్నము చేస్తారు. కాని సఫలము కారు. దీని వలన నేను చాలా భయపడ్డాను. అప్పుడు నేను ఆ తలుపు దూలాన్ని చూడగా దానిపై ఇట్లు వ్రాసి వుండెను.

**"అల్లాహ్ తఆలా దాసులను దహించు శక్తి ఏ అగ్నికి లేదు"**

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి 1 పుట 152-154)*

## అల్లాహ్ తఆలా సహకారాల ఆసక్తికర సంఘటన

గౌ॥ మౌలానా అబ్దుర్రహ్మాన్ అన్వర్ గారికి వారి (రజి) ఆధ్వర్యములో ఒక సుదీర్ఘ కాలము వరకు పని చేయు అనుగ్రహము లభించెను. వారు తమ సుదీర్ఘ అనుభవము, పదే పదే సంభవించిన సంఘటనలను సంక్షిప్తముగా ఇట్లు తెలిపిరి.

వాస్తవానికి హుజూర్ బాహ్యముగా ఒక సాధారణ వ్యక్తి వలె కనిపిస్తారు. కాని హుజూర్ పనులను చూచిన ప్రతి వ్యక్తి ఈ ప్రత్యేక వ్యక్తితో అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా వ్యవహరించును, ప్రత్యేకంగా సహకరించునని ఒప్పుకోక తప్పదు. హుజూర్‌కు అప్పటి పరిస్థితులలో లభించ లేని వస్తువు హుజూర్ అవసరమున్నచో అల్లాహ్ తఆలా కృపానుసారము ఆ వస్తువు లభించే విధంగా తగిన ఏర్పాట్లు అయినట్లు అనేక సార్లు చూశాము. హుజూర్ కోరికను తీర్చుటకు దైవదూతలు నిమగ్నమైనట్లు అనిపించును.

*(అల్ ఫురఖాన్ ఫజ్లె ఉమర్ సంచిక డిశంబర్, జనవరి 1966 పుట 43)*

దైవ సహాయమునకు చెందిన అనేక సంఘటనలలోని ఒక సంఘటనను తెలుపుచు హజ్రత్ ఫజ్లె ఉమర్ (రజి) ఇట్లు తెలిపిరి.

కొన్ని సంవత్సరముల క్రితం ఒక గృహము నిర్మించుటకు నాకు డబ్బులు అవసరముండెను. నేను అంచనా వేయించగా గృహ నిర్మాణముతో పాటు అప్పటి కొన్ని ఇతర అవసరాలకు సుమారు 10 వేల రూ॥లు అవసరముండెను. ఇందుకు నా స్థలము విక్రయించాలని లేదా ఎవరితోనైనా ఋణము తీసుకోవాలని భావించితిని. అప్పుడే నేను ఆరు వేల రూ॥లు పంపిస్తున్నానని ఒకరి లేఖ అందెను. మిగిలిన నాలుగు వేల రూ॥ల ఏర్పాటు ఇలా జరగినది. ఒక తహ్‌సీల్దార్ గారు ఉత్తరములో నాకిట్లు వ్రాసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వప్నములో వచ్చి నాతో ఇట్లనిరి. మాకు 10 వేల రూ॥ల అవసరమున్నది. అందులోని ఆరు వేల రూ॥ల ఏర్పాటు ఇప్పటికే అయినది. మిగిలిన నాలుగు వేల

రూ॥ నువ్వు పంపు. దీని భావము నాకు తెలియలేదు. కాని మీకు వ్యక్తిగతంగా లేక జమాఅత్ కొరకు నాలుగు వేల రూ॥ల అవసరమున్నచో నా దగ్గర నాలుగు వేల రూ॥లు వున్నవి. వాటిని నేను పంపగలను. ఇదే పరిస్థితి ఇప్పుడున్నదని నేను వారికి వ్రాశాను. కావున అలాగే జరిగెను. అవసరము నాకుండెను. కాని నా నోట చెప్పించే బదులు అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఆ మిత్రునికి చెప్పించెను. నాకు 10 వేల రూ॥ల అవసరమున్నదని, అందులోని ఆరు వేల రూ॥లు మరొకరు పంపినారు, ఇప్పుడు కేవలం నాలుగు వేల రూ॥ల అవసమరున్నదని అతనికి తెలియనే తెలియదు. అతని దగ్గర డబ్బులు న్నవనే విషయము నాకు కూడ తెలియదు. కాని అల్లాహ్ తఆలా స్వయముగా అన్ని ఏర్పాట్లు చేసెను. అతని ప్రత్యేక దాసుల కొరకు అతనిట్లు ఎల్లప్పుడు వ్యవహరించును. సాధారణ దాసుల కొరకు అప్పుడప్పుడు ఇలా వ్యవహరించును. వాస్తవమేమనగా నిజమైన సహాయము అల్లాహ్ తఆలా ద్వారనే అందరికి లభించును.

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి:5 పుట 63-64)*

## ఖ్వాజా ఖిజర్ మాకు విందు ఏర్పాటు చేయండి

దైవ సంబంధిత ఒక మనోహరమైన సంఘటన ఇట్లు గలదు. సయ్యిద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి.

ఒక సారి నేను పడవలో కూర్చొని నదిలో విహరిస్తుంటిని. అబ్దుర్రహీమ్ సోదరులు నాతో వుండిరి. నా కుమారుడు బాల్యము వలన అబ్బాజాన్! ఇప్పుడు మన దగ్గర చేపలుంటే ఎంత ఆనందము కలుగునని అనెను. అప్పుడు తక్షణమే నా హృదయములో ఒక ఆలోచన తట్టెను. అనగా ప్రజలు ఖిజర్‌ను మరో విధంగా ఊహిస్తారు. కాని నా దృష్టిలో ఖిజర్ అనగా ఒక దేవదూత. నదులను అల్లాహ్ తఆలా అతని అధీనములో పెట్టెను. నాసిర్ అహ్మద్ ఇలా కోరినప్పుడు ఖ్వాజా ఖిజర్ మేము నీ ప్రాంతములో ప్రయాణిస్తున్నాము. మాకు విందు ఏర్పాటు చేసి మేము

భుజించుటకు చేపలను పంపుమని అన్నాను. నేను ఈ వాక్యము పలికిన వెంటనే సోదరులు ఇట్లనిరి. ఖ్వాజా ఖిజర్ మాకు విందు ఏర్పాటు చేయమని ఇలా మీరెందకన్నారు. ఇలా బాలుడు తప్పుగా అర్థము చేసుకొనును. కాని సోదరులు తమ వాక్యమును ఇంకా ముగించకముందే ఒక పెద్ద చేప ఎగిరి వచ్చి మా పడవలో పడెను. చూడండి అన్న గారు విందుకు ఏర్పాట్లు అయినవని నేనన్నాను. ఇదెలా జరిగినదని వారు ఆశ్చర్యచకితులైరి. ఖ్వాజా ఖిజర్ మాకు విందు ఏర్పాటు చేయండని నేనిటు అనగానే ఖ్వాజా ఖిజర్ ఎక్కడైనా విందు ఇస్తారా అని వారనుట, అనంతరం వెంటనే ఒక పెద్ద చేప వచ్చి మా పడవలో పడగా, చేప వచ్చింది, తీసుకోండి అన్న గారు అని నేను అన్నాను. తర్వాత ఆ చేపను మేము వండి ఇది మన అల్లాహ్ తఆలా తరపున ఆతిథ్యమని ప్రయాణములో మా వెంట వున్న వారందరికి కొంచెం కొంచెం ప్రసాదముగా పంపించి వుంటిమి."

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి:5 పుట 98)*

## అక్కడున్న దేవుడే ఇక్కడున్నాడు

గౌ॥ అబ్దుల్ బాసిత్ షాహిద్ గారిట్లు వ్రాసిరి.

"1953 సం॥లో పంజాబ్‌లో అల్లర్లు తలెత్తినప్పుడు అహ్మదియ్యత్ నకు తీవ్ర త్యతిరేకత ఎదురైనది. అహ్మదీయుల గృహములను దహనం చేశారు. తుదకు వారి (రజి)ను కూడ అదుపులోకి తీసుకొని బంధిస్తారనే వదంతులు లేచినవి. ఆ రోజులలో ఖిలాఫత్ భవనమును తనిఖీ కూడ చేశారు. కాని వారి మనస్సులో ఎలాంటి ఆందోళన కనిపించలేదు. నిశ్చింతగా తమ పనులు చేసుకుంటుండిరి. మీరు కొన్ని రోజులు వేరే ప్రంతానికి వెళ్లిపోవాలని కూడ వారిని అభిమానించేవారు కొందరు సలహా ఇచ్చిరి. కరాచికి చెందిన బాధ్యులైన మరి కొందరు భయాందోళనకు గురై కొన్ని రోజులలో ఈ అల్లర్లు సమసిపోతాయి, కావున అప్పటి వరకు మీరు మాతో రావాలని వారిని తీసుకెళ్లుటకు వచ్చేసిరి. ఆయా మిత్రుల

సానుభూతితో కూడిన అభిప్రయాలను విని, వారు (రజి) లోపలికి వచ్చి దుఆ చేయడం మొదలు పెట్టిరి. దుఆ ముగించుకొని బయటికి వచ్చి ఆ మిత్రులతో ఇట్లనిరి. వెళ్ళుటకు నేను ఏమాత్రం సిద్ధముగా లేను. అక్కడున్న దేవుడే ఇక్కడున్నాడు. ఇక్కడే అల్లాహ్ తఆలా నన్ను రక్షించును. నన్ను బంధించదలచిన వ్యక్తి అల్లాహ్ తఆలా శిక్ష, పట్టుతో భయపడవలెను. కావున కొన్ని రోజులలోనే దేశములో విప్లవము ఏర్పడెను. వ్యతిరేకతలో ముందున్న వారు నురుగు వలె కరిగి పోయిరి. అల్లర్లకు పాల్పడిన నాయకులు దైవ శిక్షకు గురైరి."

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి:5 పుట 360)*

## ఓ దేవుడా! నాకు ఒక్క రూపాయి ప్రసాదించు

అత్యంత ప్రతికూల పరిస్థితులలో కూడ అల్లాహ్ తఆలాకు ప్రత్యేక సంబంధమున్న దాసుని కోరికను అల్లాహ్ తఆలా పూర్తి చేస్తాడు. వారి (రజి)కి అల్లాహ్ తఆలాతో గల సంబంధమును తెలుపుతున్న ఒక సంఘటన ఇక్కడ వ్రాయబడుతుంది. అల్లాహ్ తఆలాతో గారాబము చేస్తూ మనసులో ఒక కోరిక కోరినను అల్లాహ్ తఆలా దానిని పూర్తి చేసెను.

వారిట్లు తెలిపిరి.

అల్లాహ్ తఆలాతో గారాబము చేస్తున్నట్లు ఒక సారి నేను అతనితో గారాబము చేశాను. అవి యవ్వనములోని రోజులు. నేను దుఆ చేసిన ప్రదేశములో అది ఆమోదించబడు మార్గములు కూడ లేకుండెను. కాని దైవాభిమానములో ఉత్తేజము వలన ఓ అల్లాహ్! నాకు ఒక్క రూపాయి కావలెనని దుఆ చేసితిని. అప్పుడు నేను జలంధర్, హోశ్యార్‌పూర్ ప్రాంతములో ప్రయాణించి కాంగ్డ నుండి తిరిగి వస్తుంటిని. ఈ ప్రాంతము లో ఒక్క అహ్మది కూడ లేని మార్గములో నేను ప్రయాణిస్తుండగా నా నోట ఈ దుఆ వెలువడినది. హాజీ గులాం అహ్మద్ గారు, చౌధ్రి అబ్దుస్సలాం గారు నా వెంట వుండిరి. మేము అడవిలో వెళ్తుండగా ఒక గ్రామమునకు చేరుకున్నాము. ఆ గ్రామములో ఇద్దరు, ముగ్గురు వ్యక్తలను

ఇంటి బయట నిలబడి వున్నట్లు మేము చూశాము. హాజి గారు, చౌధ్రి అబ్దుస్సలాం గారు నా కుడి ఎడమ వైపు చేరుకొని ఇట్లనిరి. ఈ గ్రామ ప్రజలు అహ్మదియ్యత్‌నకు బద్ధ విరోధులు. ఒక అహ్మదీ ఈ గ్రామము నుండి వెళ్తుండగా వీరు చూసినచో దండిస్తారు. వీరు నష్టము కలిగించే అవకాశమున్నందున మీరు మధ్యలో వుండండి. ఇంతలోనే వారిలోని ఒక వ్యక్తి నా వైపు వ్యక్తి పరుగెత్తుకుంటు వచ్చెను. అతడు దాడి చేయుటకు వస్తున్నాడని వీరు భావించిరి. కాని అతడు నా దగ్గరికి చేరుకొని సలాం చెప్పి ఒక రూపాయి కానుకగా సమర్పించుకొనెను. గ్రామము దాటిన తర్వాత ఆశ్చర్యానికి గురవుతు ఇతడు మీపై దాడి చేస్తాడని మేము భయపడితిమి, కాని ఇతడు ఒక రూపాయి కానుకగా సమర్పించుకొనెనను వీరనిరి. వారి మాటల వలన అప్పుడు నేను అర్థము చేసుకున్నదేమనగా ప్రజల హృదయములు నా చేతిలో వున్నావని తెలుపుటకే అల్లాహ్ తఆలా అప్పుడు నా హృదయములో ఇలాంటి కోరిక పుట్టించెను కాబోలు. సారాంశమేమనగా అల్లాహ్ తఆలా ఆహారము నొసంగినప్పుడు మానవుని ఆలోచన, ఊహకందని విధంగా నొంసగును.

*(సవానిహ్ ఫజ్లె ఉమర్ సంపుటి:5 పుట 98)*

## నేను చనిపోయేవాడినే

నమాజ్ పట్ల ప్రేమ అల్లాహ్ తఆలాతో గల సంబంధమునకు ఒక పెద్ద నిదర్శనము. అల్లాహ్ తఆలాతో సంబంధము ఎంత గట్టిగా వుండునో అంత గట్టిగా నమాజ్ పట్ల ప్రేమ వుండును. ఈ కోణములో అల్లాహ్ తఆలాతో వారికున్న సంబంధమును సూచిస్తున్న ఒక సంఘటన ఇట్లు గలదు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"గత కొన్ని సంవత్సరముల క్రితం జరగిన సంఘటన నాకు ఇంకా గుర్తున్నది. ఒక సారి నేను నా కార్యాలయము నుండి బయటికి రాగా సూర్యుడు పసుపు రంగుకు మారినట్లు కనిపించెను. పనిలో

నిమగ్నమైనందున నేడు అస్ర్ నమాజ్ చదవలేక పోయాననే అపోహ నాకు కలిగినది. ఈ ఆలోచన నాకు కలిగిన వెంటనే నా తల తిరిగెను. ఈ తీవ్ర బాధ వలన క్రింద పడిపోయి నేను మరణిస్తానని అనిపించెను. కాని నేను నమాజ్ చదువుతున్నప్పుడు ఫలానా వ్యక్తి నన్ను పిలిచెనని, నేను నమాజ్ చేసుకున్నానని అల్లాహ్ తఆలా కృపానుసారము నాకు జ్ఞాపకమొచ్చెను. కాని ఆ విషయము నాకు గుర్తు రానిచో ఒక్క క్షణములో ఆవహించుకున్న ఈ తీవ్ర దుఃఖము వలన నేను ప్రాణము కోల్పోతానని భావించితిని. ఎందుకనగా నా తల ఒక్కసారి తిరిగి పోయెను. తద్వారా నేను భూమిపై పడి చనిపోతానని అనిపించెను.

## అల్లాహ్ తఆలా త్వరలోనే వారిని కరుణించును

హజ్రత్ మెహెర్ ఆపా రజియల్లాహు అన్హా ఇట్లు తెలిపిరి.

1953 సం॥లో అల్లర్లు జరగుతున్న కాలమది. కేవలము అహ్మదియ్యత్‌తో వున్న శత్రుత్వము వలన హజ్రత్ మియాఁ నాసిర్ అహ్మద్ (ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్), హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ రజియల్లాహు అన్హును అదుపులోకి తీసుకో బడెను. అది వేసవి కాలము. ఇషా సమయమున మేమందరము వరండాలో కూర్చొని భోజనము చేస్తుంటిమి. ఈ సందర్భమున మియాఁ నాసిర్ అహ్మద్, మిర్జా షరీఫ్ అహ్మద్ గారు ఈ వేసవి తాపంలో ఎలా వున్నారో, వారికి కారాగారములో ఏదైనా సౌకర్యము లభించినదో లేదో అని నా నోట యాదృచ్ఛికముగా వెలువడెను.

బదులుగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారు ఎలాంటి నేరానికి పాల్పడకున్నను వారిని బంధించారు. కావున వారిని అల్లాహ్ తఆలా త్వరగా కరుణించునని నాకు సంపూర్ణ నమ్మకమున్నది."

ఆ తర్వాత వారి ముఖము రంగు మారి పోయినట్లు నేను చూశాను. వారు ఇషా తర్వాత నమాజ్ కొరకు నిలబడిరి. అప్పుడు విలపిస్తున్న ఆ

దృశ్యమును నేను చూచినాను, దానిని నేనెన్నడు మరచిపోలేను. ఆ రోధనలో వ్యాకులత, చింతన వుండెను. అందులో విశ్వాసము, సంపూర్ణ నమ్మకము కూడ తొణికిసలాడుతుండెను. ఇదే దృశ్యమును నేను తహజ్జుద్ సమయములో కూడ చూసితిని. అప్పుడు గట్టిగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) అతి వినయముతో విలపిస్తు దుఆలు చేస్తుండిరి.

ఉదయం తపాలా వచ్చే సమయము అయినప్పుడు మొదటి తంతి వార్తలో హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారు, మియాఁ నాసిర్ అహ్మద్ గారు విడుదలైనట్లు శుభవార్త అందెను. ఎంతో తొందరగా నా అల్లాహ్ దుఆను ఆమోదించిన మహిమ నాకు చూపెను.

*(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015–*
*1 అక్టోబర్ 2015 పుట:14)*

# హజ్రత్ హాఫిజ్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా

హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (తృతీయ ఉత్తరాధికారి) రహిమహుల్లాహ్ సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనుమలు, హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు కుమారులు. 9 నవంబర్ 1965 తేదీన వీరు అహ్మదియ్య జమాఅత్ మూడవ ఖలీఫాగా ఎన్నికైరి. 8-9 జూన్ 1982 తేదీన మధ్య రాత్రి వీరు పరమపదించిరి. వీరు సుమారు 17 సంవత్సరముల వరకు ఖలీఫాగా సేవలందించిరి. తమ హయాంలో వీరు అఫ్రీకా, అమెరికా, కెనడా, ఐరోపాలో పర్యటించి జమాఅత్ సుస్థిరతకు కృషి చేశారు, ఇస్లాం, అహ్మదియ్యత్ ప్రచారము చేశారు, అత్యంత ప్రభావితముగా సంస్కరణ చర్యలు చేపడుతు అల్లాహ్, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఖిలాఫత్ ప్రేమను కల్గించిరి. 9 అక్టోబర్ 1980 తేదీన స్పెయిన్‌లోని ఖుర్తుబా నగరములో మస్జిద్ బషారత్‌నకు శంకుస్థాపన చేసిరి. 744 సం॥ల తర్వాత స్పెయిన్‌లో నిర్మాణమయ్యే మొదటి మస్జిద్ ఇది. దాదాపు 17 సంవత్సరములు కొనసాగిన వారి ఖిలాఫత్ హయాంలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేపట్టినారు. ఈ కాలములో జమాఅత్ అనేక కఠిన పరిస్థితులను కూడ ఎదుర్కొనెను. ప్రతి ఆపద ఘడియను వారు ధైర్యసాహసాలతో ఎదుర్కొని, జమాఅత్‌నకు ధైర్యము నూరిపోసిరి.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా اِنَّا نُبَشِّرُكَ بِغُلَامٍ نَافِلَةً لَكَ అనగా మేము నీకు ఒక మనుమని శుభవార్త ఇస్తున్నామని భవిష్యవాణి అందించెను. ఈ భవిష్యవాణి వీరి

రూపంలో పూర్తయినది. అల్లాహ్ తఆలా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హునకు కూడ వీరి గురించి శుభవార్త నందించెను. ఈ విషయమును వారిట్లు తెలిపిరి.

"ధర్మమునకు సహాయకునిగా, ఇస్లాం సేవకు కంకణబద్ధుడైన కుమారుణ్ణి నీకు ప్రసాదింతునని అల్లాహ్ తఆలా నాకు కూడ సమాచార మందించెను."

*(అల్ ఫజల్ 8 ఏప్రిల్ 1915)*

అల్లాహ్ తఆలా శుభవార్త అందించిన ప్రకారము వీరు యవ్వనములో ఇస్లాం సేవకు కంకణబద్ధులైరి. తమ జీవితమును ఇస్లాం కొరకు సమర్పించిరి. ఏక కాలములో అనేక బాధ్యతలను నిర్వర్తిస్తు విభిన్న సేవలందించిరి. యవ్వన దశ నుండి మృతి చెందే వరకు వారు అనుక్షణం ఇస్లాం సేవలో గడిపారనుటలో సందేహం లేదు.

అల్లాహ్ తఆలాతో వారికి గల సంబంధమును తెలుపుతున్న కొన్ని సంఘటనలను క్రింద ప్రస్తావిస్తున్నాము.

## మేము తమరిని ఆపద్బాంధవునిగా స్వీకరింతుము

సయ్యిద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) వంటి గొప్ప తండ్రి అత్యంత పవిత్ర, ఆధ్యాత్మిక ప్రేమలో వారు పోషించబడినందున బాల్యము నుండే సుత్పురుషులు, నిష్టాపరులు, ధార్మిక సేవకులు, ఇస్లాం సేవ ఉత్తేజము కలిగిన భావములతో పెరిగిరి. బాల్యము నుండే వారి మనసులో అలల రూపంలో ఎగురి పడుతున్న ఇస్లాం ధర్మ సేవ కోరికలు యవ్వనము లో ఈ క్రింది పదాల (పద్యము) లో వెలువడెను.

"دنیا کے کام بے شک کرتا رہوں گا میں بھی     لیکن میں جان و دل سے اس یار کا رہوں گا"

అనగా ప్రపంచ పనులను నిస్సందేహంగా నేను చేస్తుంటాను. కాని మనస్ఫూర్తిగా నేను ఆ మిత్రుని (అల్లాహ్)కు అంకితమై వుందును.

వారికి అల్లాహ్ తఆలాతో వున్న ప్రేమ, సంబంధమును ఇది చాలా స్పష్టముగా తెలుపును. ఇవి 19 సం॥ల వయసులో వారి పవిత్ర

నోట వెలువడెను. వయసు పెరిగిన కొద్ది వారి జ్ఞానము ఎంత పెరుగునో దానిని సరిగ్గా అంచనా వేయుట మనకు సాధ్యము కాని పని. ఇదే పద్యములో వారింకా ఇట్లు పేర్కొనిరి.

”چمکوں گا میں فلک پر جیسے ہو کوئی تارا     بھولوں کو رہ پہ لاوے ایسی میں شمع ہوں گا
عالم کو میں معطر کر دوں گا اس مہک سے     خوشبو سے جس کی ہر دم مدہوش میں رہوں گا
اخلاق میں میں افضل، علم و ہنر میں اعلیٰ     احمدؐ کی رہ پہ چل کر بدر الدجی بنوں گا
سارے علوم کا ہاں منبع ہے ذات جسکی     اس سے میں علم لےکر دنیا کو آگے دوں گا“

1. అనగా నేను నక్షత్రము వలె ఆకాశములో ప్రకాశింతును. మార్గభ్రష్టులను సన్మార్గములో నడిపించు దీపమగుదును నేను.
2. ఈ సువాసనతో నేను ప్రపంచాన్నే సుగంధమయం చేయుదును. ఈ సువాసనతో నేను ప్రతి క్షణం ప్రయోజనము పొందుదును.
3. ప్రవర్తనలలో ఉత్తమ, విద్య, వృత్తిలో గొప్ప స్థాయికెదిగి, అహ్మద్ సల్లంను అనుసరించి ప్రకాశిస్తున్న పౌర్ణిమ చంద్రునిలా మారుదును.
4. సర్వ జ్ఞానములకు అతని ఉనికియే చెలిమగా వున్నది. అతని ద్వారా విద్యను పొంది నేను ప్రపంచానికి అందజేయుదును.

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 58,59)*

యవ్వన దశ నుండే మానవజాతి సేవ, ప్రజలను వారి సృష్టికర్త వైపు మార్గదర్శనము చేయాలనే ఉత్తేజము వారి యదలో ఉరకలు వేస్తున్న విషయము ఈ పద్యము ద్వారా అవగతమగును. యవ్వన కాలములో వారికి అల్లాహ్ తఆలాతో వున్నటువంటి సంబంధమును అద్భుతంగా స్పష్టము చేయు ఒక సంఘటన ఇచట పొందుపరుస్తున్నాము.

“ద్వితీయ శక్తి మూడవ అవతారము బహిర్గతమైనప్పుడు అనగా హుజూర్ ఖిలాఫత్ వంటి పదవిని అలంకరించిన తర్వాత ఒక సారి ప్రొఫెసర్ డాక్టర్ నాసిర్ అహ్మద్ ఖాన్ పర్వాజీ గారు ఫైసలాబాద్‌లోని ఒక సమావేశమునకు వెళ్లిరి. అక్కడకి హుజూర్ గారి ఒక సహ విద్యార్థి

కూడ వచ్చి యుండిరి. బహుశాః నవాబ్ మియాఁ హామిద్ అహ్మద్ ఖాన్ బంధువులలో ఒకరు కావచ్చును. వీరు అహ్మదీయులు కారు. డాక్టర్ పర్వాజీ గారితో కలసినప్పుడు ఇట్లనిరి. మీకు చాలా మంచి క్రొత్త నాయకుడు లభించినందుకు మీకు శుభాకాంక్షలు. మేము కలిసే చదువుకునే వాళ్లం. అప్పుడు వారితో మేమిట్లనే వారము. మీ తాత గురించి మాకు తెలియదు. కాని మీరు కూడ ప్రవక్తృత్వ ప్రకటన చేసినచో మిమ్ములను ఆపద్బాంధవునిగా విశ్వసించెదము. నేను తెలుపునదేమనగా ఇది కేవలం యువకుల హాస్యము కాదు. హుజూర్ గారి ధర్మబద్ధత, పవిత్రత ప్రభావము వారిని కలిసే వారిపై ఇలాగే పడేది."

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 66,67)*

## ప్రాపంచిక వ్యవహారాలలో నాకు ఆసక్తి లేదు

యవ్వనము పిచ్చితనము అనే సామెత ఉర్దులో వున్నది. అనగా యవ్వనములో మానవునిచే తప్పులు, లోపాలు జరగడం సహజం. కాని వారి యవ్వనము అల్లాహ్, అతని ప్రవక్త ప్రేమలో, ఇస్లాం, మానవ జాతి సేవ భావనలో లీనమై యుండెను. కావున వారు 'యవ్వనములో పశ్చత్తాపము పడు అలవాటు ప్రవక్త లక్షణమ'నే సామెతకు అనుగుణంగా వుండిరి. యవ్వనములో ప్రాపంచిక కోరకలు అధికంగా పుట్టును. కాని వారి మనసు ఇస్లాం సేవల భావాలతో నిండి వుండెను. వారి నిష్టాపరత, పవిత్రత, పరిశుభ్రత గురించి చాలా మంది సాక్ష్యమిచ్చారు. ఈ విషయమును సూచిస్తున్న మరో రెండు సంఘటనలను ఇచట పొందు పరుస్తున్నాము.

వారు తమ విద్యార్థి దశలో తమ కుటుంబములోని ఇతర యువకులైన మిర్జా ముజఫ్ఫర్ అహ్మద్ మొదలగు వారితో కలిసి ఇంగ్లాండ్‌లోని డేవిన్ షైర్ ప్రాంతములోని ఒక ఆంగ్ల మహిళ తోట (ఫామ్ హౌస్) లో సెలవులు గడుపుటకు వెళ్లేవారు. వారి ఖిలాఫత్ కాలములో మాజీ ఇమామ్ మస్‌జిద్ ఫజల్ లండన్ గౌ॥ బషీర్ అహ్మద్

రఫీఖ్ గారు ప్రశ్నించగా ఆ ఆంగ్ల వృద్ధురాలు ఇట్లు బదులిచ్చెను.

"అక్కడ ముందున్న గదిలోనే వారు ఎల్లప్పుడు విడిది చేసేవారు. ఉదయం నేను వారి గది ముందు నుండి వెళ్తున్నప్పుడు ఒక విచిత్రమైన మధురమైన ధ్వని నాకు వినిపించేది. కావున ఒక్కో సారి నేనక్కడ నిలబడి కొన్ని నిమిషములు వినే దానిని. ఒక రోజు నేను నాసిర్‌ను క్రమం తప్పకుండా ఉదయం పూట ప్రతి రోజు ఏమి చదువుతుంటావు? అని అడిగినాను. నేను మా పవిత్ర గ్రంథమైన పవిత్ర ఖుర్‌ఆన్ చదువుతుంటానని నాసిర్ నాకు సమాధానమిచ్చెను.

ఇదే మహిళ ఇంకా ఇట్లు తెలిపెను. ఒక రోజు సాయంత్రం భోజనము చేస్తున్న సమయములో ఇతర రాకుమారులతో పాటు హుజూర్ రహిమహుల్లాహ్ కూడ ఉపస్థితులై వుండిరి. భవిష్యత్తు గురించి ఎవరు ఏమి ఆలోచిస్తున్నారు అనే ప్రస్తావన వచ్చెను. తాను ఏమి చేయదలచు కున్నాడో, ఏ వృత్తిని చేపట్టదలచినాడో ప్రతి ఒక్కరు చెప్పిరి. హుజూర్ రహిహుల్లాహ్ వంతు వచ్చినప్పుడు వారిట్లనిరి. ఇస్లాం సేవ చేయదలచి నాను. ఇందుకు నా జీవితమును అంకితం చేయుటకు సంకల్పించాను. ఇంతకు మించి నాకెలాంటి ఆశ లేదు. ప్రాపంచిక విషయములలో నాకెలాంటి ఆసక్తి లేదు."

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 104,105)*

## ఖలీఫా ఎవరవుతారో నాకు తెలుసు

మాజీ ఇమామ్ మస్‌జిద్ ఫజల్ లండన్ గౌ॥ బషీర్ అహ్మద్ రఫీఖ్ గారిట్లు వ్రాసిరి.

"1965 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రజి) మరణించినప్పుడు నేను మస్‌జిద్ ఫజల్‌లో ఇమామ్‌గా వుంటిని. కేంద్రము నుండి వేలాది మైళ్ల దూరాన ఇంగ్లాండ్ అహ్మదీయులమైన మేమందరం గుమికూడి కేంద్రము నుండి సమాచారము వచ్చునని నిరీక్షిస్తు దుఆలో నిమగ్నమైవుంటిమి. మూడవ ఖలీఫాగా ఎవరు ఎన్నికవుతారని అతి

వ్యాకులతతో ఎదురు చూస్తుంటిమి. ఈ స్థితిలో చాలా మంది జమాఅత్ సభ్యులు లండన్ మిషన్ హౌస్‌లో సమావేశమైరి. అప్పుడు మన ఆంగ్ల అహ్మదీయులైన సోదరులు క్రీ॥ శే॥ బిలాల్ నటల్ గారు నా వద్దకు వచ్చి ఎవరు ఖలీఫా అవుతారో నాకు తెలుసు అని చెప్పిరి. ముందే ఎవరు ఖలాఫా అవుతారోనని వీరికి ఎలా తెలుసని నేను ఆశ్చర్యానికి గురైతిని. మిస్టర్ నటల్ గారు ఒక చిత్రము నా చేతిలో పెట్టుతూ ఎంతో గద్గధ స్వరముతో ఆసక్తికర మనోభవాలతో ఇట్లనిరి. ఇది హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ గారి చిత్రము. లండన్ మస్‌జిద్ తోటలో దిగిన ఈ చిత్రము నాకు వారు బహుకరించిరి. ఆక్స్‌ఫర్డ్‌లో వారు విద్యార్థిగా వున్నప్పటి నుండి వారు నాకు పరిచయమే. వారికి అతి సమీప మిత్రునిగా వున్నాను. దైవ భక్తి, సత్ప్రవర్తనలు, మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికున్న ప్రేమను నేను వారిలో చూశాను. కావున ఈ మహా ఉన్నత పదవిని అలంకరించుటకు వారే అర్హులని, జమాఅత్ వారికే ఈ న్యాసమును అప్పగిస్తుందని నాకు దృఢంగా నమ్మకమున్నది. మిస్టర్ బిలాల్ నటల్ గారు అక్కడుండగానే హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ గారు మూడవ ఖలీఫాగా ఎన్నికైనారని తంతివార్త ద్వారా సమాచామందినది. ఎవరితో భవిష్యత్తులో అల్లాహ్ తఆలా మహా గొప్ప పనులు చేయించ నుండెనో వారి యవ్వనములో ఒక ఆంగ్ల నూతన ముస్లిం దూరదృష్టి కనిపెట్టెను. హుజూర్ దైవ భక్తి, సత్ప్రవర్తనలు, మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికున్న ప్రేమకు వారిని సాక్ష్యముగా నిలిపెను."

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 103,104)*

### జమాఅత్ సేవను అన్నిటికంటే గొప్పగా భావిస్తాను

ఇస్లాం సేవను తనకు అన్నిటికంటే గొప్ప గౌరవముగా భావించుట, దాని సేవకు తమ జీవితమును అంకితం చేయుట, లేనిచో తమ జీవితమును వృథా, పనికిరానిదని ఊహించుట అల్లాహ్, అతని

ప్రవక్తతో గట్టి సంబంధమున్న వ్యక్తి ఆలోచనలు మాత్రమే కావచ్చును. వారు తమ తండ్రి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి)నకు వ్రాసిన లేఖ ఇటువంటి ప్రేరణ కలిగి వుంది. ఆ లేఖలోని కొంత భాగమును ఇచట మేము పొందుపరుస్తున్నాము. వారిట్లు వ్రాసిరి.

అయ్యా!

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు

దాంబికుల గురించి హుజూర్ ఖుత్బాలను చదివినాను, మరో వైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పంక్తిని చదివినాను. తాము బి.ఏ. లేదా ఎమ్.ఏ. అభ్యసించకుండా సత్పురుషులైన మానవులు, ధర్మ సేవకులుగా మారదలచిన నిరుపేదల పట్ల నా దృష్టి వున్నదని ఒక చోట మీరన్నారు. నేను చాలా ప్రభావితమైనాను....ఎల్లప్పటి వలె ఇప్పుడు కూడ నేను సంస్థ సేవకు సిద్ధముగా వున్నానని నేను హుజూర్‌తో విజ్ఞప్తి చేస్తున్నాను. అల్లాహ్ తఆలా సాక్ష్యముగా బి.ఏ., ఎమ్.ఏ. చేయాలనే కోరిక నాకు కూడ ఎన్నడు కలుగ లేదు. ఈ విషయమును నేనింతకు ముందు చెప్పలేక పోయాను. మరి కొన్ని ఇతర ఆలోచనల వలన అవకాశము లభించలేదు. నేను ఇప్పటికే జీవితమును సమర్పించాను. కాని మరల నేను హుజూర్ సేవలో తమను తాము అప్పగిస్తున్నాను. ఈ క్షణం నుండే నేను ధార్మిక సేవకు సిద్ధముగా వున్నాను. జమాఅత్ సేవను అన్నిటికంటే గొప్పగా భావిస్తాను. జమాఅత్ సేవ నుండి దూరముండినచో నా జీవితము, వృథా, సనికిరానిదని భావిస్తాను."

*ఇట్లు,*

*మిర్జా నాసిర్ అహ్మద్*

ఈ ఉత్తరము వలన హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి)నకు లభించిన సంతృప్తి, ఆనందమును వారొక ఉత్తమరములో వ్యక్తపరచిరి. దానిలోని కొంత భాగమును మేమిచట పొందుపరుస్తున్నాము.

చిరంజీవి నాసిర్ అహ్మద్!

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు

నీ సంకల్పములో అల్లాహ్ తఆలా శుభము కలిగించుగాక! నేను స్వయముగా ఈ విషయములో ఎంతో ఆసక్తి కలిగివున్నను ఏమియును చెప్పుటకు ఇష్టపడలేదు. అల్లాహ్ తఆలా స్వయముగా పుణ్య సంకల్పము నకు నిన్ను అనుగ్రహించాలని అల్లాహ్ తఆలాతో దుఆ చేసేవాడిని. ఎందుకనగా నేను చెప్పి నీ సంకల్పమును మార్చుటలో నీ పుణ్యమును వ్యర్థము చేయునట్లగును. నీవు స్వయముగా ఇటు దృష్టి సారించినందులకు సంతోషము. సర్వ ప్రశంసలకు అల్లాహ్‌యే అర్హుడని తెలుపుచున్నాను."

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 107,108)*

## షేర్వానీ తిరిగినట్లయినట్లుంది

అల్లాహ్ తఆలా ప్రత్యేక సహాయ సహాకారమును తెలుపు ఒక ఆసక్తికర సంఘటన ఇచట పొందుపరుస్తున్నాము. ఇది వారికి అల్లాహ్ తఆలాతో వున్నటువంటి ప్రత్యేక సంబంధమును సూచించును.

1979-1980 సం॥లోని విషయము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్ ఇస్లామాద్‌లో మగ్రిబ్, ఇషా నమాజుల తర్వాత ప్రశ్నోత్తరాల సమావేశములో తమను అదుపులో తీసుకొను విషయమును ప్రస్తావించిరి. అప్పుడు వారు లాహెూర్‌లో వుండిరి. మిర్జా లుఖ్మాన్ అహ్మద్ జన్మించు సమయమున వారు తమ సతీమణి సయ్యదహ్ మన్సూరహ్ బేగంను చకిత్సాలయములో చేర్చించి వచ్చిరి. తహజ్జుద్ నమాజ్ చదివి దిండుపై తల పెట్టగానే బంధించబడుతావని దివ్యవాణి అందెను. దాని కొన్ని క్షణాల తర్వాతనే మిలటరీ చేరుకొని తనిఖీ చేయడం మొదలు పెట్టెను. బీరువాలోని ఒక మొలకు వేలాడుతున్న వారి షేర్వానీలో మిలటరీ వారు చెయ్యి పెట్టబోయిరి. దాని కీసలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహు అన్హు గారి ఒక ఉత్తరముండెను. అందులో ప్రమాదము సంభవించే అభ్యంతరకరమైన విషయమేమి లేకుండెను.

కాని తనిఖీ చేసే అధికారి దానిని చదవడం వారికి ఇష్టము లేకుండెను. తనిఖీ చేసే అధికారి ఒక వైపు కీసలో చెయ్యి పెట్టి ఉత్తరమున్న రెండవ వైపు కీసలో చెయ్యి పెట్టబోగా షేర్వానీ ఒక్కసారి తిరిగినట్లు అయ్యెను. తద్వారా అతని చెయ్యి మరల మొదటి సారి చూసిన కీసలోనే పడెను. ఇలా రెండు మూడు సార్లు జరిగినది. అల్లాహ్ తఆలా వివేకముతో అధికారికి ఆ ఉత్తరము దొరక లేదు. వారిని పట్టుకొనుటకు వచ్చిన అధికారితో వారిట్లనిరి. 'మీరు వస్తున్న విషయము నాకు ముందే తెలిసినది. నేను నిరీక్షిస్తుంటిని. మీరే ఆలస్యము చేశారు."

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 171,172)*

## కారాగారములో ఒక మహిమ

స్వయముగా సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) జల్స సాలానా 1969 సం॥లో మహిళలనుద్దేశించి ఇట్లు ప్రసంగించిరి.

"నేను అనేక సార్లు ఈ విషయము తెలిపినాను. ఒక సారి మమ్ములను కూడ అన్యాయముగా కారాగారమునకు పంపినారు. అప్పుడు వేసవి కాలము. ఏ విధంగాను గాలి రాని ఒక చిన్న గదిలో నన్ను మొదటి రాత్రి బంధించారు. తెల్లారితే ఉరి శిక్ష పడే వారిని ఇటువంటి గదిలో బంధిస్తారు. నేను నేలపై పడుకునే వాడిని. కప్పుకొనుటకు ఒక చితికి పోయిన రగ్గు వుండెను. దిండుగా పెట్టుకొనుటకు నా చొక్కా వుండెను. చాలా బాధ కలిగినది. అప్పుడు నేనిట్లు దుఆ చేశాను. ఓ నా పోషకుడా! నేను క్రూరమునకు పాల్పడి, దొంగతనము చేసి, ఒకరి వస్తువు అపహరించి లేదా దోపిడీ చేసి లేదా మరో నేరమునకు పాల్పడి ఈ గదికి రాలేదు. నేను నీ నామమును కీర్తించినందుకు ఇక్కడికి చేరుకున్నానని నేను భావిస్తున్నాను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను ప్రజల హృదయములలో నాటుటకు ఏర్పాటు చేసిన జమాఅత్‌లో నేనున్నాను. ఓ నా పోషకుడా! ఇక్కడికి చేరుకున్నందుకు నాకు ఎలాంటి దు:ఖము లేదు. నేనెలాంటి ఫిర్యాదు చేయడం లేదు. త్యాగమునకు నాకొక

అవకాశమిచ్చినందుకు నేను సంతోషపడుతున్నాను. నాకు కలుగుతున్న ఈ బాధకు నా దృష్టిలో ప్రాముఖ్యత లేదు. కాని ఊపిరాడని ఈ గదిలో నేను నిద్ర పోలేను అన్నది వాస్తవము. ఈ దుఆ చేస్తున్నప్పుడు నేను కండ్లు మూసికొని వుంటిని. నేను అధిక ప్రసంగం చేయడం లేదు. అప్పుడు నా దగ్గర ఎయిర్ కండీషనర్ వున్నట్లు నాకనిపించింది. దాని నుండి మంచి చల్లని గాలి రావడం మొదలైనది. తద్వారా నేను నిద్రలోకి జారుకుంటిని.

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 173)*

## ఇక్కడి నుండి వెళ్లిపో

1954 సం॥లోని విషయము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు ఆదేశము మేరకు వారు తాలీముల్ ఇస్లాం కళాశాల రబ్వా నిర్మాణ పనులకు పూర్తిగా పర్యవేక్షకులుగా వుండిరి. తీవ్ర ఎండ, వేడి మండుతున్న రోజులవి. కాని వాతావరణ కాఠిన్యమును ఖాతరు చేయకుండా తమ యజమాని ఆదేశమును పాటిస్తు రాత్రింబవళ్లు శ్రమిస్తుండిరి. అప్పుడు ఒక విశ్వాసభరిత సంఘటన సంభవించినది. దీని ద్వారా వారికి అల్లాహ్ తఆలాతో వున్న సంబంధము స్పష్టమగుచున్నది. చౌధ్రి ముహమ్మద్ అలీ ప్రిన్సిపల్ తాలీముల్ ఇస్లాం కళాశాల రబ్వా గారిట్లు వ్రాసిరి.

"అల్లాహ్ తఆలా శుభముల, ఉపకారముల విభిన్న, విచిత్ర దృశ్యములను చూశాను. హాల్ కప్పు (lintel) పడుతున్నప్పుడు పెద్ద మొత్తములో సిమెంటు కంకర, ఇసుక కలిపి సిద్ధము చేయబడెను. కాని నల్లటి మేఘాలు తరుముకొచ్చి చీకటయ్యేను. వారు చెయ్యి లేపి మేఘాల వైపు సంజ్ఞ చేస్తూ ఇట్లనిరి. దాని భావమేమనగా ఇది బీద జమాఅత్ చందాల నగదు. నువ్వు వర్షించినచో ఈ నగదు వృథా అగును. ఇక్కడి నుండి వెళ్లిపో. ఈ విధంగా వారు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఫిర్యాదు చేసిరి. ఈ దుఆ ఆమోదించబడి, మేఘాలు వచ్చిన మార్గాన తిరిగి

వెళ్లిపోయెను."

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 189)*

## అల్లాహ్ నా అనుమానమును తొలగించవలసి వుండెను

వారి తహజ్జుద్ నమాజ్ చదువు విషయమును తెలుపుచు చి॥ అమ్తుష్షకూర్ గారిట్లు తెలిపిరి.

"నేను తరచుగా ఇట్లు ఆలోచించే దానిని. అధిక ప్రజలు తాము తహజ్జుద్ ప్రార్థన చదువు విషయమును ప్రస్తావిస్తుంటారు. కాని మా నాన్న గారెన్నడు ప్రస్తావించ లేదు. చదువుతుండగా నేను కూడ ఎన్నడు చూడ లేదు. నా అనుమానమును అల్లాహ్ తఆలా దూరము చేయవలసి వుండెను. కావున ఒక రోజు అర్ధ రాత్రి దాహము కలిగినందున నేను నిద్ర లేచి, మంచి నీళ్లు త్రాగుటకు నాన్న గారి గది నుండి పోవలసి వచ్చెను. అక్కడ నఫిల్ చదువుతుండగా నాన్న గారిని చూచితిని. మంచి నీళ్లు త్రాగి తిరిగి వస్తున్నప్పుడు వారు నమాజ్ ముగించుకొని వుండిరి. ఆ మసక చీకటిలో నేను వారిని చూడగా ఏదో దొంగతనము చేస్తున్నట్లు నేను పట్టుకున్నాననే విధమైన లజ్జత వారి ముఖముపై కనిపిస్తుండెను.

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 217,218)*

## అల్లాహ్ పట్ల అభిమానము

వారి ద్వితీయ సతీమణి సయ్యదహ్ తాహిరహ్ సిద్దీఖహ్ గారిట్లు తెలిపిరి.

హుజూర్ (హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్) గారికి తమ పోషకునితో అతి సమీప, విడదీయరాని, విశాల సంబంధముండెను. దీని వివరములు నాకు తెలియదు, ప్రస్తావించు శక్తి కూడ నాలో లేదు. కాని నేడు కూడ వారి ఉపన్యాసములు, ఖుత్బాలలో అనేక సార్లు చెప్పిన ఒక పదము నా చెవులలో తియ్యదనమును కలుపును. ఎంతో ప్రేమతో 'రబ్' (పోషకుడు) అనే పదాన్ని పలికేవారు. వారెంతో చక్కగా ఈ పదాన్ని విశాల దృక్పథంలో పలుకేవారు. ప్రపంచములో

స్వచ్ఛమైన దైవ ఏకత్వము స్థాపించాలని, ప్రపంచమంతటా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాక నీడన చేరాలనే ఏకైక సంకల్పము వారి జీవిత ఉద్దేశ్యము, వారి హృదయ ఆవేదనగా వుండెను. కనుక తమ పోషకుని ఆస్థానములో ఇట్లు ప్రార్థన చేసిరి.

"ఓ మా అల్లాహ్! మా ప్రియమైన పోషకుడా! బలహీనులైన, వనరులు లేని ఈ దాసులు నీ కొరకు ప్రజల మనసులను జయించి, వారిని నీ పాదాల చెంతన చేర్చునట్లు చేయుము. ప్రళయ దినము వరకు ప్రతి గృహములో, గృహములలో నివసిస్తున్న వారి ప్రతి హృదయములో లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్రసూలుల్లాహ్ పిలుపు, ప్రపంచములోని ప్రతి ఒక్కరి నోటి నుండి అల్లాహు అక్బర్ నినాదము మారు మ్రోగునట్లు చేయుము!"

*(జల్సా సాలానా దుఆలు)*

మరల అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు వేడుకొనిరి.

"ఓ మా దయామయుడా! నీ హస్తములతో ఈ చేతులనే తెల్లటి (మహిమ గల) చేతులుగా మార్చుము. నీ సౌందర్యము, హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవము ప్రపంచముపై బహిర్గతమగు గాక! ఇస్లాం, హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గర్వితుడైన శత్రువు తన తల సిగ్గుతో దించుకొనునట్లు చేయుము."

వారు నమాజ్ చదువుతున్నప్పుడు వారి ముఖముపై అతి దు:ఖము కనిపించేది. నమాజ్ సలుపుచుండగా నేను అనేక సార్లు వారి ముఖమును ఎంతో శ్రద్ధగా చూచితిని. తమ సంపూర్ణ శ్రద్ధతో చదువుతున్నట్లు వారి నుదుట ఏర్పడే ఒంపుల ద్వారా స్పష్టమయ్యేది. వారు రోధిస్తున్నారని వారి ముఖము నుండి కనిపించేది.

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 163)*

## దుఆ ఆమోద చమత్కారము

వారి (రహ్మ) ఖిలాపత్ హయాంలో జమాఅత్ మొత్తం దుఆ ఆమోదపు అనేక సంఘటనలను చూసెను. వీటిలోని కొన్ని ముద్రించ బడినవి. కాని చాలా వరకు ప్రజల నోట మాత్రమే వ్యాపించినవి. ఒక రోజు వారు (రహ్మ) తమ మంచముపై కూర్చొని వుండగా ఇట్లనిరి.

"నన్ను అల్లాహ్ తఆలా ఎంతగా కరుణిస్తున్నాడో చూడండి. నేను అతని బలహీన దాసుడను కాని కుమారుడు జన్మించునని నేను చెప్పినచో అతడు కుమారున్నే ప్రసాదిస్తాడు."

ఇలా చెప్తున్నప్పుడు వారి విధానము, వారి ధ్వని, వారి ముఖ కవళికలు నేడు కూడ నాకు గుర్తున్నాయి. అతి వినయముతో, తమ పోషకుని ప్రేమలో లీనమైన ముఖము కనిపిస్తుండెను.

కావున చాలా సార్లు వారు కుమారుని పేరు మాత్రమే సూచించగా కుమారుడే జన్మించెను. లేదా అమ్మాయి పేరు మాత్రమే సూచించగా అమ్మాయే జన్మించెను. ఇటువంటి సంఘటనలు చాలా వున్నవి. సంవత్సరాల కొద్ది సంతానము జన్మించని చోట వారి దుఆలను ఆమోదిస్తూ వివాహమై అనేక సంవత్సరములు గడిచిన వారికి అల్లాహ్ తఆలా సంతానము ప్రసాదించెను. అఫ్రీకాలోని ఒక స్త్రీకి వివాహమై 40 సం॥లు గడిచినందున సంతానము కలిగే వయసు దాటిన తర్వాత కూడ వారి (రహ్మ) దుఆల శుభముతో సంతానము కలిగెను.

లెక్కకందని రోగులకు అల్లాహ్ తఆలా మహిమాన్వితముగా వారి దుఆ ఫలితముగా స్వస్థత ప్రసాదించెను. నమ్మదగ్గని ఒక సంఘటన మాత్రమే ఇచట ప్రస్తావిస్తున్నాము.

మౌల్వీ అబ్దుల్ కరీమ్ కారఘుడి అహ్మదియ్య జమాఅత్ మురబ్బి గారు Multiple Myeloma వంటి వినాశనకర వ్యాధికి గురైరి. (ఇదొక రకమైన క్యాన్సర్) వ్యాధి చివరి దశకు చేరుకొనగా స్పృహ తప్పిపోయిరి. చికిత్స చేయలేమని వైద్యులు తేల్చి చెప్పిరి. హజ్రత్ ఖలీఫతుల్

మసీహిస్సాలిస్ (రహ్మ)నకు దుఆ కొరకు విన్నపము పంపబడెను. వారిట్లు సందేశము పంపిరి.

"ఉదయం సాయంత్రం సుచ్చి (ఒక రకమైన ఔషధ మొక్క) ఇవ్వండి. ఆసుపత్రిలోనే వుంచండి. ప్రత్యేక దుఆలు చేయబడుచున్నవి."

మృతులను బ్రతికించు మహిమ గల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆధ్యాత్మిక ఉత్తరాధికారి దుఆల శుభముతో నిజంగానే ఒక మృతుడు మరల బ్రతికెను. ఆ మౌల్వీ గారికి అల్లాహ్ తఆలా అనంతరం 15,16 సం॥ల జీవితము అనుగ్రహించెను.

1976 సం॥లో వారు (రహ్మ) గుర్రము నుండి క్రింద పడి పోగా నడుములో మూడు చోట్ల ఎముక దెబ్బ తినెను. అప్పుడు వారిట్లనిరి.

"ఇక ముందు మీరెన్నడు సక్కగా కూర్చోలేరని నాకు వైద్యులు చెప్పిరి. ఓ అల్లాహ్! నా బాధ్యతలు ఈ విధంగా వున్నాయి. కావున నాకు సంపూర్ణ స్వస్థత కలిగించుమని నేను దుఆ చేసితిని."

మూడు నెలల వరకు వారు మంచానికే పరిమితమైరి. అనంతం మహిమాన్వితంగా అల్లాహ్ తఆలా వారికి స్వస్థత కలిగించెను. తద్వారా గతము మాదిరిగానే వారు తమ బాధ్యతలను నిర్వర్తించ సాగిరి. అల్‌హందు లిల్లాహ్.

*(హయాతె నాసిర్ రచన మహ్మూద్ ముజీబ్ అస్గర్ పుట 167,168)*

### అల్లాహ్ తఆలాకు ఏదియును అసాధ్యము కాదు

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) ఇట్లనిరి.

రబ్వాలోని ఒక వ్యక్తి ఉత్తరము నాకిట్లు అందెను. నా ఇద్దరు సమీప బంధువులకు ఉరిశిక్ష పడినది. కాని అసలు నేరస్తుడు తప్పించు కున్నాడు. నేరము చేయని మాకు శిక్ష పడుతుంది. హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టు కూడ ఇదే తీర్పును కొనసాగించినందున తప్పించుకునే మార్గము లేదు. కావున మేము కరుణకు అప్పీలు చేసుకుంటున్నాము. మా కొరకు దుఆ చేయండి.

నేను దుఆ చేస్తాను. అల్లాహ్ తఆలా ఎంతో శక్తిమంతుడు, కారుణ్యమూర్తి. అతనికి ఏదియును అసాధ్యము కాదు. నిరాశ పడకండని నేను వారికి ఉత్తరము వ్రాశాను. కొన్ని రోజుల తర్వాత అల్లాహ్ తఆలా కృపానుసారము న్యాయస్థానము మమ్ములను నిర్దోషులుగా ప్రకటించినదని వారి ఉత్తరము నాకు అందినది.

*(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015–*
*1 అక్టోబర్ 2015 పుట:14)*

## స్వస్థత కలుగదని ఎవరంటున్నారు?

ముహమ్మద్ అమీన్ ఖాలిద్ గారు జర్మని నుండి ఇట్లు వ్రాసిరి. గత 45 సం॥ల క్రితం నా యదలోని ఎముకలో నొప్పి మొదలయింది. వివిధ వైద్యులతో చికిత్స చేయించుకున్నాను. అన్ని రకాల పరీక్షలు చేయబడెను. కాని నొప్పిలో ఎలాంటి తేడా రాలేదు. తుదకు వైద్యులు కూడ ఏమియును తోచక చికిత్స కాదని చెప్పి కొన్ని రోజులు మాత్రమే జీవితము మిగిలి యున్నదని ఇదే బాధతో శేష జీవితము గడపమని అనిరి. అదే సమయములో అనగా 1980 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) హంబర్గ్ వచ్చిరి. స్వాగతం పలుకుటకు నేను కూడ వరుసలో నిలబడి వుంటిని. కరచాలనం చేయు సత్కారము పొందుతున్నప్పుడు నా బాధను తెలియ జేసి, వైద్యులు చికిత్స లేదని చెప్పి నాకు ఈ బాధ నుండి మోక్షము లభించదని చెప్పిన విషయము కూడ తెలిపితిని. .

బదులగా హుజూర్ అత్యంత వైభవముగా ఇట్లనిరి.

“స్వస్థత కలుగదని ఎవరంటున్నారు. అనంతరం హుజూర్ నా చొక్కా కున్న ఒక గుండీని తన పవిత్ర హస్తముతో తీసి నా యదపై ఒక గుండ్రటి గీత గీసి ఇట్లనిరి. ఇక్కడ నొప్పి అవుతుందా? అవును హుజూర్ అని నేను వేడుకొంటిని. సమాధానముగా హుజూర్ ఇట్లనిరి. “మనము దుఆ చేయుదుము. ఇన్‌షాఅల్లాహ్ స్వస్థత కలుగును. మీరు ఆందోళన

చెందకండి!"

అనంతరం అమీన్ గారిట్లు తెలిపిరి. ఈ సంఘటన జరిగి ఇప్పటికి 35 సం॥లు గడిచినవి. ఆ రోజు నుండి నేటి వరకు ఆ బాధ నాకు గతములో ఎన్నడు లేనట్లే ఆరోగ్యముగా వున్నాను.

*(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015–
1 అక్టోబర్ 2015 పుట:15)*

## తప్పక మగ సంతానము కలుగును

మియా ముహమ్మద్ అస్లమ్ పత్తూకి నివాసులు ఇట్లు తెలిపిరి.

1965 సం॥లో నాకు వివాహమైనది. వివాహమై 12 సం॥లు గడిచినను నాకు సంతానము కలుగ లేదు. నా బంధువులందరు అహ్మదియేతరులే. ఖాదియానీ అయినందున సంతానము కలుగుదని బంధవులు, గ్రామస్తులు వ్యంగ్యంగా మాట్లాడసాగిరి. నేను అన్ని రకాల వైద్యము చేయించుకున్నాను. కాని సంతానము కలుగ లేదు. అప్పుడు ఈ పరిస్థితులన్నిటిని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు కు వ్రాసి దుఆ కొరకు మనవి చేసితిని. లేఖకు సమాధానముగా హుజూర్ ఇట్లు వ్రాసిరి. 'అల్లాహ్ తఆలా మిమ్ములను ఎన్నడు వృథా చేయడు. తప్పక మగ సంతానముతో కనికరించును.' వర్తమాన ఖలీఫా దుఆ చేసిన తర్వాత నాకు నలుగురు కుమారులు కలిగిరి. ఇతనికి సంతానము ఎలా కలిగినదని అందరు ఆశ్చర్యానికి లోనైరి. నా భార్యకు సంతానము కలిగే అవకాశము లేనే లేదని అనగా వైద్యపరంగా సంతాన యోగ్యురాలు కాదని అంతకు ముందు ఒక వైద్యురాలు చెప్పెను. అల్లాహ్ ఖలీఫతుల్ మసీహ్ దుఆ శుభముతో చూపిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఇది సజీవ సంకేతమని నేను ప్రజలకు చెప్పే వాడిని.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015–
1 అక్టోబర్ 2015 పుట:15)*

# హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా

హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (నాలుగవ ఉత్తరాధికారి) రహిమహుల్లాహు తఆలా 1928 డిసెంబర్ 18 తేదీన ప్రశాంతి నిలయమైన ఖాదియాన్‌లో జన్మించిరి. వీరు ఈ కాలపు ఇమామ్ అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనుమలు, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) సుపుత్రులు. ఇటువంటి ఉన్నత స్థాయి తాత, ఇంతటి గొప్ప స్థాయి తండ్రి గుణములు, లక్షణములను తలికించి, చదివి, విని పెరిగిన వ్యక్తి నిస్సందేహంగా నిష్ఠాపరత, పవిత్రత, అద్భుత విద్య, శిక్షణ, ఉత్తమోత్తమ గుణగణాలు కలిగి వుండుట సహజమే.

తండ్రి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి), తల్లి హజ్రత్ మర్యమ్ బేగం (రజి) గార్ల మహత్తర శిక్షణ ప్రభావము వారిపై గట్టిగా పడెను. దీని అనివార్య ఫలితముగా వారు బాల్యము నుండే నిష్టాపరులు, పవిత్రులు, అల్లాహ్ తఆలా ఉనికి పట్ల గ్రహించువారిగా వుండిరి.

వారు పాఠశాల విద్యతో పాటు జామిఅ అహ్మదియ్యాలో విద్యనభ్యసించి షాహిద్ పట్టా కూడ పొందిరి. 1982 జూన్ 10 తేదీన వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాలుగవ ఖలీఫాగా ఎన్నికైరి. వారి చిన్నతనములోనే అల్లాహ్ తఆలా వారి తండ్రి గారైన హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి)నకు దివ్యవాణి ద్వారా తాహిర్ పెద్ద వారైన తర్వాత ఖలీఫా అవుతారని వార్తనందించెను.

చదువు పూర్తి చేసుకున్న అనంతరం వెంటనే వీరు ధార్మిక సేవలో తలమునుకలైరి. చాలా ఉన్నత పదవులను అలంకరిస్తూ సేవలందించు

అనుగ్రహము పొందిరి. వారికి అల్లాహ్ తఆలా ప్రత్యేక విద్యార్హతలు, సామర్థ్యము, ఉపన్యాస, వ్యాస, రచన ప్రతిభ ప్రసాదించెను. ఖిలాఫత్ కంటే ముందు వారు నిర్వహించిన ప్రశ్నోత్తరాల సమావేశములలో ప్రజలు సుదూర ప్రాంతముల నుండి వచ్చి పాల్గొనే వారు.

వారు సుమారు 21 సం॥లు ఖిలాఫత్ లాంటి గొప్ప పదవిని అలంకరించి ఘనకార్యములు చేపట్టిరి. ఇందులో అల్లాహ్ తఆలా పెద్ద పెద్ద మహిమలను చూపెను. బాహ్య రూపంలో అసాధ్యమైన పరిస్థితులలో అల్లాహ్ తఆలా వారిని లండన్‌నకు పంపించెను. అస్లమ్ ఖురైషీని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె (రహ్మ) అపహరించి హత్య చేయించారని ఒక కుట్రకు పాల్పడుతూ ముల్లాలు ఆరోపిస్తుండిరి. కావున అదృశ్యమైన అస్లమ్ ఖురైషీని బయటికి తెప్పించి అల్లాహ్ తఆలా ముల్లాలను, క్రూరుడైన జియావుల్ హఖ్‌ను అవమానపరచెను. హుజూర్ (రహ్మ) ముబాహిల ఫలితముగా ఈ కాలపు క్రూరుడైన, ఫిర్ఔన్, నియంత (డిక్టేటర్) పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియావుల్ హఖ్‌ను అల్లాహ్ తఆలా నాశనము చేసెను. అతడు పాకిస్తాన్‌లోని అహ్మదీయులను అతి కిరాతకంగా హింసించెను. వఖ్ఫె నౌ లాంటి అద్భుత పథకమును హుజూర్ (రహ్మ) ప్రారంభించారు. అంతర్జాతీయ బైఅత్ వారి ఖిలాఫత్ హయాంలోనే మొదలయ్యెను. విభిన్న ప్రయోజనములు గల ఎమ్.టి.ఏ. ను వారు ఆరంభించి, దానిని ఉన్నత స్థాయికి చేర్చిరి.

నమాజ్ పట్ల ప్రేమ కలుగుట అల్లాహ్ తఆలా పట్ల ప్రేమకు సంకేతమని ఇంతకు ముందు కూడ తెలుపనైనది. అల్లాహ్ తఆలా ఆస్థానములో సాష్టాంగము చేయుట, అతనితో దుఆలు చేయుట, అతనిపై సంపూర్ణ నమ్మకము కలిగి వుండుట అల్లాహ్ తఆలాతో గల సంబంధము నకు నిదర్శనమగును. కావున వారి దుఆల ఆమోదము, నమాజ్‌తో వారికున్న అభిమానము, ఆసక్తికి సంబంధించిన సంఘటనలను ఇచట పొందుపరుస్తున్నాము.

## ఎవరి దుఆ ఆమోదించబడునో అతనికి రెండు గేలన్‌ల పెట్రోలు, కారు బహూకరించబడును

ఒక మారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు తమ కుటుంబ సభ్యులతో కలిసి (ఒక ప్రయాణము నుండి) తిరిగి వస్తుండిరి. వాహనములోని పెట్రోలు దాదాపు అయిపోనున్నదని మార్గమధ్యలో తెలిసెను. పెట్రోలు సూచక ముళ్లు సున్నా వరకు చేరుకున్నది. వాస్తవానికి బయలు దేరే సమయమున పెట్రోలు పోయించ వలెనని వారికి జ్ఞాపకము లేకుండెను. ఇప్పుడు సగం దూరం చేరుకోగా ఇంకా సగం ప్రయాణం మిగిలే వుండెను. మేము చేరుకోవలసిన గమ్యము ఖాదియాన్ వరకు రహదారిలో ఎక్కడా పెట్రోలు పంపు లేకుండెను. అప్పుడు హజ్రత్ ఖలీఫా సాని (రజి) తమ పిల్లలనుద్దేశించి ఇట్లనిరి. పిల్లలారా! రండి మనమందరము అల్లాహ్ తఆలా ఆస్థానములో దుఆ చేద్దాం. ఓ అల్లాహ్ ఈ కష్టమును మా ప్రయాణానికి అడ్డంకిగా మార్చకుము. తన ప్రత్యేక శక్తితో ఇలాగే మేము ఖాదియాన్ చేరుకునేటట్లు చేయుము. ఎవరి దుఆ స్వీకరించబడునో ఖాదియాన్ చేరుకున్న తర్వాత అతనికి రెండు గేలెన్‌ల పెట్రోలు, వాడు కొనుటకు కార్ ఇస్తానని నేను వాగ్దానము చేస్తున్నాను

ఈ విషయము మా శిక్షణ కొరకు హజ్రత్ ఖలీఫా సాని (రజి) సాధారణముగా అని వుండవచ్చును. కాని తర్వాత జరిగిన విషయమేమనగా హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ గారి ఇతర సోదరులు, సోదరీమణులు ఈ విషయము వైపు ప్రత్యేక శ్రద్ధ కనబర్చ లేదు. కాని పిన్నవయస్కుడైన తాహిర్ అహ్మద్ అతి శ్రద్ధ, ఏకాగ్రతతో అల్లాహ్ తఆలాతో దుఆ చేయుటలో నిమగ్నమై వుండెను. ఇదే పరిస్థితిలో కార్ ఖాదియాన్ చేరుకొనెను. ఖాదియాన్ చేరుకున్న తర్వాత తాహిర్ అహ్మద్ గారు నిస్సంకోచంగా ఇట్లనిరి. "అబ్బాజాన్! నేను నిరంతరం దుఆ చేశాను. మీరు చెప్పినప్పటి నుండి నేను దుఆ చేస్తూనే వున్నాను."

కావున వాగ్దానము మేరకు హజ్రత్ ఖలీఫా సాని (రజి) రెండు గేలెన్‌ల పెట్రోలు, కార్ నడుపుకొనుటకు అనుమతించిరి. తద్వారా తాహిర్ అహ్మద్ ఆనందముతో విహారమునకు బయలు దేరిరి.

*(ఒక దైవ పురుషుడు పుట 77,78)*

## దైవాన్వేషణ - దైవ సంబంధము

ఇది వారి బాల్యపు సంఘటన. చిన్నప్పటి నుండి వారికి దుఆ పట్ల ఎంత శ్రద్ధ యుండెనో దీని ద్వారా తెలియును. యవ్వనములో అడుగు పెట్టగానే దైవాన్వేషణ ఒక ప్రశ్నగా మారి వారి మనసు, మెదడును ఆవహించుకొనెను. అల్లాహ్ తఆలా ఉనికి నిశ్చయముగా వున్నచో అతని నిరూపణ తమ ఉనికిలో కనిపించవలెను. కావున వారు దివారాత్రులు దుఆలో నిమగ్నమైరి. అల్లాహ్ తఆలా వారి దుఆలను ఆమోదించెను. కావున స్వప్నము ద్వారా తన ఉనికి సాక్ష్యమిచ్చెను.

వారిట్లు తెలిపిరి.

“ఇది నా జీవితములోని ఒక కఠినాతికఠనమైన రోజు. ఒక బాధ, ఇబ్బందికరమైన పరిస్థితి నన్ను మనసులోనే వ్యాకులతకు గురి చేస్తుండెను. ఒక కనిపించని, భావాలకందని శక్తిని విశ్వసించుట, జీవితాంతం ఇదే అభిప్రాయము, ఆలోచన భవనమును నిర్మించుట ఒక సులభమైన విషయము కాదు. ఇదే చ్యాలంజ్ నాకు ఎదురయ్యెను. ఇది నన్ను తీవ్ర ఒత్తిడికి గురి చేసెను. ఒక విచిత్రమైన బాధాకర ఉద్వేగమది. కావున నేను అందోళనకు గురైతిని. సూత్రపాయంగా దేవుని ఉనికి వున్నదని నాకు నమ్మకముండెను. కాని వాస్తవముగా అతడున్నాడా? వున్నచో నాకు అతడు తన ముఖము చూపునా?” అని గ్రహించసాగితిని.

ఇందుకు ఒక్కోసారి మస్జిద్‌నకు వెళ్లి గంటలకొద్ది ప్రార్థనలలో నిమగ్నము కాగా మరొక్క సారి తమ గదిలోనే రాత్రంతా ప్రార్థనలో గడిపేవారు. ఈ విషయమును వారిట్లు తెలిపిరి.

“నేను అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు దుఆ చేసేవాడిని. “ఓ

అల్లాహ్ నువ్వు వున్నచో నేను నిన్ను వెతుకుతున్నాను. నేనున్నానని నువ్వు నాకు తెలుపుము. లేనిచో నేను మార్గము తప్పే అవకాశమున్నది. సన్మార్గము తప్పి పోయినచో బాధ్యత నాదే అగునా? నాదే కావచ్చునని కూడ నేను ఊహించే వాడిని. ఓ అల్లాహ్! బాధ్యత మాత్రం నాది కాకూడదని నేను దుఆ చేసే వాడిని."

"ఒక దైవ పురుషుడు" అనే పుస్తక రచయిత ఐన్ ఆడమ్ సన్ ఇట్లు వ్రాసిరి.

అనంతరం ఒక సాయంత్రం వారొక ఆధ్యాత్మిక అనుభవము పొందిరి. తద్వారా దైవ ఉనికి అనే ప్రశ్న వారి కొరకు శాశ్వతంగా పరిష్కారమయ్యెను. వారు స్వయముగా ఇట్లు తెలిపిరి. ఈ అనుభవమును బాహ్య రూపంలో పరిశీలించినచో దైవ ఉనికి కొరకు దీనిని ఒక గొప్ప శక్తివంతమైన సాక్ష్యమని అనలేము. కాని తాము చేసిన దుఆకు ఇదొక సమాధానమని వారికి నమ్మకముండెను.

"మెలకువ, నిద్రకు మధ్య స్థితి అనగా ఒక రకమైన కునుకులో నేనొక స్వప్నము ఇట్లు చూచితిని. పృథ్వీ మొత్తం ఒక బంతి ఆకారంగా మారెను. దానిపై కనిపించినంత దూరము వరకు ఎలాంటి ప్రాణి గుర్తులు కనిపించడం లేదు. ప్రజలు లేరు, నగరములు, జనావాసాలు లేనే లేవు. అనగా ఏమియును లేదు. కేవలం భూమి మాత్రమే వున్నది. ఇంతలోనే భూమిలోని ప్రతి అణువణువు కంపించడం మొదలయ్యెను. ఒక భక్తితో ఇట్లు అరుస్తుండెను. మన దేవుడు! మన దేవుడు! ఒక్కొక్క కణం తమ జీవిత అంతిమ ఉద్దేశము ఇదేనని ప్రకటిస్తుండెను.

లోకమంతా ఒక విచిత్రమైన కాంతితో నిండి పోయెను. ఒక్కొక్క వస్తువు ఒక రాగము, ధ్వనితో వ్యాపించడం, ముడుచు కోవడం మొదలయ్యెను. వీటితో పాటు నేను సైతం ఈ పదములను పలుకుతూ ఇట్లనుచున్నట్లు భావించితని. మన దేవుడు! మన దేవుడు!"

పుస్తక రచయిత ఇట్లనిరి. ఇప్పుడు వారు పూర్తిగా మెలకువ లోకి

వచ్చిరి. కాని ఆ దృశ్యమును అలాగే తిలకిస్తుండిరి. అనంతరం వారి సందేహాలన్ని శాశ్వతంగా తొలగిపోయినవి.

*(ఒక దైవ పురుషుడు పుట 81,83)*

## దైవ వాణి - దైవ సంబంధము

స్వప్నము ద్వారా వారికి అల్లాహ్ తఆలా ఉనికి లభించిన తర్వాత వారి దుఆలు కూడ వరుసగా ఆమోదించబడడం మొదలయ్యెను. అల్లాహ్ తఆలా దివ్యవాణి ద్వారా వారిని సత్కరించెను. అల్లాహ్ తఆలా ఉనికి పట్ల దివ్యవాణి ఎంతటి గట్టి సాక్ష్యమనగా అనంతరం ప్రపంచమంతా దేవునిని నిరాకరించినను దివ్యవాణి పొందిన వ్యక్తి నిరాకరించ లేడు. అతడు అతని ప్రేమలో ప్రగతి చెందును. వారిట్లనిరి.

"యదార్థమేమనగా నేను బాల్యములో కూడ దుఆ చేసినప్పుడు అది ఆమోదించబడేది. కాని ఈ భావాలలో నా ఊహలు మాత్రమే వుండవచ్చునని నేను అప్పుడప్పుడు ఆలోచించేవాడిని. కాని దైవ ఉనికి పట్ల ఖండించలేని సాక్ష్యములను నేను నా కళ్లారా చూసినప్పుడు నా బలహీన దుఆలు తరచుగా ఆమోదించబడినందున ఈ విషయము నిస్సందేహంగా నా కొరకు ఒక దృఢమైన, సజీవ సాక్ష్యముగా నిలిచెను. ఆమోదించబడిన ఆ దుఆలు అనుకోకుండా లేదా యాధృచ్ఛికంగా జరిగినవి కావని నాకు నమ్మకమున్నది. తుదకు ఈ దైవ ఉనికిని నిరూపించు సాక్ష్యము క్రమంగా పెరుగుతూ, దృఢమగుతు పోయినది. అనంతరం అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో నేరుగా తన సువార్త వాణితో సైతం నన్ను సత్కరించిన సమయము కూడ వచ్చెను."

*(ఒక దైవ పురుషుడు పుట 84,85)*

## దుఆ ఆమోదము - దైవ సంబంధము

దుఆ ఆమోదము దైవ సంబంధమునకు ఒక పెద్ద నిదర్శనము. ఎవరినైనా అల్లాహ్ తఆలా తన ఖలీఫాగా ఎన్నుకున్నచో అతని దుఆలను అధికముగా ఆమోదించును. ఎందుకనగా ఆ వ్యక్తి ఖలీఫా అయిన తర్వాత

దైవ సంబంధములో చాలా ముందడుగు వేయును. సంబంధము పెరిగిన కొద్ది దుఆలు కూడ అదే రీతిలో ఆమోదించబడును.

వారి దుఆలు ఆమోదించబడిన పలు సంఘటనలను ఇచట పొందుపరుస్తున్నాము. వారిట్లు తెలిపిరి.

దుఆ చేస్తున్నప్పుడు సువార్తవాణి ద్వారా దుఆ ఆమోదించబడినట్లు చెప్పబడదు. కాని పవిత్ర ఖుర్ఆన్‌లోని ఒక సూక్తి తక్షణమే నాపై అవతరించును. ఈ విషయముతో దానికి గట్టి సంబంధముండును. ఏ సమస్య పరిష్కారము కొరకు నేను దుఆ చేస్తుంటినో దానికి గుర్తుగా నా దుఆ ఆమోదించబడినట్లు నాకు సందేశమందినదని నేను అర్థము చేసుకునేవాడిని.

నేను దుఆ చేస్తున్నప్పుడు సంఘటనలు ఒక క్రమంలో వరుసగా సంభవించును. వాటిని ఎట్టి పరిస్థితిలో యాదృచ్ఛికముగా జరిగినవని అనలేము. తుదకు ఒక నాస్తికుడు లేదా అవిశ్వాసుడు కూడ వాటిని నిరాకిరంచ లేడు. నేను మీకొక చిన్న ఉదాహరణ తెలుపుతున్నాను.

నేను నా భార్య, పిల్లలతో కలిసి అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పర్యటిస్తున్నప్పటి సంఘటన ఇది. క్రొత్తగా వచ్చినందున నేను పలు నగరాలలో దారి తప్పిపోతాననే అనుమానము నాకు కలిగెను.

ఇలా జరిగే అవకాశమున్నందున నేను దుఆ చేస్తుంటిని. అకస్మాత్తుగా పవిత్ర ఖుర్ఆనలోని ఒక సూక్తి నాకు గుర్తు చేయించబడెను. కావున నేనిప్పుడు దారి తప్పిపోనని, ఆకలి, దాహం వలన ఎలాంటి ఇబ్బంది కలుగదని నాకు నమ్మకము కలిగెను.

అర్థ రాత్రి దాటిన తర్వాత సుమారు ఒకటిన్నరకు మేము షికాగో చేరుకున్నాము. షికాగో ఒక విశాలమైన, చాలా మైళ్ల దూరాన వ్యాపించి వున్న నగరము. దాని పొడవు సుమారు 96 మైళ్ల దూరము వుండవచ్చును. ఈ అంచనా పూర్తిగా సరి కాకపోవచ్చును. కాని ఈ నగర పొడువు అత్యంత దూరమున్న విషయములో సందేహం లేదు. అప్పుడు నా దగ్గర

పట్టణ పటం కూడ లేకుండెను. నా భార్యను, పిల్లలను ప్రశాంతంగా కారులోనే నిద్ర పోవాలని వారికి చెప్పితిని. నేను స్వయముగా వాహనము నడుపుచుంటిని. మొదట కొన్ని సార్లు కుడి వైపు తిరిగిన తర్వాత కొన్ని సార్లు ఎడమ వైపు తిరిగినాను. ఇలా చాలా సమయం వరకు బండి నడిపినాను. ఒక పెట్రోల్ పంపు వద్ద బండి ఆపి, నేను అహ్మదియ్య మస్జిద్‌నకు ఫోన్ చేశాను. అహ్మదియ్య మస్జిద్ రెండు వీధులు దాటిన తర్వాత సమీపములోనే వున్నదని తెలిసినది.

ఇదే రకమమైన ఒక సంఘటన నార్వేలో కూడ సంభవించినది. మాకు ఆతిథ్యమిచ్చువారు ఎక్కడున్నారో మీకు తెలుసా అని నేను ఒక వ్యక్తిని ఆంగ్లములో ప్రశ్నించగా అతడు చాలా నిర్మలముగా ఇట్లు సమాధానమిచ్చెను. "అవును. వారు మా పొరుగున మా ఇంటి ప్రక్కనే వుంటారు."

హాలేండ్‌లో సైతం ఇటువంటి అనుభవమే ఎదురైనది. అహ్మదియ్య మస్జిద్ ఎక్కడున్నదో చెప్పగలరా? అని మేము అక్కడ కొందరు పిల్లలను ప్రశ్నించగా వారిట్లు బదులిచ్చిరి. "అహ్మదియ్య మస్జిద్? ఇదేమైనా అడగవలసిన విషయమా! మస్జిద్ ఈ సమీపములోనే వున్నది. మా వెంట రండి మేము చూపిస్తాము."

ఇటువంటి సంఘటనలు వరుసగా, క్రమంగా ఎంతో చక్కగా జరిగినవి. కావున వీటిని అనుకోకుండా జరిగినవని విస్మరించుట నాకు సాధ్యము కాదు.

దుఆ గురించి సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ ఇట్లనిరి.

"పగలు కావచ్చును లేదా రాత్రి కావచ్చును దుఆ మా ఆత్మ ఆహారము. జీవించుటకు శరీరమునకు ప్రాణ వాయువు (ఆక్సీజన్) అవసరమున్నట్లే ఆత్మ కూడ దుఆ లేనిదే జీవించలేదు."

*(ఒక దైవ పురుషుడు పుట 348-351)*

వారిట్లనిరి.

"ఘూనాలో ఒక చీఫ్ (రాజు) నా హస్తమున సత్యమును స్వీకరించు అనుగ్రహము పొందినట్లు నాకు గుర్తున్నది. అంతకు మందు వారు క్రైస్తవ మతంలో వుండేవారు. మగ సంతాన కోరిక తమ మనసులో పెట్టుకొని జీవితము గడిపే వారు. రెండు సార్లు వారి భార్య గర్భ స్రావం అయ్యింది. ఇప్పుడు వారు నిరాశకు గురైరి. దుఆ చేయాలని వారు నాకు చెప్పిరి. అల్లాహ్ తఆలా నాకు కుమారుడు కలిగించాలని, నా భార్య కూడ ఆయురారోగ్యముతో వుండాలని దుఆ చేయండి. నేను చీఫ్‌తో పాటు అతని భార్య కొరకు అతి వినయము, దు:ఖముతో దుఆ చేసి, అల్లాహ్ తఆలా నా, వారి దుఆలను తప్పక ఆమోదించునని వ్రాసితిని. కొంత కాలము తర్వాత అల్లాహ్ తఆలా దుఆలను ఆమోదించి, వారికి ఆరోగ్యవంతమైన కుమారుణ్ణి ప్రసాదించెనని నాకు సమాచారము అందెను."

ఇంకా వారిట్లనిరి.

"ఎప్పుడైనా కష్టము వచ్చినచో మీరు దుఆలో నిమగ్నమగుము. దుఆ చేయుటను మీరు అలవర్చుకున్నచో ప్రతి ఇబ్బంది సమయమున మీకు ఆశ్చర్యకరంగా అల్లాహ్ తఆలా సహాయము లభించును. ఇది నా జీవితమంతా ఎదురైన అనుభవము. ఇప్పుడు నేను వృద్ధాప్యమునకు చేరకున్నాను. కావున నేను తెలుపునదేమనగా అవసరయొచ్చిన ప్రతి సారి నేను దుఆ చేశాను, కాని ఎన్నడు విఫలము కాలేదు. అల్లాహ్ తఆలా సదా నా దుఆలను ఆమోదించెను."

*(అల్ ఫజల్ 5 ఆగస్టు 1999)*

## క్రమం తప్పకుండా నమాజ్ సలుపుట దైవ సంబంధము

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) వ్యక్తిగత కార్యదర్శి గౌ॥ మునీర్ అహ్మద్ జావేద్ గారిట్లు తెలిపిరి.

"వారికి నమాజ్ పట్ల ఎంత ప్రేమ వుండెనో ఒక సాధారణ వ్యక్తి

దానిని ఊహించలేడు. ఆరోగ్యము మంచిగా లేకున్నను వారు నిలబడి నమాజ్ చదివేవారు. చివరి వ్యాధిలో అతి బలహీనత కలిగినను వారు ఆసరా తీసుకొంటూ చిన్న చిన్న అడుగులు వేస్తూ మస్జిదులకు వచ్చిన తీరును జమాఅత్ సభ్యులు ఎన్నడు మరచిపోలేరు. వారెన్నడు నమాజ్‌ను సమయం దాటిన తర్వాత చేదివేవారు కాదు.

హుజూర్ (రహ్మ) ఇంట్లో వున్నప్పుడు వాతావరణము చల్లగా లేక వేడిగా వున్నను, వర్షము కురుస్తున్నను లేదా మంచు పడుతున్నను ఖాతరు చేయుకండా ఎల్లప్పుడు మస్జిద్‌నకు చేరుకొని నమాజ్ సలుపే వారు. ప్రయాణములో వున్నప్పుడు ఎలా నమాజ్ చదివేవారో వినండి. ఒక సారి నార్వే పర్యటనలో అతి చలి కాలములో సముద్ర పడవపై ఆకాశము నీడన వారి నాయకత్వములో మేము నమాజ్ చదివినాము. యూరప్‌లో రోడ్డు ప్రక్కన సముచితమైన స్థలము చూసి నమాజుల కొరకు ఆగాలని వారు ఎల్లప్పుడు ఆదేశించేవారు. వారెన్నడు నమాజ్‌ను సమయం దాటిన తర్వాత చేదివేవారు కాదు. వారి జీవితము قُرَّةُ عَيْنِي فِي الصَّلٰوةِ అనగా 'నమాజ్‌లోనే నాకు స్వచ్ఛమైన సంతృప్తి గలదు'నకు అనుగుణంగా వుండెను."

*(తహ్‌రీకె జదీద్ మాసపత్రిక సయ్యద్నా తాహిర్ సంచిక పుట 56)*

వారి దైవారాధన, నమాజ్ పట్ల వున్న ఉత్సాహము గురించి ఒక ఆసక్తికరమైన సంఘటన ఇచట పొందుపరుస్తున్నాము. వారిట్లు తెలిపిరి.

"ఒక సారి లండన్‌లో New Yaers's Day (నూతన సంవత్సరం రోజున) సంభవించిన ఆ ఘడియ నాకు చాలా నచ్చుతుంది. అనగా తెల్లారితే క్రొత్త సంవత్సరం ప్రారంభమగుతుంది. పండుగ లాంటి వాతావరణముండెను. రాత్రి 12 గం॥లకు ప్రజలందరు ట్రఫల్‌గర్ కేంద్రము (Trafalgar Square) లో గుమి కూడి వివిధ రకాల నిర్లజ్జ వేడుకలలో నిమగ్నమై వుంటారు. ఎందుకనగా రాత్రి పన్నెండు గం॥లు అయినప్పుడు నాగరికత అడ్డురాదని, మతం అడ్డురాదని అన్ని రకాల

స్వాతంత్ర్యము లభించినదని ప్రజలు భావిస్తారు. ఆ రాత్రి అప్పుడు యాదృచ్ఛికముగా నేను బూస్టన్ స్టేషన్‌లో వున్నాను. ఇందులో నాకు ఎలాంటి విశిష్టత లేదు. ప్రతి అహ్మది ఆలోచించునట్లు నాకు కూడ ఒక ఆలోచన కలిగెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రతి అహ్మది రాత్రి పన్నెండు గం॥లకు క్రొత్త సంవత్సరమును ఇలా ప్రార్థన చేస్తూ ఆరంభిస్తాడు. నాకు కూడ అవకాశము లభించెను. నేను కూడ వార్తా పత్రికలను పరచుకొని వాటిపై నిలబడి రెండు రకాతులు నఫిల్ నమాజ్ చదవడం మొదలు పెట్టితిని. కొంచెం సేపటిలోనే ఎవరో ఒకరు వచ్చి నా దగ్గర నిలబడినట్లు నాకు అనిపించినది. ఇంకా నేను నమాజ్ ముగించుకోక ముందే అతడు ఏడుస్తున్నట్లు నాకు వినిపించెను. నమాజ్ ముగించుకొని నేను చూడగా అతడొక ఆంగ్ల వృద్ధుడు. పిల్లల వలె ఎక్కిళ్లు పడేటట్లు రోధిస్తుండెను. నేను భయాందోళనకు గురై, నేను పిచ్చివాడినని ఊహించి ఇతడు నాకు సానుభూతిగా ఏడుస్తున్నాడా అని భావించితిని. నీకేమైనదని నేను అతణ్ణి అడిగితిని. అతడిట్లు సమాధానమిచ్చెను. నాకేమియును కాలేదు. కాని నా జాతికి ఏదో అయినది. జాతి మొత్తం ఇప్పుడు క్రొత్త సంవత్సర వేడుకలలో నిమగ్నమై యున్నది. కాని ఒక వ్యక్తి తన దేవుణ్ణి స్మరిస్తున్నాడు. ఈ విషయము, ఈ పోలిక (Comparison) నన్ను తీవ్రంగా ప్రభావితం చేసెను. కావున నేను నా మనోభావాలను అదుపులో పెట్టుకోలేక పోయాను. అనంతరం పదే పదే అతడిట్లు ఆశీర్వదించెను.

God bless you, God bless you, God bless you, God bless you (దేవుడు నిన్ను అనుగ్రహించు గాక! దేవుడు నిన్ను అనుగ్రహించు గాక! దేవుడు నిన్ను అనుగ్రహించు గాక! దేవుడు నిన్ను అనుగ్రహించు గాక!)

*(ఖుత్బా జుమా 1982 ఆగస్టు 20-అల్ ఫజల్ రబ్వా 1983 అక్టోబర్ 31)*

## మహిమాన్వితంగా కంటి చూపు తిరిగి వచ్చెను

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిరాబె రహిమహుల్లాహు తఆలా 1986 జూలై 25 తేదీ నాటి ఖుత్బా జుమాలో ఇట్లు తెలిపిరి.

"ఢాకా నుండి ఒక అహ్మది మిత్రుడు అహ్మది కాని తన స్నేహితుని గురించి వ్రాసిరి. నేను వీరికి సంస్థ లిటరేచర్ కూడ ఇచ్చినాను. కేసెట్లు కూడ వినిపించాను. తద్వారా వారి మనసు మారసాగెను. జమాఅత్ లిటరేచర్ పట్ల వారికి ఆసక్తి కలిగినది. ఇప్పుడు వారు స్వయముగా లిటరేచర్ అడిగి చదువుతుంటారు. ఇంతలో వారికి కంటి వ్యాధి సోకెను. నీ కంటి చూపు పోవునని వైద్యులు చెప్పిరి. నీ కంటి చూపును రక్షించుటకు మాకు తెలిసినంత వరకు ఎటువంటి ప్రాపంచిక చికిత్స లేదు. అతని ఈ పరిస్థితి అతని అహ్మదియేతర స్నేహితులకు తెలిసినప్పుడు వారు వ్యంగ్యంగా ఇట్లు ఎగతాళి చేయసాగిరి. ఇంకా అహ్మదీయుల పుస్తకములు చదువు. అహ్మదీయుల పుస్తకములు చదువుతున్నందున నీ కండ్లు నరకములో ప్రవేశిస్తున్నవి. అందుకే నీ కంటి చూపు పోయెను. దాని వలన నీకు శిక్ష పడుతుంది. ఈ విషయమును అతి దు:ఖముతో వారు తమ అహ్మదీ మిత్రునితో ప్రస్తావించారు. వారతనిని ఇట్లు సముదాయించిరి. బాధ పడకు. నువ్వు కూడ దుఆ చెయ్యి, నేను దుఆ చేస్తాను, మా ఇమామ్ గారికి కూడ దుఆ కొరకు ఉత్తరము వ్రాస్తాను. తద్వారా అల్లాహ్ తఆలా ఎలా కరుణించునో చూడు. ఈ సంఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత వారి కండ్ల పరిస్థితి పూర్తిగా మారిపోయెను. చూస్తుండగా కంటి చూపు మొత్తం తిరిగి వచ్చెను. రెండవ సారి వైద్యునికి చూపించడానికి వెళ్లినప్పుడు ఈ ప్రమాదకరమైన వ్యాధి నామరూపాల్లేకుండా పోయినదని వైద్యుడు చెప్పెను."

*(ఖుత్బాతె తాహిర్ సంపుటి 5 పుట 524)*

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఎంతో చక్కగా చెప్పిరి.

غیر ممکن کو یہ ممکن میں بدل دیتی ہے
اے میرے فلسفیو زورِ دُعا دیکھو تو

అనగా ఇది అసాధ్యమును సుసాధ్యము చేయును. ఓ నా తత్వజ్ఞానులారా! దుఆ మహిమను చూడుము.

## ఈ కాలపు ఫిర్‌ఔన్ జియావుల్ హఖ్ - హుజూర్ క్షేమంగా లండన్ చేరుకొనుట

ఈ కాలపు ఫిర్‌ఔన్ పాకిస్తాన్ అధ్యక్షులు జనరల్ జియావుల్ హఖ్ అహ్మదీయులకు విరుద్ధముగా 1984 ఏప్రిల్ 26 తేదీన బుధవారము ఒక ఆర్డినెన్స్ (నియమము) విడుదల చేసెను. దాని వలన అహ్మదీయుల స్వాతంత్ర్యము లాక్కొనెను. దానిని ఉల్లఘించిన వారికి కఠిన శిక్ష విధించబడునని చట్టం తెచ్చెను.

పాకిస్తాన్‌లో నివాసముంటూ వర్తమాన ఖలీఫా ఎట్టి పరిస్థితిలో తమ పదవి బాధ్యతలను నిర్వర్తించే అవకాశము లేకుండెను.

జియావుల్ హఖ్ ఇంత వరకే ఆగక వారిని బంధించుటకు పూర్తి ప్రణాళిక రచించెను. ఏ క్షణంలోనైనా వారిని అదపులోకి తీసుకునే అవకాశముండెను. ఇటువంటి పరిస్థితులలో వారు పాకిస్తాన్‌ను విడిచి పోవడమే ఉత్తమమని భావించనైనది. వాస్తవానికి ఇది దైవ నిర్ణయముగా వుండెను. జియావుల్ హఖ్ విఫలము, వారు (రహ్మ) సురక్షితంగా ప్రస్థానము చేసిన సంఘటన సంక్షిప్తంగా ఇచట పొందుపరుస్తున్నాము.

ఆ రోజులలో అహ్మదియ్య జమాఅత్ కేంద్రమైన రబ్వాపై అత్యంత కట్టుదిట్టమైన నిఘా వుంచబడెను. జనరల్ జియావుల్ హఖ్ ద్వారా ఐదు రహస్య సంస్థలు ఈ నిఘాకు వాడబడుతుండెను. రబ్వాకు వచ్చి పోయే రహదారులపై ఈ రహస్య సంస్థల సిబ్బంది అనుక్షణం కాపలా కాస్తుండెను.

వీరిని గుర్తించుట కష్టమేమి కాకుండెను. ఒక సంస్థ పాకిస్తాన్ ఆర్మీది యుండెను. ఈ సంస్థ సిబ్బంది యాచకుల రూపంలో వుండిరి. కాని ఈ యాచకులు బిచ్చగాళ్ల దుస్తులలో వుంటూ తమ ప్రత్యేక మిల్ట్రీ బూట్లు కూడ ధరించిరి. చరిత్రలో ఇటువంటి యాచకులు మరెక్కడా కనిపించరు.

తమ ప్రయాణము గురించి ఎలాంటి తప్పుడు వాఖ్యానము లేదా అనుమానముతో కూడిన విషయము చెప్పకూడదని హజ్రత్ ఖలీఫతుల్

మసీహిగ్రాబె (రహ్మ) గట్టిగా ఆదేశించి యుండిరి. తాను రూపు మార్చుకోనని, మరొకరి పాస్‌పోర్టు మీద ప్రయాణించనని కూడ తేల్చి చెప్పిరి. కాని జనరల్ జియా రహస్య సంస్థలు ఏదేని అపోహకు గురైనచో అందుకు మనము బాధ్యులము కాము.

(1984 ఏప్రిల్ 29 తేదీన) ఫజ్ర్ నమాజ్ తర్వాత వేకువజామున (హజ్రత్) ఖలీఫతుల్ మసీహిగ్రాబె రహిమహుల్లాహ్ కారు రబ్వా నుండి బయలు దేరినట్లు కనిపించెను. కారులోని వెనుక భాగమున ఒకరు కూర్చొని వుండిరి. వారు (హజ్రత్) ఖలీఫా రాబె ఎప్పటి దుస్తులలోనే వుండిరి. అనగా షేర్వాని ధరించిరి. స్వర్ణ రంగులో గల టోపీకి పంజాబీ తరహా తెల్లటి తలపాగా కట్టుకొని వుండిరి. హజ్రత్ ఖలీఫా రాబె రక్షణ సిబ్బంది సైతం వారితోనే వుండెను. ఒక కారు వారి కారుకు ముందట మరో రెండు కార్లు వారి కారు వెనక నడుస్తుండెను. ఈ కార్లలో వారి రక్షణ సిబ్బంది వుండెను. వీటిలోని ఒక్కొక్క వ్యక్తిని ఆ రహస్య సంస్థలు మంచిగా గుర్తు పట్టును. వారిలోని ప్రతి ఒక్కరు తమ తమ సీటులో కూర్చున్నట్లు స్పష్టముగా కనిపిస్తుండెను.

రహదారిలో ఈ బృందమును చూచిన ప్రతి ఒక్క అహ్మదీ (హజ్రత్) ఖలీఫతుల్ మసీహిగ్రాబె (రహ్మ) ఇక్కడి నుండి 200 మైళ్ల దూరాన వున్న ఇస్లామాబాద్ వెళ్తున్నారని భావించెను. రబ్వాపై నిఘా వుంచిన ఆ ఐదు రహస్య సంస్థలలోని నాలుగు సంస్థలు కూడ దాదాపు ఇలాగే భావించెను. కావున (హజ్రత్) ఖలీఫా రాబె ఇస్లామాబాద్‌నకు వెళ్ళుటకు బయలు దేరారని, ఆ బృందములను మేము వెంబడిస్తున్నామని ఆయా రహస్య సంస్థలు తమ పై అధికారులకు నివేదిక పంపెను.

కాని ఆ మర్సెడీస్ కారులోని వెనుక భాగమున (హజ్రత్) ఖలీఫా రాబె బదులు వారి మూడవ పెద్దన్న చిరంజీవి డాక్టర్ మిర్జా మునవ్వర్ అహ్మద్ గారు కూర్చొని వుండిరి. చిరంజీవి మిర్జా మునవ్వర్ అహ్మద్ గారి బృందముల కంటే ముందే రాత్రి రెండు గం॥లకు రబ్వా నుండి

మరో రెండు కార్లు బయలు దేరి వుండెను. ఈ కార్లు మొదట గ్రామీణ రహదారుల గుండా ఒక చిన్న పట్టణమైన లాలియా చేరుకొనెను. అక్కడి నుండి జిల్లా కేంద్రమైన ఝంగ్, మరల అక్కడి నుండి కరాచి వైపు ప్రయాణమయ్యెను. రబ్వా నుండి కరాచి 750 మైళ్ళ దూరాన వున్నది. ఈ రెండు కార్లలోని మొదటి కారులో హుజూర్ రక్షణ సిబ్బంది వుండగా రెండవ కారులో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె ఆసీనులై వుండిరి.

హజ్రత్ ఖలీఫా రాబె ఒక కారులో ఝంగ్ వైపు వెళ్తున్నారని, బహుశా వారు కరాచీకి పోతున్నారు కావచ్చునని మరుసటి రోజు ఆ మిల్ట్రీ రహస్య యూనిట్ ద్వారా తమ పై అధికారులకు సమాచారము అందించబడెను. కాని ఈ నివేదికను అధికారులు పట్టించుకోలేదు. ఎందుకనగా ఇతర నాలుగు రహస్య బృదములచే ఏకగ్రీవంగా హజ్రత్ ఖలీఫా రాబె తమ రక్షణ సిబ్బంది నీడలో ఇస్లామాబాద్ వెళ్తున్నారని, మార్గమధ్యలో తమ చిన్నాన వరుస సోదరుని వద్ద రాత్రి గడిపినారని నివేదిక పంపబడెను.

అప్పుడు ఈ విషయము తెలియరాలేదు. కాని కొన్ని నెలల తర్వాత హజ్రత్ ఖలీఫా రాబె బంధించబడకుండా ఎలా తృటి తప్పించుకునారో తెలిసినది.

విమానాశ్రయములోని పాస్‌పోర్ట్ కంట్రోల్ గది దగ్గర జనరల్ జియావుల్ హఖ్ సంతకము చేసిన ఒక ఆదేశము పడి వుండెను. ఈ ఆదేశము దేశములోని అన్ని విమాన, సముద్ర, రహదారుల కేంద్రములకు చేరుకొనెను. ఈ ఆదేశములో ఇట్లు వ్రాయబడెను.

“తనను తాను అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాగా చెప్పుకొనే మిర్జా నాసిర్ అహ్మద్‌కు పాకిస్తాన్ దేశమును దాటిపోయే అనుమతి లేదు.”

కావున కరాచి విమానాశ్రయములో విమానము బయలు దేరుటలో కొంత ఆలస్యమగుట ఆశ్చర్యమేమి కాదు. జనరల్ జియాకు హజ్రత్ ఖలీఫా సాలిస్‌కు మధ్య తరచుగా సంప్రదింపులు జరిగేవి. అందుకే

అతడు పొరపాటున హజ్రత్ ఖలీఫా రాబె అనగా హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ బదులు ఖలీఫా సాలిస్ హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ అని తన స్వహస్తముతో వ్రాసెను.

జనరల్ జియావుల్ హఖ్ అంతకు ముందు రెండు సంవత్సరముల క్రితమే మృతి చెందిన హజ్రత్ ఖలీఫా సాలిస్‌పై ఆంక్షలు విధించెను.

హజ్రత్ ఖలీఫా రాబె పాస్‌పోర్ట్‌పై స్పష్టముగా వారి పేరు హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ అని, వారు అహ్మదియ్యా జమాఅత్ ఇమామ్ అని వ్రాసి వుండెను.

విమానాశ్రయములో ఈ సుదీర్ఘ కాలములో పాస్‌పోర్ట్ కంట్రోల్ కార్యాలయములో చూడదగ్గ హడావిడి, ఆందోళన కనిపించెను. ఈ సమస్యను పరిష్కరించుటకు వరుసగా ఇస్లామాబాద్‌తో సంప్రదించుటకు ప్రయత్నించబడెను. కాని వాస్తవమేమనగా ఈ సమస్యను పరిష్కరించుటకు రాత్రి రెండు గం॥లకు ఎవరైనా అధికారి ఎలా లభించును? విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఇట్లు సమాధానమిచ్చెను. 'బహుశా ఇది పాత ఆదేశము కావచ్చును. దాని వ్యవధి దాటిపోయినది. హజ్రత్ ఖలీఫా రాబె ఇస్లామాబాద్ చేరుకొనుటకు బయలు దేరారనే వార్తలు దృవీకరించబడి నందున ఇప్పుడు వారు ఇస్లామాబాద్ చేరుకుంటున్నారు కాచ్చును.' తుదకు విమానము బయలు దేరుటకు అనుమతివ్వబడెను.

1984 ఏప్రిల్ 30 తేదీన వారు పన్నెండున్నర గం॥లకు కొద్ది ముందు మస్జిద్ ఫజల్ లండన్ చేరుకొనిరి. వారి రాక వార్త విని అభిమానమును ఆపుకోలేక సుమారు 300 అహ్మదీయులు వారికి స్వాగతం పలుకుటకు చేరుకొనిరి.

వారి వలస వార్త ప్రపంచమంతటా వ్యాపించెను. జనరల్ జియావుల్ హఖ్ ఈ వార్త విని కోపముతో మండిపోయెను.

అహ్మదియ్య జమాఅత్‌ను నామరూపాల్లేకుండా చేస్తానని జనరల్ జియావుల్ హఖ్‌కు పూర్తి నమ్మకముండెను. కాని అతని కోరిన దాని

కంటే విరుద్ధముగా ఇదంతా జరిగెను. ఈ ఉద్యమము వ్యాపించుటకు, ప్రగతి చెందుటకు ఒక అరుదైన అవకాశము కల్పించెను. లండన్ నేటి వరకు అంతర్జాతీయ స్థాయిలో సంప్రదింపులకు ఒక విశేషమైన కేంద్రముగా నిలుస్తున్నది.

*(ఒక దైవ పురుషుడు పుట 292-306)*

## ఈ కాలపు ఫిర్ఔన్ జియావుల్ హఖ్ దుర్మరణం - హుజూర్ దైవ సంబంధము

నియంత (డిక్టేటర్) లా వ్యహరించిన జనరల్ జియావుల్ హఖ్ అహ్మదీయులను అతి కిరాతకంగా హింసించెను. కావున హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహ్ అతనికి ముబాహిలా సవాలు విసిరి. హుజూర్ అతనినుద్దేశించి ఇట్లనిరి. నువ్వ హింసను ఆపినచో ముబాహిలను తరస్కరించినట్లు మేము భావించెదము. అతనిని దేవునితో భయపడాలని, క్రూరమును వీడవలెనని హెచ్చరించిరి.

1988 ఆగస్టు 12 తేదీన ఖుత్బా జుమాలో హజ్రత్ ఖలీఫా రాబె ఇట్లు ప్రకటించిరి. జనరల్ జియావుల్ హఖ్ నోటితో గాని చేతులతో గాని ఏ విధంగాను అహ్మదీయులపై జరుగుతున్న హింసలను ఆపివేసినట్లు పశ్చత్తాపము వ్యక్త పరచలేదు. ఇప్పుడు ఈ విషయము అల్లాహ్ ఆస్థానములో గలదు. మేము అతని ఆచరణాత్మక తీర్పు కొరకు ఎదురు చూస్తున్నాము. వారు స్పష్టమైన పదాలలో ఇట్లు ప్రకటించిరి.

"ఇప్పుడు జనరల్ జియావుల్ హఖ్ అల్లాహ్ తఆలా పట్టు, శిక్ష నుండి తప్పించు కోలేడు."

1988 ఆగస్టు 17 తేదీన జనరల్ జియావుల్ హఖ్ ఒక అమెరికా ట్యాంక్ పరీక్షను తిలకించుటకు బహావల్‌పూర్‌నకు వెళ్లెను. మధ్యాహ్నము సుమారు 3:30 గం॥లకు తన ప్రత్యేక విమానము C-130 హర్క్యూలస్ లో కూర్చొని తిరుగు ప్రయాణానికి బయలు దేరెను. బహావల్ పూర్ నుండి ఆరు మైళ్ల దూరాన నదీ తీరాన వ్యవసాయదారులు తమ పంట

పొలాలలో పనులు చేసుకుంటుండిరి. ఇంతలోనే సముద్ర అలలో చిక్కొకొని నావ వలె ఒక విమానము చక్కర్లు కొడుతుండెను. మూడవ సారి పల్టీ కొట్టినప్పుడు ఆ విమానము నేరుగా వచ్చి భూమిపై పడెను. పడగానే ఇసుక మట్టిలో దిగబడెను. అనంతరం పగిలిపోయి అగ్ని జ్వాలలకు ఆహుతయ్యెను. విమానములో ప్రయాణిస్తున్న మొత్తం 31 మంది ప్రాణాలు ఒక్క క్షణంలో గాలిలో కలిసిపోయెను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె మరుసటి రోజు ఖుత్బా జుమాలో ఇట్లు ప్రకటించిరి.

"అల్లాహ్ తఆలా తీర్పు వెల్లడించెను"

దైవ ప్రకోపము, శిక్ష గురించి వారు జనరల్ జియావుల్ హఖ్‌ను హెచ్చరించియుండిరి. కాని జియావుల్ హఖ్ ఈ హెచ్చరికను పెడచెవిన పెట్టెను. కావున భూమ్యాకాశముల అధినేత అతనిని శిక్షిస్తు అతనిని ముక్కలు ముక్కలు చేసెను. అతని అధికార దుర్వినియోగంలో అతనికి చేదోడు వాదోడుగా వున్నటువంటి జనరల్లను కూడ అతనితో పాటు శిక్షించెను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె ఇట్లు ప్రకటించిరి.

"శత్రువుని మరణముపై కూడ ఆనంద పడకూడదు."

*(ఒక దైవ పురుషుడు పుట 377-384)*

## ధర్మ ఖైదీల విడుదలకు ప్రత్యేక దుఆ

ధర్మ ఖైదీల విడుదల గూర్చి ఒక సంఘటన పొందుపరుస్తున్నాము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ అతి దు:ఖకరమైన స్థితులలో విలపిస్తు చేసిన దుఆల ఫలితముగానే సిఖ్ఖర్, సాహీవాల ఖైదీల విడుదల సాధ్యమైనది. హుజూర్ రహిమహుల్లాహ్ జల్సా సాలానా ఖాదియాన్‌లో పాల్గొనిరి. హుజూర్ తమ పర్యటన ముగించుకొని లండన్ తిరిగి వచ్చినప్పుడు ఇక్కడ స్వాగతము కొరకు హాజరైన సభ్యులనుద్దేశించి ఇట్లనిరి.

లండన్ తిరిగి బయలు దేరుటకు నేను ఖాదియాన్ నుండి ఢిల్లీ చేరుకొంటిని. Friday the 10th జుమా వస్తున్నందున తిరిగి ఖాదియాన్‌కు చేరుకొని ఈ జుమా అక్కడే చదివించాలని నేను నిర్ణయము తీసుకొంటిని. కావున నేను ఖాదియాన్ తిరిగి వెళ్లి అక్కడే జుమా నమాజ్ చదివించాను. ధర్మ ఖైదీల విడుదలకు చాలా దుఆ చేశాను. మరుసటి రోజు శనివారము మేము అమృత్సర్ రేల్వే స్టేషన్‌లో బండి కొరకు ఎదురు చూస్తు కూర్చొని వుండగా సిఖ్ఖర్ ఖైదీలు విడుదలైనారని నాకు సమాచారమందినది.

1994 సం॥లో సాహీవాల్ ఖైదీలు విడుదలైన సందర్భమున ఈ వార్త జుహర్ నమాజ్ కంటే ముందు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహ్‌నకు అందినది. హుజూర్ జుహర్ నమాజ్ చదివించిన తర్వాత సభ్యులనుద్దేశించి ఇట్లు ప్రకటించిరి. 'నేడు 10 సంవత్సరముల తర్వాత సాహీవాల్ ఖైదీలు విడుదలైనారు.'

ఇంకా హుజూర్ ఇట్లనిరి. 'నేను ఈ రమజాన్‌లో ఈ ఖైదీల కొరకు ప్రత్యేక దుఆ ఇట్లు చేసి వుంటిని. ఓ నా అల్లాహ్! రాబోవు రమజాన్ ఈ ఖైదీలు కారాగారములో వుండకూడదు. ఈ దుఆ ఎంత త్వరగా, ఎంత గొప్పగా ఆమోదించబడెననగా ఈ దుఆ చేసిన కొన్ని రోజుల తర్వాతనే ఈ ఖైదీలు విడుదలైనారు.'

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015–*
*1 అక్టోబర్ 2015 పుట:14)*

**దుఆ ఆమోద గొప్ప విశ్వాసపూరిత సంఘటన**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహ్ తమ ఒక ప్రసంగములో ఒక విశ్వాసభరిత దుఆ ఆమోద సంఘటన ఇట్లు తెలిపిరి.

నేను ఘానా చేరుకున్నప్పుడు క్రైస్తవ మతానికి చెందిన అక్కడి చీఫ్ నానా ఓజీఫూ గారు మొదటి రాత్రి నాతో భేటీ అగుటకు వచ్చిరి. నమాజ్ తర్వాత ఒక సమావేశములో నేను మీ హస్తమున బైఅత్ చేయాలనే తమ కోరికను వారు వెల్లడించిరి. నేను మురబ్బి గారిని కారణము అడగగా

వారిట్లు తెలిపిరి. ఈ చీఫ్ భ్రమలను నమ్ము జాతికి చెందినవారు. వీరి సతీమణి గర్భము ప్రతి సారి పడిపోయేది. వీరు క్రైస్తవ పాద్రీలు, మంత్రాలు చదివే వారిని ఆశ్రయించిరి. కాని ఎలాంటి ప్రయోజనము కలుగలేదు. అన్ని రకాలుగా విఫలమైనప్పుడు ఇమామ్ వహాబ్ ఆదమ్ గారిని ఆశ్రయించి, ఇట్లనిరి. నేను క్రైస్తవుడనే. కాని దుఆ గురించి క్రైస్తవ మతంపై నాకు నమ్మకము లేదు. మీ దుఆలను అల్లాహ్ తఆలా ఆమోదిస్తాడని నేను విన్నాను. మీరు మా తరపున మా పరిస్థితులను తెలుపుతు మా కొరకు దుఆ చేయాలని మీ ఇమామ్ గారికి వ్రాయండి.' కావున వహాబ్ గారు వారి ఉత్తరము నాకు పంపిరి.....చాలా అందమైన, సుదీర్ఘ ఆయువు పొందు కుమారుడు మీకు కలుగునని నేను వారికి సమాధానము వ్రాశాను. అనంతరం వారి భార్య గర్భం దాల్చినప్పుడు ఈ శిశువు మరణంతో పాటు తల్లి ప్రాణము కూడ పోవునని వైద్యులు చెప్పిరి. ఆ చీఫ్ ఇట్లనెను. ఇది సాధ్యము కాదు. నా భార్యకే కాదు నా కుమారునికి కూడ ఎలాంటి నష్టము కలుగదని అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉత్తరము వచ్చినది. అల్లాహ్ తఆలా వారికి ఎంతో అందమైన, ఆరోగ్యవంతమైన కుమారుణ్ణి ప్రసాదించెను. వారి సతీమణి సైతం ఆరోగ్యముతో వున్నారు. దుఆ ఆమోద ఈ సంఘటన చూచిన తర్వాత నా హస్తమున బైఅత్ చేయాలని వారు ఆశించిరి. అందుకే వారు ఆలస్యము చేసిరి.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015–*
*1 అక్టోబర్ 2015 పుట:15)*

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్
## అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్
## విశ్వాసభరిత సంఘటనలు

అహ్మదియ్య సంస్థ ఐదవ ఖలీఫాగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనుమలు, హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ (రజి) మనుమలు, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) కుమార్తె సుపుత్రులు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు ఎన్నికైనారు.

వీరు కూడ رَجُلٌ లేదా رِجَالٌ مِن هٰؤلاء ఒక వ్యక్తి లేదా కొందరు వ్యక్తులకు ప్రతిరూపము, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రింద సూచించిన భవిష్యవాణీలు, సువార్తవాణీల మేరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక ప్రకాశవంతమైన సంకేతముగా నిలిచిరి.

(1) షరీఫ్ అహ్మద్‌ను స్వప్నములో చూడగా అతడు తలపాగ కట్టుకొని వున్నాడు. ఇద్దరు వ్యక్తులు అతని దగ్గర నిలబడి వున్నారు. ఒకడు షరీఫ్ అహ్మద్‌ను చూపిస్తు ఇట్లనెను.

**అదిగో చక్రవర్తి వచ్చెను**

రెండవ వ్యక్తి ఇట్లనెను.

**ముందుగా అతడు ఖాజీ అగును.**

ఇట్లనిరి. ఖాజీ అనగా అధికారి కూడ అగును. సత్యమును బలపరచు, అసత్యమును ఖండించు వ్యక్తిని ఖాజీ అంటారు.

*(బదర్ సంపుటి 6 నం.11 దివి:10 జనవరి 1907, తజ్కిరహ్ పుట 584)*

(2) اِنِّیْ مَعَكَ یَا مَسْرُوْرُ

*(బదర్ సంపుటి 6 నం.51 దివి:19 డిసంబర్ 1907 పుట:4,5, తజ్కిరహ్ పుట 630,)*

అనగా "ఓ మస్రూర్ నేను నీ వెంట వున్నాను." మరియు "నువ్వు మా స్థలములో కూర్చొనుము. మేము వెళ్తున్నాము."

*(బదర్ సంపుటి 6 నం.201 దివి:10 జనవరి 1907,*

*తజ్కిరహ్ పుట 401)*

వీరి పవిత్ర హయాంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ క్రింది సువార్తవాణీలు విచిత్ర వైభవముతో పూర్తి అయినవి.

يدعُون لك ابدال الشّام وعباد الله من العرب

(అనగా సీరియా పుణ్యాత్ములు నీ కొరకు ప్రార్థన చేస్తారు. అరబ్‌లోని దైవ దాసులు ప్రార్థన చేస్తారు.)

يُصلّون عليك صُلحاء العرب وأبدالُ الشّام

(అనగా అరబ్ ధర్మాత్ములు, సీరియా పుణ్యాత్ములు నీ పై దురూద్ పంపుతారు)

అల్లాహ్ తఆలా తన నిర్ణయము మేరకు అరబ్ దేశములలో అహ్మదియ్య సంస్థ ప్రచారము కొరకు ఆకాశ ద్వారములు తెరిచెను. ఈ విషయము గురించి ఒక విశ్వాసభరిత సంఘటన ఇక్కడ పొందు పరుస్తున్నాము.

"గౌ॥ మునీర్ ఔదహ్ గారిట్లు తెలిపిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) అరబ్బుల కొరకు అరబ్బి భాషలో ఒక సందేశము రికార్డు చేయించాలని భావించిరి. కాని నా దృష్టిలో ఇంకా అందుకు సమయము రాలేదని చెప్పిరి. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్‌ను అల్లాహ్ తఆలా ఖలీఫాగా నియమించిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. నా కాలములో అరబ్బులలో ప్రచారము చేయుటకు మార్గము తెరుచుకొనును. అరబ్బులలో అహ్మదియ్య సంస్థ వ్యాపించును.....కనుక హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ పవిత్ర కాలములోని సుమారు ఎనిమిది సంవత్సరములలో అరబ్బులలో ప్రచారము కొరకు

దైవ నిర్ణయము మేరకు ఎన్నో ముఖ్యమైన పనులు జరిగినవి.....ఈ స్పష్టమైన విజయము, ఈ అభివృద్ధి వలన "నా కాలములో అరబ్బులలో ప్రచారము చేయుటకు మార్గము తెరుచుకొనును. అరబ్బులలో అహ్మదియ్య సంస్థ వ్యాపించును" అను పదములు అల్లాహ్ తఆలా తరపున ఒక శుభవార్త అని తెలుస్తుది. అది కార్యరూపం దాల్చినట్లు మనము సాక్ష్యులుగా వున్నాము.

*(మసాలిహుల్ అరబ్ సంపుటి 2 పుట 349-351)*

"అల్ హివారుల్ ముబాషిర్" అను కార్యక్రమములో 2008 మే 27వ రోజు ఒక అత్యంత పవిత్రమైన రోజు. ఆ రోజు గౌరవనీయ హజ్రత్ అమీరుల్ ము'మినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ స్వయముగా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ విధంగా వారు పాల్గొనడంతో ఈ కార్యక్రమము శుభకరమైనది.

అనంతరం 2008 జూన్ 8న ఆ నెలలోని చివరి భాగము "అల్ హివారుల్ ముబాషిర్" ప్రసారమగుచుండెను. ఈ కార్యక్రమములో హుజూర్ పాల్గొని సుమారు 16 నిమిషముల వరకు అరబ్బులనుద్ధేశించి ప్రసంగించారు.

హుజూరె అన్వర్ ఈ ప్రసంగం గురించి ఒక అహ్మదియేతర మిత్రులైన గౌ॥ ఇమాద్ అబ్దుల్ బదీ గారు ఈజిప్టు వాసులు ఇట్లు అభిప్రాయపడిరి.

"నేను టీ.వీ. చాలా తక్కువ చూస్తాను. కాని అనారోగ్యము వలన ఒక రోజు నేను టీ.వీ. చూస్తూ వివిధ చానళ్లను మారుస్తుండగా మీ ఈ చానళ్ లభించెను. ఇలా నాకొక నిధి లభించెను. నేను అనారోగ్యానికి గురి కానిచో బహుశా నేను ఈ నిధిని పొందేవాడిని కాదు కావచ్చును. ఇందుకు నేను అల్లాహ్ తఆలాకు కృతజ్ఞుడను. ఎందుకనగా మతము గురించి నా మదిలో అనేక ప్రశ్నలు తలెత్తేవి. వాటి సమాధానములు నాకెన్నడు లభించేవి కావు. ఎవరు నన్ను సంతృప్తి పరచేవారు కాదు. ఈ

చానల్, దీనిని నడిపే సత్యవంతులు నా రోగానికి ఔషధమైనారనుటకు అల్లాహ్‌యే సాక్షి. తుదకు నేను తీవ్ర అనారోగ్య బాధలన్నిటిని మరచిపోయి ఖలీఫతుల్ మసీహ్ ప్రేమను తట్టుకోలేక ఈ ఉత్తరము పంపుటకు ఇంటర్నెట్ కేఫేకు వెళ్లినాను. మీ ఛానల్ ప్రపంచములో ఒక ఆశా కిరణంగా మారెను. మీ వద్ద ముహమ్మదీయ అనుగ్రహముల నిధి వున్నది."

హుజూర్ "అల్ హివారుల్ ముబాషిర్" కార్యక్రమానికి వచ్చిన విషయము గురించి ఆ స్నేహితుడు ఇట్లు వ్రాసెను.

"ఈ సారి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ స్టూడియోకు వచ్చినప్పుడు నేను నా మనోభావాలను అదుపు చేసుకోలేక పోయాను. తీవ్రంగా రోధించడం మొదలు పెట్టాను. నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల సమావేశములో వున్నట్లు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలములో నున్నట్లు భావించితిని. నేను బాధనంతటిని, నొప్పిని మైమరచి పోతిని. మీ ప్రసారాలు చాలా అందము, ఆసక్తికరంగా వున్నవి. ఇవి అంధకారములను కాంతివంతము చేస్తున్నవి.

*(మసాలిహుల్ అరబ్ సంపుటి 2 పుట 349-351)*

సారాంశమేమనగా హుజూరె అన్వర్ ఖిలాఫత్ హయాంలో అరబ్బులలో ప్రచారము, ఆధ్యాత్మిక నిధుల (హజ్రత్ మసీహ్ మౌవూద్ పుస్తకముల సంకలనము) అరబ్బీ అనువాదము, అరబ్బీలో ప్రత్యక్ష ప్రసారము, ఎమ్.టి.ఏ. అల్‌అరబియ్యాహ్-3, వారు అరబ్బీలో ప్రసంగించుట వంటి విషయములన్ని విశ్వాసభరిత సంఘటనలు. ఇవి మన విశ్వాసములను పెంచు కారణములు, అహ్మదియ్యా ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున అని తెలుపు సజీవమైన సాక్ష్యములు. *అల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.*

### దుఆ ఆమోదపు విస్మరించలేని, సజీవ సంఘటన

2008 మే 4 గురువారము రోజున హుజూరె అన్వర్

అయ్యదహుల్లాహు తఆలా ఐరోపాలోని ఈస్ట్ దేశముల పర్యటనలో భాగంగా నాన్ది ఫిజిలో వుండిరి. రాత్రి సుమారు రెండున్నర సమయమగు చెండెను. రబ్వా, లండన్‌తో పాటు ప్రపంచములోని ఇతర దేశముల నుండి ఈ విధంగా ఫోన్లు రావడం మొదలయ్యేను. ఇప్పుడు టీ.వీ.లో వస్తున్న వార్తల అనుసారము ఒక పెద్ద సునామీ తుఫాను ఫిజి దేశము ప్రక్కనున్న టొంగా (TONGA) ద్వీపములకు చేరుకున్నది. ప్రపంచము లోని అనేక దేశములలో వినాశనము సృష్టించిన, లక్షలాది మందిని పొట్టన పెట్టుకున్న ఇండోనేషియా సునామీ కంటే ఈ తుఫాను శక్తిలో పెద్దది. టీ.వీ. పెట్టగానే ఈ సునామీ క్రమేణ తన శక్తి, బలములో పెరుగుతున్నది, ఉదయం వరకు నాన్డీ ఫిజిని ముంచెత్తునని వార్తలు ప్రసారమగుచుండెను. ఉదయం 4:30 గం॥లకు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఫజ్ర్ నమాజ్ సలుపుటకు వచ్చినప్పుడు హుజూర్ గారికి ఈ తుఫాను గురించి నివేదిక సమర్పించి, యోగక్షేమాలు తెలుసుకొనుటకు వస్తున్న సందేశములు, ఫోన్ల గురించి తెలుపబడెను. హుజూరె అన్వర్ ఫజ్ర్ నమాజ్ చదివిస్తు పొడుగైన సాష్టాంగములు చేయిస్తు అల్లాహ్ తఆలా ఆస్థానములో ప్రార్థించిరి. నమాజ్ ముగిసిన తర్వాత మసీహ్ ఖలీఫా జమాఅత్ సభ్యులనుద్దేశించి ఇట్లనిరి. చింతించకండి! అల్లాహ్ తఆలా కరుణించును, ఎలాంటి నష్టము సంభవించదు.

అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ నివాసానికి వెళ్లిపోయిరి. తిరిగి వచ్చి మేము టీ.వీ. పెట్టగా ఈ సునామీ బలహీనపడుతుంది, క్రమేణ దీని శక్తి క్షీణిస్తుందని వార్తలు ప్రసారమగుచుండెను. సుమారు రెండున్నర గంటల తర్వాత ఈ తుఫాను పూర్తిగా అదృశ్యమైనదని వార్తలు ప్రసారమయ్యేను. కొన్ని గంటలలోనే లక్షలాది మందిని నాశనము చేసి మొత్తం ప్రాంతమునే నామరూపాల్లేకుండా చేయవలసిన సునామీ వర్తమాన ఖలీఫా దుఆల

ఫలితముగా కొన్ని గంటలలోనే పూర్తిగా అదృశ్యమయ్యెను. సునామీ తొలగిపోవుట ఒక మహిమ కంటే తక్కువ కాదని ఆ రోజు ఫిజి వార్తా పత్రికలు ప్రచురించెను. ....ఈ మహిమ వర్తమాన ఖలీఫా దుఆతో బహిర్గతమయ్యెను. నేడు అహ్మదియ్య జమాఅత్ ప్రగతి అహ్మదియ్య సంస్థ ఖిలాఫత్‌పై ఆధారపడినట్లే ప్రపంచ మనుగడ కూడ అహ్మదియ్య సంస్థ ఖిలాఫత్‌తోనే ముడిపడి వున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదముల పట్ల అహ్మదియ్య సంస్థలోని ప్రతి వ్యక్తి సాక్ష్యముగా నిలిచెను.

అల్లాహ్ ప్రమాణముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖలీఫాను బలపరుస్తూ మరొక నాలుక మాట్లాడుతున్నట్లు మేము మా కండ్లతో చూశాము, మా చెవులతో విన్నాము. ఖలీఫతుల్ మసీహ్ హస్తమునకు శక్తినిచ్చుటకై మరో హస్తము పనిచేస్తున్నట్లు ప్రపంచం మొత్తం చూస్తున్నది. ఈ పవిత్ర వ్యక్తిని అల్లాహ్ తఆలా నడిపిస్తున్నాడని, ఇతడు దైవ సహాయము పొందిన వ్యక్తి అని ప్రపంచ పెద్ద పెద్ద సభలు సాక్ష్యమిస్తున్నవి. మన ప్రియ నాయకులు హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అద్భుత నాయకత్వములో సంస్థ అభివృద్ధి, విజయముల దృశ్యములను ప్రతి రోజు మనము తిలకిస్తున్నందున మనమెంతో అదృష్టవంతులము. కావున మన ప్రతి ఐహిక, ఆధ్యాత్మిక ప్రగతి కొరకు తమ తల ఖిలాఫత్ ఆస్థానములో పెట్టుకొనుటకు మనము సంసిద్ధం కావలెను. స్నానము చేయించు వ్యక్తి చేతిలో భౌతిక కాయము అచేతనంగా వుండున్నట్లే తమను తాము ఖలీఫతుల్ మసీహ్ చేతిలో పెట్టవలెను. ఇందులోనే మనకు సఫలము లభించు నమ్మకము గలదు. అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక!

*(అహ్మదియ్య గజెట్ కెనెడా మే 2015)*

జమాఅత్ సభ్యులకు దుఆ గురించి సూచిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా వాగ్దానములను పూర్తి చేయునని గుర్తుంచు కొనుము. అతడు నేడు కూడ తమ ప్రియమైన మసీహ్ ఈ ప్రియమైన జమాఅత్‌పై తన హస్తము వాల్చి వున్నాడు. అతడు మమ్ములను ఎన్నడు వీడడు. అతడు మమ్ములను ఎన్నడు వీడడు. అతడు మమ్ములను ఎన్నడు వీడడు.

తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను గత ఖలీఫాల కాలములో పూర్తి చేసినట్లు నేడు కూడ పూర్తి చేస్తున్నాడు. గతములో కరుణించినట్లే నేడు కూడ కరుణిస్తున్నాడు, భవిష్యత్తులో కూడ కరుణించును. ఇన్ షా అల్లాహ్. ఎవరైనా అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించకుండా స్వయాన మోసపోకుండా, తన దుష్టంతము కాకుండా జాగ్రత్త పడవలసిన అవసరమున్నది. కావున దుఆలు చేస్తూ, అతని వైపు మోకరిల్లుతు, అతని శుభమును యాచిస్తు సదా అతని ఆస్థానములో పడి వుండండి. ఈ దృఢమైన కడియమును గట్టిగా పట్టుకొని వున్నచో ఎవరైనా సరే మీకు ఏమాత్రం నష్టము కలిగించ లేరు. అల్లాహ్ తఆలా ఇందుకు అందరిని అనుగ్రహించుగాక!

*(ఖుత్బా జుమా: 2004 మే 21–ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 354)*

## మహిమాన్వితముగా వర్షము ఆగిన అద్భుత సంఘటన

2004వ సం॥లో ఆఫ్రీకా పర్యటనలో భాగంగా హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ నైజీరియా నుండి బెనిన్‌లోని ప్రచార కేంద్రమునకు చేరుకున్నప్పుడు అస్ర్ సమయము అగుచుండెను. కుండపోత వర్షము కురుస్తుండెను. నమాజ్ కొరకు భవన ఆవరణములో టెంట్ వేయబడెను. అది నాలుగు వైపుల నుండి తెరిచి వుండెను. కావున దాని క్రింద నమాజ్ చేయుట అసాధ్యమే కాక అచట నిలబడుట కూడ కష్టతరమయ్యెను. గౌరవనీయ హుజూర్ బయటికి వచ్చి నమాజ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడు భారీ వర్షము

కురుస్తున్నది. నమాజ్ కొరకు టెంట్ వేయబడెను కాని వర్షము వలన చదవడం కష్టముగా మారిందని అమీర్ గారు వేడుకొనిరి.

హుజూరె అన్వర్ ఆకాశము వైపు చూసి "పది నిమిషముల తర్వాత నమాజ్ చదువుదాం". అని చెప్పి, హుజూర్ లోనికి వెళ్లిపోయిరి. అనంతరం రెండు మూడు నిమిషములలోనే వర్షము పూర్తిగా ఆగిపోయినది. మేఘాలు మటుమాయమైనవి. చూస్తుండగానే ఎండ వెలిసినది. అదే టెంట్ క్రింద నమాజ్ కొరకు ఏర్పాట్లు చేయబడెను. స్థానిక ప్రజలు ఈ సంకేతమును చూచి ఆశ్చర్యానికి లోనైరి. ఎందుకనగా ఇక్కడ వర్షము మొదలైనచో కొన్ని గంటల వరకు వరుసగా కురుస్తుంది. హుజూర్ పది నిమిషాలు చెప్పగా వర్షము మూడు నిమిషములలోనే ఆగిపోయినది. వర్షము ఆగిపోవడమే కాక మబ్బులు కూడ అదృశ్యమైనవి.

ఇదే విధంగా కెనడాలో పర్యటిస్తుండగా క్యాల్గరీ మస్జిద్ శుంకు స్థాపన చేయవలసి వుండెను. వాతావరణ విభాగ సూచనల మేరకు రేపు ఇక్కడి వాతావరణములో తీవ్ర మార్పులు సంభవించి తుఫాను రూపంలో భారీ వర్షము కురిసే అవకాశమున్నది, రేపు ఉదయం మస్జిద్ శంకుస్థాపన వేడుక జరుగనున్నందున అతిథులు వస్తున్నారని నివేదిక పంపుతు దుఆ చేయగలరని కెనడా అమీర్ గారు మనవి చేసిరి.

బదులుగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ కొంచెం మౌనం పాటించిన తర్వాత ఇట్లనిరి. "ఏ మస్జిద్‌నకు మనము శంకుస్థాపన చేయబోతున్నామో అది కూడ అల్లాహ్ తఆలా గృహమే. వాతావరణము కూడ అల్లాహ్ తఆలా చేతిలోనే వున్నది. కావున ఈ విషయమును అల్లాహ్‌కే వదిలేయండి. అల్లాహ్ తఆలా కరుణించును."

మరుసటి రోజు వర్షము కురిసే ఎలాంటి సూచనలు కనిపించ లేదు. వాతావరణము ఎంతో ఆనందదాయకముగా వుండెను. సుమారు రెండు గంటల కార్యక్రమమైన శంకుస్థాపన వేడుక విజయవంతంగా

నిర్వహించ బడెను. వేడుక ముగిసిన తర్వాత హుజూరె అన్వర్ తిరుగు ప్రయాణము కొరకు తమ కారులో కూర్చొని తలుపు మూసుకోగానే అకస్మాత్తుగా తీవ్ర వర్షము కురవడం మొదలయ్యెను. అనంతరం అతి వేగముతో కూడిన గాలులతో వరుసగా మూడు, నాలుగు గంటలు భారీ వర్షము కురిసెను.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015-*
*1 అక్టోబర్ 2015 పుట:14)*

## ఇదెలా జరిగింది? ఎవరికి అంతు పట్ట లేదు

రెండు సంవత్సరముల క్రితం నాటి సంఘటన ఇది. ఒక అరబ్ దేశములోని మన అతి వినమ్రులైన క్రొత్తగా బైఅత్ చేసిన ఒక అహ్మదీ మిత్రుణ్ణి అహ్మదియ్యత్ స్వీకరించారనే నెపంతో మాత్రమే పోలీసులు అదుపులో తీసుకొనిరి. బరువైన బేడీలతో బంధించి కారాగారములో పడవేసిరి. జామీను సైతం తిరస్కరించి, ఎవరిని కలుసుటకు కూడ నిషేధించిరి. అతి క్రూరంగా వారితో ప్రవర్తించబడెను. స్థానికంగా ఏ న్యాయవాది వారి తరపున వాదించుటకు అంగీకరించ లేదు. విడుదలయ్యే బాహ్య మార్గములన్నియు మూసుకొని పోయెను. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా వారి కొరకు నిరంతరం దుఆలు చేస్తుండిరి. ఒక రోజు హుజూర్ ఇట్లనిరి. "ఇన్ షా అల్లాహ్ వీరు విడుదలగుదురు." ఒక వైపు హుజూర్ దుఆ చేస్తుండగా మరో వైపు విడుదలగుటకు సాధ్యమయ్యే దారులన్ని మూసుకొనెను.

హుజూర్ దుఆ ఆమోద సంకేతము ఎలా బహిర్గతమైనదనగా ఈ అరబ్ దేశ చక్రవర్తి ఒక వేడుక సందర్భమున కొందరు ఖైదీలను విడుదల చేయాలని ప్రకటించెను. అప్పుడు విడుదలయ్యే ఖైదీలలో మొదటి పేరు మన అహ్మదీయులైన ఖైదీ పేరుండెను. ఇదెలా జరిగింది? ఎవరికి అంతు పట్ట లేదు. కాని ఇది ఖలీఫా నోట వెలువడిన "ఇన్ షా అల్లాహ్ వీరు విడుదలగుదురు." పదముల ఫలితమని మనకు తెలుసు.

గొప్ప సంకేతములు అద్భుత వినమ్రతను ఆశించును. ఈ అరబ్ స్నేహితుని కొరకు వర్తమాన ఖలీఫా దుఆ ఆమోద సంకేతము ఉచితంగా వెలువడ లేదు. వారికి ఖలీఫతుల్ మసీహ్‌తో వినమ్రత, విశ్వసనీయతతో కూడిన సంబంధమే దీనికి కారణము. వారిని కారాగారములో బంధించి నప్పుడు అహ్మదియ్యత్‌ను విడిచిపెట్టినచో విడుదల చేస్తామని వారికి పదే పదే చెప్పబడెను. "నేను ప్రాణమిస్తాను కాని అహ్మదియ్యత్‌ను విడిచి పెట్టనని" వారు సమాధానమిచ్చేవారు.

ఈ అరబ్ మిత్రుడు కారాగారము నుండి ఖలీఫతుల్ మసీహ్‌కి ఇట్లు ఉత్తరము వ్రాసిరి. "నా ప్రాంతములో 9 పర్వతములున్నవి. ఈ ప్రాంత పదవ పర్వతము నేను. ఎలాంటి హెచ్చరిక, ఎటువంటి ఆశ నా విశ్వాసమును కదిలించ లేదు" వారి ఈ వినమ్రత వల్లనే వర్తమాన ఖలీఫా దుఆ వారి కొరకు ఆమోదించబడెను. ఆకాశము నుండి దైవ శక్తి ఆ చక్రవర్తి కలముతో మొట్టమొదటి పేరు ఈ నూతన అరబ్ అహ్మదీ పేరును వ్రాయించెను. ప్రాపంచికంగా అన్ని మార్గములు మూసుకున్నను ఆకాశము నుండి అతని విడుదల కొరకు అల్లాహ్ తఆలా ఏర్పాట్లు చేసెను.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015-*
*1 అక్టోబర్ 2015 పుట:14-15)*

## కుమారుడు జన్మించినచో అహ్మదియ్యత్‌లో చేరుతాను

ఈ సంవత్సరం (2015) జల్స సాలానా జర్మనీలో బల్గారియాకు చెందిన ఒక విధేయులైన అహ్మది మిత్రులు ఇటెమ్ (Etem) గారు తమ కుటుంబముతో సహా పాల్గొనిరి. వారు కొన్ని సంవత్సరముల క్రితం క్రైస్తవ మతం నుండి ఇస్లాం స్వీకరించారు. కాని వారి సతీమణి ఇంకా బైఅత్ చేయ లేదు.

వారి సతీమణి ఇట్లనేవారు. నాకు ముగ్గురు కుమార్తెలున్నారు. నాకు కుమారుడు జన్మించినచో నేను కూడ బైఅత్ చేస్తాను. ఆమె హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్

అజీజ్ గారికి దుఆ కొరకు లేఖ వ్రాసిరి. మరుసటి సం॥ ఆమె మరల జల్సకు వచ్చినప్పుడు ఏడు నెలల గర్భముతో వుండిరి. భేటి సందర్భమున పాపకు పేరు సూచించాలని ఆమె మనవి చేయగా హుజూరె అన్వర్ కేవలం కుమారుని పేరు మాత్రమే "జాహిద్" అని సూచించిరి.

జల్స నుండి తిరిగి వెళ్లిన తర్వాత వైద్యులు ఆమెకు అమ్మాయి పుడుతుందని సూచించారు. కావున అమ్మాయి పేరు సూచించాలని హుజూరె అన్వర్‌కు వ్రాయగలరని ముబల్లిఘ్ గారికి ఆమె చెప్పిరి. ముబల్లిఘ్ గారిట్లు బదులిచ్చిరి. కుమారుడు జన్మించినచో అహ్మదియ్యత్‌లో చేరుతానని మీరు చెప్పారు కదా! హుజూరె అన్వర్ కూడ కేవలం కుమారుని పేరు సూచించారు. కావున కుమారుడే జన్మించును. ఇన్ షా అల్లాహ్. వైద్యులు ఏమి చెప్పినా ఫర్వా లేదు. వారి యంత్రములు ఏమైనా సూచించ వచ్చును. కాని ఖలీఫతుల్ మసీహ్ కుమారుని పేరు మాత్రమే సూచించి నందున మీకు కుమారుడు మాత్రమే జన్మించును. ఇది విని ఆమె ఇట్లనిరి. నేను ముందుగానే అహ్మదీగా మారాను. అనంతరం వారు ప్రసవించి నప్పుడు అల్లాహ్ తఆలా వారికి కుమారుణ్ణే ప్రసాదించెను. జల్స సందర్భమున ఆమె ఈ కుమారుణ్ణి తమ వెంట తీసుకొని వచ్చిరి. "చూడండి ఈ బాలుడు వర్తమాన ఖలీఫా దుఆల ఆమోద చిహ్నమని" ప్రజలకు చెప్పుతుండిరి.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015-*
*1 అక్టోబర్ 2015 పుట:15-17)*

## ఘానా దేశములో ఇంధనము వెలువడును

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 2004 సం॥లో ఘానా పర్యటించినప్పుడు ఘానా భూభాంగలో చమురు వెలువడునని ఒక సందర్భమున ఘానా ప్రజలకు శుభవార్తనందించిరి.

2008 సం॥లో ఖిలాఫత్ జూబ్లి సందర్భమున హుజూరె అన్వర్ మరల ఘానా పర్యటించినప్పుడు భేటీ సందర్భమున హుజూర్‌తో ఘానా

అధ్యక్షుడు ఇట్లనిరి. హుజూర్ దుఆలు మా దేశము కొరకు ఆమోదించ బడుతున్నవి. హుజూర్ తమ గత పర్యటనలో "ఘానా భూభాగంలో చమురు వున్నది. ఇక్కడి నుండి చమురు వెలువడునని" తెలిపిరి. హుజూరె అన్వర్ ఈ దుఆ అద్భుతంగా ఆమోదించబడినది. గత సంవత్సరం ఘానాలో చమురు బయటడినది."

ఈ వృత్తాంతముతో ఘానా ప్రఖ్యాత జాతీయ పత్రిక Daily Graphic 2008 ఏప్రిల్ 17 నాటి సంచికలో మొదటి పుటలో హుజూరె అన్వర్ మరియు ఘానా అధ్యక్షుల వారి భేటీ నివేదిక ప్రచురిస్తు ఇట్లు వ్రాసెను.

"ఖలీఫతుల్ మసీహ్ తమ ఘానా పర్యటన 2004 సం॥ సందర్భమున ఘానాలో చమురు నిక్షేపాలు వెలువడునని ఎంతో నమ్మకముతో తమ అభిప్రాయమును వెల్లడించిరి. ఇదే నమ్మకము గత సంవత్సరం వాస్తవ రూపం దాల్చుకొనెను. ఘానా భూభాంగలో చమురు వెలువడెను."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ 2015-*
*1 అక్టోబర్ 2015 పుట:17)*

## అల్లాహ్ తఆలాపై హుజూర్‌కున్న నమ్మకము

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి సతీమణి హజ్రత్ సయ్యదహ్ అమ్తుస్సుబూహ్ బేగం గారిట్లు వ్రాశారు.

"మేము క్రొత్తగా టమాలె (ఉత్తర ఘానా)కు వెళ్లినప్పుడు ఇంకా ఎక్కువ కాలము గడవ లేదు. ఆ రోజులలో వైద్యుల ధర్నా జరుగుతుండెను. కేవలం ఉ॥ 9 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు వైద్యులు విధులు నిర్వహించే వారు. మిగిలిన సమయములలో, శని, ఆది వారాలలో వైద్య సిబ్బంది వచ్చేవారు కాదు. చి॥ వఖ్ఖాస్ సల్లమ్‌హుల్లాహ్ జన్మించి రెండు రోజులు మాత్రమే అగుచుండెను. అతనికి తీవ్రమైన డయేరియా సోకినది.

క్రొత్త ప్రదేశము, వైద్యులు అందుబాటులో వుండకపోవడం, వైద్యుల ధర్నా వలన విచిత్ర ఇబ్బందికర పరిస్థితి ఏర్పడెను. ఇంత చిన్న బాలుని బాధ భరించ లేకుండెను. అప్పుడు చి|| ఫరహ్ సల్లమ్‌హల్లాహ్ కూడ ఇంకా చిన్నమ్మాయే. ఆమె కొరకు నేను పాకిస్తాన్ నుండి ఒక మందు తీసుకొచ్చి వుంటిని. అది ఎక్కువ (Strong) బలమైనది. కావున దానిని వైద్యులు ఇంత చిన్న బాలుని కొరకు ఎన్నడు (Recommend) సూచించరు. కాని అప్పుడు మేము చాలా ఇబ్బందిగా ఆందోళన చెందుతుంటిమి.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా అల్లాహ్ తఆలాను నమ్ముకొంటూ దుఆ చేస్తూ తమ కుడి చేతి వ్రేలు నిండా రెండు సార్లు డయేరియాతో బాధపడుతు, ఏమాత్రం పాలు త్రాగని చి|| వఖ్ఖాస్ అహ్మద్ కు త్రాగించిరి. అప్పుడు వారిట్లనిరి. అల్లాహ్ తఆలా నిర్ణయము ఎలా వున్నదో మనకు తెలియదు. కాని ఇప్పుడు చికిత్స చేయలేదనే విచారము మాత్రము వుండదు కదా! కొన్ని నిమిషములలో ఆరోగ్యము కదుట పడెను. అల్లాహ్ తఆలా మహిమాన్వితంగా అతనికి స్వస్థత కల్పించెను. అల్‌హందులిల్లాహ్."

*(హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్. రచన: అతావుల్ అలీమ్ సమర్, ముదస్సిర్ అహ్మద్ ముజమ్మిల్. ప్రచురణ: మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య పాకిస్తాన్)*

## మహిమను మొదటి సారి ప్రత్యక్షంగా చూశాము

గౌ|| బషారత్ నవీద్ మురబ్బి సిల్సిలా మారిషస్ గారిట్లు తెలిపిరి.

"హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మారిషస్ దేశమునకు వచ్చిన మొదటి రోజు జుహర్, అస్ర్ ప్రార్థనల కొరకు తమ నివాసము నుండి మస్‌జిద్‌నకు వెళ్లుటకు బయటికి వచ్చిరి. బయలు దేరుటకు బృందము మొత్తం సిద్ధమయ్యెను. విధులు నిర్వహిస్తున్న యువకులు ఎలక్ట్రానిక్ ప్రధాన గేటును రిమోట్ ద్వారా తెరుచుటకు

ప్రయత్నించిరి. కాని అన్ని రకాలుగా ప్రయత్నించినను అది తెరుచుకోలేదు. తుదకు గేటును విరగ్గొట్టుటకు ప్రయత్నించినను వారు సఫలము కాలేదు. హుజూరె అన్వర్ వాహనము నుండి బయటికి వచ్చి, రిమోట్ నాకివ్వండని అనిరి. వారు రిమోట్ బటన్ వొత్తగానే గేటు తెరుచుకొనెను.

ఈ సందర్భమున అక్కడున్న ఒక హిందూ పోలీస్ అధికారి యాదృచ్ఛికంగా ఇట్లనెను. మహిమల గురించి విన్నాము. కాని నేడు మేము మా కండ్లారా మొదటి సారి ప్రత్యక్షంగా మహిమను తిలకించాము.

*(హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్. రచన: అతావుల్ అలీమ్ సమర్, ముదస్సిర్ అహ్మద్ ముజమ్మిల్. ప్రచురణ: మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య పాకిస్తాన్)*

ఈ పుస్తకములో ప్రస్తావించబడిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి గౌరవనీయ ఖలీఫాల విశ్వాసభరిత సంఘటనల ద్వారా అల్లాహ్ తఆలా మన విశ్వాసమును పెంచును గాక! పవిత్రుడైన అల్లాహ్ తఆలాతో మన సంబంధము కూడ మెరుగుపడు గాక! అనంతరం ఈ సంబంధము ప్రతి రోజు దృఢమగు గాక! ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి వుంటూ అతని ప్రీతిని పొందుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్!!